WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం మే 15, 2025 | సంపుటి - 21 | సంచిక 238 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## 10 కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

### వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల



**న్యూఢిల్లీ, (నినాదం):** దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో

వివరాలు 2లో..

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



## మూగజీవాల మొర ఆ నలుగురి చెర

- ఆగని పశువుల అక్రమ రవాణా • కౌటాలలో భారీగా అక్రమ నిల్వలు
- మండుటెండలో వందలకొద్ది జీవాలు • బహిరంగ దందాపై కరువైన చర్యలు



**హైదరాబాద్ బ్యూరో,మే14(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల కేంద్రంగా సాగుతున్న మూగజీవాల అక్రమ రవాణా ఆగటం లేదు.'మండుటెండలో ఎడ్లు చేతినిండా దుడ్లు'అనే శీర్షికన పశువుల అక్రమ రవాణాపై రెండురోజుల క్రితం నినాదం ప్రధాన సంచికలో కథనం ప్రచురితమైంది.దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు కాగజ్ నగర్ సబ్ డివిజను పోలీసు సిబ్బంధిని మందలించినట్లుగా తెలిసింది. దీంతో గత మూడురోజులుగా నిబంధనకు మించి ఒక్క జీవం రోడ్డెక్కినా పోలీసులు ఉపేక్షించటంలేదు. ఫలితంగా అక్రమ రావాణాదారులు అప్పటివరకే తెచ్చి డంపుచేసుకున్న వందలాది పశువులు కౌటాల అంగడి ఆవరణలోనే ఉండిపోయాయి. అంగడిదినంకావటంతో సోమవారం కొన్ని జీవాలు ఖాళీకాగా, కొత్తగా తెచ్చినవి కలిపి పెద్దమొత్తంలో కౌటాల అంగడిలోనే మండుటెండకు మాడుతున్నాయి. ఇదంతా బహిరంగమే అయినా జీవాలు అంతపెద్ద మొత్తంలో అక్కడికి తెచ్చిందెవరు ? తేవటంలో ఆంతర్యమేంటని అడిగేవారే కరువయ్యారు.

**పశుమాఫియా@ ఆ నలుగురు.....**

ఇలా ఉండగా కౌటాలను కేంద్రంగా చేసుకుని ఓ నలుగురు సభ్యులు గల ముఠా మూగజీవాల అక్రమ రవాణాను సాగిస్తున్నట్లు తెలిసింది. మహారాష్ట్రనుండి మొదలైన ఈ దందా ఈ విధంగా జరుగుతున్నది. మాసోమ్ అనే వ్యక్తి జీవాలను తొలుత మహారాష్ట్ర నుండి కౌటాలకు తరలిస్తాడు. ఆపై సాదిక్ ఖాన్, షాదుల్ కౌటాల నుండి హైదరాబాద్ కు చేర్చగా, అంజత్ అనే దళారీ చిల్వ కోడురుకు తరలిస్తాడు. పై విధంగా గొలుసుకట్టు మాదిరిగా ఇక్కడ పశు అక్రమరవాణా బాహాటంగా జరుగుతున్నా పై నలుగురిని మాత్రం ఎవరూ పట్టుకోరని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. వీరి ఆగడాలకు అడ్డుకట్టవేస్తే జిల్లాగుండా సాగుతున్న ఈ అక్రమ రవాణాకు పూర్తిగా ఫుల్ స్టాప్ పడుతుందని వారు భావిస్తున్నారు. మరి సంబంధిత అధికారులు ఎలాంటిచర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.





## నినాదం ఎఫెక్ట్

- 'వాగు మాయం' పై రెవెన్యూ ఆగ్రహం
- అర్కహ ఇన్ప్రాకు నోటీసులు
- ఇక పంటలు కష్టమేనని రైతుల ఆవేదన




**ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, మే 14 (నినాదం):** వికారాబాద్ మండలం,సిద్దలూరులోని సారోని వాగు కబ్జాకు పాల్పడ్డవారిపై చర్యలు మొదలయ్యాయి.'రియల్ దాహం..వాగుమాయం' అనే శీర్శికన నినాదం ప్రధాన సంచికలో ఈనెల 12న ప్రచురితమైన కథనానికి స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈమేరకు అర్కహ ఇన్ప్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు స్థానిక రెవెన్యూ అధికారులు నోటీసులిచ్చారు.వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ సదరు రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతి నిధులనుండి వివరాలు తీసుకున్నారు. అనంతరం వాగును ధ్వంసం చేసినందుకు గాను మీపై ఎందుకు చర్యలు తీసుకోకడదో చెప్పాలంటూ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కాగా ఇప్పటికే నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్ అక్కడ వాగు ఉన్నట్లు గుర్తించామని, తమ నివేదికను ఆర్డీవో, తహసీల్దారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ విషయంలో అర్కహ ఇన్ప్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సమాధానం తర్వాత చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. మరోవైపున గ్రామస్తులు ఆవాగును యథాస్థితికి తీసుకువస్తే తప్ప తమ పొలాల్లో పంటలు నిలవడం కష్టమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు ఎలా ఉంటాయో వేచి చూద్దాం.

## లాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

### వరుసగా మూడో రోజు లాభపడ్డ దేశీయ రక్షణ రంగ షేర్లు


వివరాలు 10లో..

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాటిట్రేడింగ్‌ను లాభాలతో ముగించాయి. మెటల్, స్థిరాస్తి, మరియు సాంకేతిక రంగాల షేర్లలో కనిపించిన కొను గోళ్ల ఆసక్తి మార్కెట్లకు దన్నుగా నిలిచింది. ముఖ్యంగా, దేశీయ రక్షణరంగ షేర్లు వరుసగా మూడో సెషన్ లోనూ తమ లాభాల పరంపరను ▸▸తరువాయి 2లో

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటం!?

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా? • నిరుపేదల గుడిసెలు కూల్చివేయడం ఏంటి?
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు • బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు • కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు


2

**హైదరాబాద్, (నినాదం):** మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురి చేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు.

## ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్

- బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత • గొప్ప మనసు చాటుకున్న భారత్
- పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ

2లో..



## సంక్షేమం... అభివృద్ధే ప్రభుత్వ ఆకాంక్ష

### ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు

- 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం
- రాష్ట్ర ప్రజలకు వైద్య భరోసా అందించేలా ఆరోగ్యశ్రీ పథకం అమలు
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం అమలు
- 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- 11 వేల 600 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం భట్టి


వివరాలు 4లో..

**ఖమ్మం, మే14(నినాదం న్యూస్):** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజల ఆకాంక్ష మేరకు ఎర్రుపాలెం మండల హెడ్ క్వార్టర్ లో 22 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రిని ప్రజా ప్రభుత్వం మంజూరు చేసి నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి వేగవంతంగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.గత సంవత్సర కాలంలో వైద్యశాఖ ద్వారా ప్రజా ప్రభుత్వం 11 వేల 600 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిందని అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన దాదాపు 90 లక్షల కుటుంబాలకు వైద్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి రావద్దని ఆరోగ్య శ్రీ పథకం క్రింద కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల వరకు వైద్యం చేయించుకునేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు.

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు



**న్యూఢిల్లీ, (నినాదం):** న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం ▸▸తరువాయి 2లో

## ఈ సంవత్సరం కుంభవృష్టి

- జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!
- మే 27న కేరళను తాకే అవకాశం
- మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం



**హైదరాబాద్, (నినాదం):** నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు ...2లో

## పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం

- భవిష్యత్తులోనూ అండగా ఉంటాం
- టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, (నినాదం):** నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ తమకు నిజమైన మిత్రదేశమని, భవిష్యత్తులోనూ 2లో..

## 6000 మంది ఉద్యోగులు తొలగింపు


- టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం
- 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ




**న్యూఢిల్లీ, (నినాదం):** ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించనుంది. 6000 మంది ఉద్యోగులు ▸▸తరువాయి 2లో

## చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

- యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి
- చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు
- పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన



**న్యూఢిల్లీ, (నినాదం):** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను 2లో..

## వైకాపాకు రాజీనామా.. బిజెపిలోకి జకియా ఖానమ్

- పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిక
- బిజెపికి కులమతాల పట్టింపు లేదన్న పురందేశ్వరి



2

**విజయవాడ, (నినాదం):** వైసీపీకి, శాసన మండలి వైస్ ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన జకియా ఖానమ్ అనూహ్యంగా బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పురందేశ్వరి.. కీలక కామెంట్స్ చేశారు. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అని.. పార్టీలో కుల మతాలకు

## అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు
- రూ. 22వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం
- 16న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్


రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి.

**అనంతపురం, (నినాదం):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు ▸▸తరువాయి 5లో

## పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం

ఆ దేశానికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.కాల్పుల విరమణకు సంబంధించి టర్కీకి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధన్యవాదాలు తెలిపిన నేపథ్యంలో, ఎర్డోగాన్ ఆయనను అభినందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.''నా విలువైన మిత్రుడు షెహబాజ్ షరీఫ్.. టర్కీ–పాకిస్థాన్‌ల మధ్య సోదరభావం అనేది నిజమైన స్నేహానికి నిదర్శనం. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే దీన్ని కొనసాగిస్తాయి'' అని ఎర్డోగాన్ పేర్కొన్నారు. టర్కీలో శాంతి, స్థిరత్వాన్ని కోరుకున్నట్లే పాకిస్థాన్‌లో కూడా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. వివాదాల పరిష్కారంలో చర్చలు, రాజీకి ప్రాధాన్యం ఇస్తున్న పాక్ ప్రభుత్వ విధానాన్ని తాము అభినందిస్తున్నట్లు చెప్పారు.''గతంలో మంచి, చెడు సమయాల్లో అండగా నిలిచినట్లే.. భవిష్యత్తులోనూ పాక్‌కు అండగా ఉంటాం. పాకిస్థాన్–టర్కీ దోస్తీ జిందాబాద్!'' అంటూ ఎర్డోగాన్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పాక్ ప్రధానిని 'విలువైన మిత్రుడు'గా ఆయన అభివర్ణించడం గమనార్హం.మరోవైపు, పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పుడు, ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడిరది. ఈ సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపింది. డ్రోన్లతో పాటు యుద్ధనౌకను కూడా పంపించినట్లు వార్తలు వచ్చాయి. సైనిక సాయం కూడా చేసిందని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, శత్రుదేశానికి సాయం చేస్తున్న టర్కీపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 'బాయ్‌కాట్ టర్కీ' నినాదంతో సామాజిక మాధ్యమంలో విస్తృత ప్రచారం సాగుతోంది.

## 10 కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హోంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్‌కు ఓటీపీ వస్తుంది.

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## వైకాపాకు రాజీనామా..బిజెపిలోకి జకియా ఖానమ్

తావు లేదని స్పష్టం చేశారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అని పేర్కొన్నారు. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు. మైనార్టీలకు బీజేపీలో మంచి స్థానం ఉంటుందని.. జకియా ఖానమ్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటుందన్నారు. జకియా ఖానమ్‌ను మనస్ఫూర్తిగా బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం అన్న పురంధేశ్వరి.. ఆ దిశగానే దేశానికి బీజేపీ సుపరిపాలన అందిస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీ మతతత్వ పార్టీ కాదని జకియా ఖానం చేరిక ద్వారా చెపొచ్చని పురంధేశ్వరి పేర్కొన్నారు. కులమతాలకు తావులేకుండా భారతీయులుగా ముందు కెళ్లాలన్నది బీజేపీ నినాదం.. మూల సిద్ధాంతం అని చెప్పారు. 'జకియా ఖానం భర్త టీడీపీ తరపున పని చేశారు. బీజేపీలోకి జకియా ఖానంను ఆహ్వానిస్తున్నాం. అన్నారు.పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే భారత్ గట్టిగానే బుద్ధి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 2014 ముందు కళ్ళు మూసుకునే పరిస్థితి ఉండేదని.. 2014 తరువాత పరిస్థితులు మారాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలతో ప్రత్యర్థులు హడలిపోయారని చెప్పారు. ఉగ్రస్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేసిన భారత్ సైన్యం సామర్థం అద్భుతం అని పురంధేశ్వరి కొనియాడారు. మన యుద్ధం ఉగ్రవాదులపై అనే సందేశం ప్రధాని ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు తర్ఫీదు ఇస్తుందని.. అందుకే మన యుద్ధం పాకిస్తాన్ పౌరులమీద కాకుండా.. ఉగ్రవాదులపై యుద్ధం చేశామన్నారు. బలమైన నాయకత్వం, సత్తా ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ప్రశంసించారామె. అటువంటి నాయకత్వాన్ని ప్రధాని మోదీ రూపంలో బీజేపీ ఈరోజు దేశానికి అందించిందని పురంధేశ్వరి చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సింధూర్‌తో దృఢమైన నిర్ణయం ప్రధాని మోడీ తీసుకున్నారు. బలమైన నాయకత్వం ఉంటే ఎలాంటి పరిణామాలుంటాయో ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తుంది. ఉరి ఘటనలో దేశ సామర్థ్యాన్ని ప్రతిపక్షం కూడా అవహేళన చేసింది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇచ్చే స్థావరాలను మాత్రమే టార్గెట్ చేసాం. ఎల్‌ఓసీ దాటి చేస్తున్న దాడులను ఉపేక్షించేది లేదంటూ ప్రధాని ప్రకటించారు.

# 6000 మంది ఉద్యోగులు తొలగింపు

అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతిపెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందడానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అందుకే సంస్థ తన మొత్తం ఉద్యోగులలో 3 శాతం మందిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఖర్చుల నియంత్రణతో పాటు కృత్రిమ మేధస్సులో భారీ పెట్టుబడిని పెట్టాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఖర్చుల తగ్గింపు, కొత్త టెక్నాలజీ కోసం పెట్టుబడులు మళ్లించాలన్న నిర్ణయాలతో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల తొలగింపుపై నిర్ణయం తీసుకుంది. మైక్రోసాఫ్ట్ అన్ని నిర్వహణ నియంత్రణలను మరింత పెంచి, వ్యవస్థీకృత వర్క్ విధానం పాటించడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ చేస్తోంది. ఏఐపై భారీగా పెట్టుబడులతో కొత్త టెక్నాలజీ ఆవిష్కృతం చేసే దిశగా మైక్రోసాఫ్ట్ అడుగులు వేస్తోంది. కానీ మైక్రోసాఫ్ట్ నిర్ణయం కారణంగా కంపెనీ ఉద్యోగుల్లో 3 శాతం మంది ఉపాధి కోల్పోయి తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఈ సంవత్సరం కుంభవృష్టి

సంవత్సరాల్లో ఇదే తొలిసారి. ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళ వైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటి నుంచి ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టుకోవాలి. గతేదాది విజయవాడలో కొంత భాగం మునిగిపోవడం చూశాం. ఈసారి అలా జరగకుండా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితి ఉంది.ఈసారి నైరుతీ రుతుపవనాలు.. రైతులకు బాగా మేలు చేస్తాయి. ఖరీఫ్ సీజన్ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయి కాబట్టి.. రైతులకు మేలు చేస్తుంది. ఐతే.. ఒక సమస్య కూడా ఉంది. భూమధ్య రేఖ దగ్గర ఉన్న మేఘాలను బట్టీ చూస్తే.. కుండపోత వర్షాలు కురిసేలా ఉన్నాయి. అలా కురిస్తే, రైతులకు ఇబ్బందులు తప్పవు. పంటలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. దీనిపై అధికారులు ఫోకస్ పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. ఐఎండీ అంచనాల ప్రకారం.. ఈ సంవత్సరం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్ లోకి జూన్ మొదటి వారంలో ప్రవేశించే అవకాశం ఉంది. అమరావతి శాస్త్రవేత్త ఎస్.కరుణ సాగర్ ప్రకారం, ఉత్తర కోస్తాంధ్రలో అధిక వర్షపాతం నమోదవుతుంది. గత సంవత్సరం రాష్ట్రంలో 21 శాతం అధిక వర్షపాతం నమోదైంది, ఈ సంవత్సరం కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని అంచనా. ఐతే.. గతేడాది వర్షాకాలం ప్రారంభంలో కొద్దిగా వర్షాలు కురిసి.. తిరిగి వర్షాకాలం చివర్లో భారీగా కురిశాయి. ఈసారి ప్రారంభం నుంచే భారీగా కురిసే అవకాశాలు ఉంటాయి. తెలంగాణలో జూన్ 12 నాటికి నైరుతీ రుతుపవనాలు చేరుకునే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షం కురిసే అవకాశం ఉందనీ, రైతులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపింది. ఐతే.. ఇప్పటికే తెలంగాణలో వాతావరణం వర్షాలకు అనుకూలంగా ఉంది. అందువల్ల అనుకున్నట్లే నైరుతీ అదే జోరు కొనసాగిస్తే, తెలంగాణలో కూడా కుండపోత వర్షాలు కురిసే ప్రమాదం ఉంటుంది. అంటే ఈ వర్షాలు కొందరికి కలిసొస్తాయి, కొందరికి కష్టాలు తెస్తాయి అనుకోవచ్చు. పైగా మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఆ నీరు తెలంగాణకు వస్తే, తెలంగాణలో వరదలు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. అప్రమత్తంగా ఉండటమే మేలు. ఈ వర్షాల వల్ల మన తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. చెరువులు, కుంటలు కూడా నిండుతాయి. నదులు ఉప్పొంగి ప్రవహించే పరిస్థితి రానుంది. ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉందాం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువ అవుతాయని, రానున్న మూడు రోజులు ఎండలకు తీవ్రంగా ఉంటాయని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ వివరించారు.

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప 'వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీం కోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడిరది.ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్ట విరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది.

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

**న్యూఢిల్లీ, (నినాదం):** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళ్లు దాటకుండా ఉండాలి.

## చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు. చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది.పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది.ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉగ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు.పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు.ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడిరది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

## ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్

భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్..పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది.ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న %దీూఖీ% జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు.ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్ధమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్తమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు. ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు. ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తొంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ..

ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకొలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితే పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాప్ ా మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కెసిఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్‌లో విలీనం కానున్న బిఆర్ఎస్ - జూన్ 2 లేదా 9న ముహూర్తం**
**- బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,మే14(ఆర్ఎన్ఎ): కెసిఆర్ సిఎంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని తెలంగాణ బిజెపి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య డీల్ కుదిరిందని జోస్యం చెప్పారు. బుధవారం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ స్థానంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం కాబోతోందని, జూన్ 2న లేదా డిసెంబర్ 9 తర్వాత విలీనం ఉంటుందన్నారు. కెటిఆర్ నాయకత్వంలో పని చేస్తానన్న హరీష్‌రావు వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.రేవంత్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మండిపడ్డారు. ఒక గ్రామంలో కటిక పేద కుటుంబం, వికలాంగుల కుటుంబం, దళిత కుటుంబం కూడా అదేనని కానీ ఇందిరమ్మ ఇల్లు రాలేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ధనికులకే పథకాలు అందుతున్నాయని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిఆర్ఎస్ వాళ్లకు, రేవంత్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కు చెందిన వ్యక్తులకు సంక్షేమ పథకాలు అందుతున్నామని ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. రెండు ప్రభుత్వాలలో పేదవారికి సంక్షేమ పథకాలు అందడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయమంటూ బీజేపీ

నేత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే అంటూ చాలా సార్లు బీజేపీ ఆరోపణలు చేసింది. బీజేపీకి కాంగ్రెస్‌కు మధ్య అంతర్గత ఒప్పందం ఉందంటూ బీఆర్ఎస్ పార్టీ కూడా ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. అయితే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కొంత బలాన్ని గత కొద్ది రోజులుగా తెలంగాణలో పాలన స్తంభించింది. అనుకున్న స్థాయిలో వెల్ఫేర్ స్కీమ్స్ ముందుకు తీసుకువెళ్లడం లేదు. తెలంగాణ అప్పుల కుప్పగా మారిపోయిందని, తెలంగాణలో పూర్తిస్థాయి వెల్ఫేర్ స్కీమ్స్‌ను ముందుకు తీసుకుపోయే పరిస్థితి లేదని, ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని, ప్రభుత్వాన్ని అర్థం చేసుకుని ముందుకు వెళ్లాల్సిందిగా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలను విశ్లేషించుకుని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తోంది.తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి పాలించే దమ్ము ధైర్యం లేనప్పుడు వదిలేస్తే తాము అధికారంలోకి వస్తామంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇకపై తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో అధికారంలోకి రాబోతోందని, ఈ మేరకు విలీనం చేయాలని బీఆర్ఎస్ నాయకత్వం అంతా కూడా డిసైడ్ అయ్యిందని, అందుకు సంబంధించిన తేదీలు కూడా ఖరారైందంటూ బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

## ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

Protium
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్(ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

### స్వాధీనతా ప్రకటన

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం- IV ప్రకారం సెక్షన్ 13(4) క్రింద నోటీసు)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (SARFAESI చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 15 ఫిబ్రవరి, 2025తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: ఆర్ఆర్ ట్రేడర్స్ ఎలక్ట్రికల్స్ శానిటరి టైల్స్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ కొంగ్రికల రాజేశ్వర్ తండ్రి కొంగ్రికల గంగా గౌడ్ & సహ-రుణగ్రహీత: 1. కొంగ్రికల రాజేశ్వర్ తండ్రి కొంగ్రికల గంగా గౌడ్ 2. కొంగ్రికల స్వరూప భర్త కొంగ్రికల రాజేశ్వర్ గౌడ్** వారికి చెందిన **రుణ ఖాతా నెం. GS045EEL2073829** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది: 10 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 25,63,641.96/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల ఆరు వందల నలభై ఒకటి మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 13 మే, 2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 10 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 25,63,641.96/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల ఆరు వందల నలభై ఒకటి మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**

తెలంగాణ రాష్ట్రం, మోతే గ్రామ పంచాయతీ పరిధిలో నిజామాబాద్ జిల్లా, వేల్పూర్ మండలం, మోతే గ్రామం వద్ద మొత్తం విస్తీర్ణం (228.14) చ.గ.లు లేదా (190.75) చ.మీ.ల విస్తీర్ణములో అసెస్‌మెంట్ నెం. 542 ప్రకారం జి.పి. నెం. (4-116/1)తో గల ఖాళీ ప్రదేశముతో పాటు ఆర్‌సిసి రూఫ్ కలిగి ప్రస్తుతమున్న గృహము యావదాస్తి. తూర్పు నుండి పడమర = 658.8 చ.అ.లు, ఉత్తరం నుండి దక్షిణం: = 251.1 చ.అ.లు, మొత్తం విస్తీర్ణం: 2053 చ.అ.లు. **సరిహద్దులు: ఉత్తరం:** 13'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ఖాళీ ప్రదేశము, **తూర్పు:** ఇతరుల ఖాళీ ప్రదేశము, **పడమర:** ఇతరుల ఖాళీ ప్రదేశము. వీటితో పాటు అన్ని ఇతర హక్కులు, భవనములు, అభివృద్ధులు మరియు అనుబంధ హక్కులు అదనము.

**స్వాధీనతా తేది: 13 మే, 2025**
స్వాధీనతా ప్రదేశము: నిజామాబాద్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

---

## Union Bank of India / यूनियन बैंक ऑफ इंडिया

ఐజ బ్రాంచ్ (SOL ID: 28491)
మహబూబ్‌నగర్ రీజియన్,
మొబైల్: 9030451215,
ఇ-మెయిల్ ఐడి: ubin0828491@unionbankofindia.Bank

REF:28491/SARFAESIA/SALE NOTICE/900661696/5/2025-26 DATE: 13-05-2025

### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) క్రింద వేలంకు సంబంధించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం యొక్క నియమ నిబంధనలు

**1.** రుణగ్రహీత, సహ-రుణగ్రహీత మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: (1) రుణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ సాయి శ్రీ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ కోవలదిన్నె శంకర్ రెడ్డి, **చిరునామా-1:** సర్వే నెం. 236/ఏ1/1/1/1, సతర్ల గ్రా॥, ఇటిక్యాల మం॥, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509128. **చిరునామా-2:** ఇం.నెం. 2-25, సతర్ల గ్రా॥, ఇటిక్యాల మం॥, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509128, మొబైల్ నెం. 9666555710 & ఇ-మెయిల్ ఐడి: SAISRIINDUSTRIES007@GMAIL.COM.
**(2) యజమాని:** శ్రీ కోవలదిన్నె శంకర్ రెడ్డి, (మెస్సర్స్ సాయి శ్రీ ఇండస్ట్రీస్ యొక్క యజమాని) తండ్రి కోవలదిన్నె దామోదర్ రెడ్డి, **చిరునామా-1:** సర్వే నెం. 236/ఏ1/1/1/1, సతర్ల గ్రా॥, ఇటిక్యాల మం॥, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509128. **చిరునామా-2:** ఇం.నెం. 2-25, సతర్ల గ్రా॥, ఇటిక్యాల మం॥, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509128, మొబైల్ నెం. 9666555710 & ఇ-మెయిల్ ఐడి: SAISRIINDUSTRIES007@GMAIL.COM.

**2. అమ్మబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**
యంత్రాల వివరణ
**UET-Round Drip Pipe Plant (Extrusion Line-75 MM Drip Machine with 50 mt/min (Size: 12 MM to 16 MM)**
a. UET-75 MM Round Drip Extruder
b. UET-50 MM Extruder with 7.5 HP Motor for Coating
c. UET-DIA Head ABA Type
d. UET-Vaccum+ Cooling Tank
e. UET-Haul Off
f. UET-Servo Punching
g. UET-Winding
h. UET-Hopper 60 KG Batch Capacity

**యంత్రాల స్థానం:** కోవలదిన్నె శంకర్ రెడ్డి తండ్రి కోవలదిన్నె దామోదర్ రెడ్డి కి చెంది ఉండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐజ బ్రాంచ్ (SOL ID: 28491), మహబూబ్‌నగర్ రీజియన్‌కు తాకట్టుపెట్టబడిన** తెలంగాణ రాష్ట్రం-509128, జోగులాంబ గద్వాల్ జిల్లా, ఇటిక్యాల మం॥, సతర్ల గ్రా॥, సర్వే నెం. 236/ఏ1/1/1/1 వద్ద.

| | |
|---|---|
| **3.** వేలం తేది & సమయం | 26.06.2025న మ. 12.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు (ప్రతి 10 ని॥లకు ఒకసారి అపరిమిత ఆటో పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్: **https://ebkray.in** |
| **4.** ఏ పూచీకత్తు రుణం వసూలు కొరకు స్థిరాస్తి పూచీకత్తు ఆస్తి విక్రయించబడుతుందో, అట్టి పూచీకత్తు రుణం వివరములు | ఖాతా నెం. 284916050000001, 284916050000002 & 284916420000002, **తేది: 13.05.2025 నాటికి మొత్తం బకాయిలు: రూ. 25,14,117.09/- + వడ్డీ & ఇతర చార్జీలు** |
| **5.** ఆస్తి/ఆస్తుల రిజర్వు ధర ఈ మొత్తం కంటే తక్కువగా ఆస్తి విక్రయించబడదు. | **రూ. 8,12,500/-** |
| **6.** చెల్లించవలసిన బయానా | **రిజర్వు ధరలో 10% రూ. 81,250/-** |

**7.1 రిజిస్ట్రేషన్:** ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్/వెబ్‌సైట్: **https://ebkray.in** ద్వారా 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో పైన తెలిపిన తేది మరియు సమయానికి నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు వారి మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి ఉపయోగిస్తూ **https://ebkray.in** ద్వారా రిజిస్టర్ చేసుకోవలెను. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివేరాలను అప్‌లోడ్ చేయవలెను. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదారులు వెబ్‌సైట్ హోమ్ పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ ద్వారా గైడ్ చేయబడుతారు.
**7.2 కెవైసి పరిశీలన:** రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తరువాత కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను అప్‌లోడ్ చేయవలెను.రిజిస్ట్రేషన్ మరియు అప్‌లోడింగ్ విధానాలు తగినంత ముందుగా పూర్తి చేయవలెను.
**7.8 బయానా మొత్తం:** కెవైసి పరిశీలన పూర్తి అయిన తరువాత కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు లాగిన్ కావలెను మరియు బయానా చెల్లించవలెను. బయానా చెల్లింపు కొరకు కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులకు బయ్యర్‌గా లాగిన్ తరువాత అందులో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ ద్వారా గైడ్ చేయబడుతారు. పేమెంట్ గేట్‌వే ద్వారా చెల్లించవచ్చును మరియు వ్యాలెట్‌లో సదరు మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మరియు చలాన్లు కల్పించడం ద్వారా కూడా చెల్లించవచ్చును. నిర్ణీత కాలవ్యవధిలోగా తగినంత ముందుగా చెల్లించవలెను. ఒకవేళ అవసరమైన బయానా మొత్తాన్ని బయ్యర్ వ్యాలెట్‌లో లేనట్లయితే వారు పాల్గొనుటకు అనుమతించబడును.
**8.** బిడ్డింగ్ విషయంలో బిడ్ పెంపుదల **రూ. 25,000/-** బహుళ పెంపుదల విలువ ఉన్న సందర్భంలో అత్యధిక బిడ్డు మొత్తంలో లేదా దాని తరువాత బిడ్డు మొత్తంలో **రూ. 25,000/-** కంటే తక్కువగా ఉండరాదు.
**9.** అత్యధిక బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారించబడుతుంది మరియు అమ్మకం నిర్ధారణ సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి ఉంటుంది.
**10.** ఒకసారి వేసిన బిడ్లు రద్దుచేయబడవు లేదా ఉపసంహరించుకోబడవు. ఇందులో పేర్కొన్న ఇ-వేలం యొక్క ఏవైనా నియమ నిబంధనలు పాటించడంలో బిడ్డరు విఫలమైతే బిడ్డరు చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకొనబడును.
**11.** అధీకృత అధికారిచే ప్రకటించబడిన గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25% (బయానాతో సహా) నగదు/ DD/RTGS/NEFT/ఇంటర్‌నెట్ ట్రాన్స్‌ఫర్/చెక్ రూపంలో వసూలుకు లోబడి **అమ్మకం జరిగిన రోజున వెంటనే లేదా ఆ మరుసటి పని రోజులోగా ఖాతా నెం. 284911980050000లో బ్యాంక్‌కు డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకం ధరలో మిగిలిన 75%ను అమ్మకం నిర్ధారించబడిన 15వ రోజున లేదా ఆలోగా లేదా** 3 నెలలకు మించకుండా సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు కొనుగోలుదారు మధ్య వ్రాత పూర్వకముగా అంగీకరించబడిన అట్టి పొడిగించిన కాలంలోగా డిపాజిట్ చేయవలెను.
గెలుపొందిన బిడ్డరుచే అమ్మకం నిబంధన ప్రకారం అమ్మకం ధరలో 25% (15% + బయానా) చెల్లించడంలో విఫలమైతే అతను చెల్లించిన బయానా మొత్తం **సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేయబడుతుంది** మరియు అంగీకరించిన బిడ్డ్ ఆటోమెటిక్‌గా రద్దు అవుతుంది మరియు విఫలమైన బిడ్డరు ఆ తరువాత అమ్మబడే ఆస్తి మొత్తంపై లేదా అందులో భాగముపై ఎటువంటి క్లయిము చేయలేదు.
**12.** కన్వేయన్స్ కోసం లీగల్ చార్జీలు, స్టాంప్ డ్యూటి, రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు ఇతర అనుషంగిక చార్జీలను వర్తించు విధంగా గెలుపొందిన బిడ్డరు భరించవలెను.
**13.** ఏ కారణం తెలుపకుండా అత్యధిక బిడ్డును అంగీకరించుటకు/తిరస్కరించుటకు లేదా అమ్మకాన్ని రద్దు చేయుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియున్నారు.
**14.** పైన తెలిపిన స్థిర సెక్యూర్డ్ ఆస్తులు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "అక్కడ ఏది ఉన్నదో అది"** మరియు **"అక్కడ ఏమున్నదో అది మొత్తం"** ప్రాతిపదికన అమ్మబడును.
**15.** అధికృత అధికారికి తెలిసిన సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై తాకట్టు రుణభారములు లేవు అయితే కాగోరు బిడ్డర్లు బిడ్డు దాఖలుకు ముందుగా ఆస్తిపై ప్రభావం చూపించే క్లయిములు/హక్కులు/బకాయిలు/వేలం వేయబడే ఆస్తి యొక్క టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. ఆస్తి అమ్ముటకు సంబంధించి ఇ-వేలం ప్రకటన ఎటువంటి బాధ్యత కలిగియుండదు మరియు కలిగి ఉంటుందని భావించరాదు లేదా బ్యాంక్ వినతులకు తావులేదు. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లయిములు/హక్కులు, బకాయిలకు ఏ విధముగాను బాధ్యులు కారు.

ప్రదేశము: మహబూబ్‌నగర్
తేది: 13.05.2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఐజ బ్రాంచ్ (SOL ID: 28491)

---

# సరస్వతి పుష్కరాలలో సిబ్బంది అప్రమత్తం


- పుష్కరాలు ప్రారంభించనున్న మంత్రి శ్రీధర్ బాబు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**మహదేవపూర్, మే14 (నినాదం న్యూస్) :** నేటి నుండి కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి పుష్కరాలలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరం దేవస్థానంలోని కళ్యాణ మండపంలో విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించి కేటాయించిన విధుల పై పలు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మన జిల్లాలో పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుగుతున్నాయని అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. ప్రతిరోజు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన లొకేషన్లలో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్ల పరిశీలన చేయాలని, గైర్హాజర్ అయిన అధికారులకు సిబ్బందికి ఆయా శాఖల తగు చర్యలు నిమిత్తం సిఫారసు చేయనున్నట్లు పేర్కొన్నారు. నేటి ఉదయం పుష్కరాలు ప్రారంభమవుతాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుష్కరాలను ప్రారంభిస్తున్నారని, గురువారం సాయంత్రం ఐదు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ పుష్కర స్నానం తదుపరి స్వామి వారి దర్శనం గోదావరి హారతి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. కాశీ పండితులతో ప్రత్యేకంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న ఈ పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కుంభమేళా కు వెళ్లలేని వారు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని ఆ ప్రకారం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. ఈ 12 రోజులు విధులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని, సరస్వతి ఘాట్ మెయిన్ ఘాట్ వద్ద భక్తులు పుష్కర స్నానాలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులకు స్నానాల షవర్లు బట్టలు మార్చుకునే గదులు పిండ ప్రదానాలు చేసుకునేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 50 మంది గజఈతగాళ్లు నాటు పడవలతో పహారా కాస్తున్నట్లు, తాత్కాలిక బస్టాండ్ నుండి గట్టు వరకు భక్తుల సౌకర్యం ఉచితంగా 30 షటిల్ బస్సులు నడుపుతున్నామని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులకు రెండు షిఫ్ట్ లో విధుల కేటాయించామని అప్రమత్తంగా ఉండాలని సమయానికి విధులకు హాజరుకావాలని ఎవరైనా గైర్హాజరైనచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి తోపాటు అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలు ఎవ్వరు అసౌకర్యానికి గురికాకూడదు

- ముఖ్యమంత్రి భద్రత అధికారి వాసుదేవ రెడ్డి



**భూపాలపల్లి బ్యూరో / మహదేవపూర్ మే 14, ( నినాదం న్యూస్ ):** నేడు కాళేశ్వరంలో జరుగనున్న సరస్వతి పుష్కరాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి భద్రత అధికారి వాసుదేవ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం లో ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెలికాప్టర్ ద్వారా సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు,బాంబు స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్ ఆయా విభాగాలు సమన్వయంతో భద్రత చర్యలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో భారికేడ్ల ఏర్పాటు, ఎస్ డి ఆర్ఎఫ్ ,ఎన్ డి ఆర్ ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగిస్తున్నట్లు వివరించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ప్రత్యామ్నాయంగా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకువివరించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఫెయిల్ కావడంతో ఆత్మహత్య



**కోదాడ ,మే 14.(నినాదం న్యూస్):** బీటెక్ లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని గుడిబండలో బుధవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీర్తి వివేక్ హైదరాబాదులో బీటెక్ చదువుతున్నట్లు తెలిపారు. బిటెక్ ప్రథమ సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కావడంతో ,తన ఇంట్లో బాత్రూంలో చేయి మెడ కోసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి కీర్తి ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

---

## HINDUJA HOUSING FINANCE LIMITED

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015. ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com
HINDUJA HOUSING FINANCE

### స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోనిని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

**ఖాతా సంబర్ రుణగ్రహీతల పేరు చిరునామా**

**1** AP-KRM-JGTL-A000000026 & AP/KRM/JGTL/A000000224. 1. శ్రీ కోనేటి వెంకటేశం 2. శ్రీ పద్మ కోనేటి 3. శ్రీ కోనేటి ప్రవీణ్ కుమార్. ఇంటి నంబర్ 1-4-220/1 గోవర్ధనగిరి కాలనీ, కోరుట్ల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం 505136. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31-12-2024 & రూ.12,74,390/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలోని కోరుట్ల మున్సిపాలిటీ, కోరుట్ల మండలం, సబ్ రోడ్ వైపు లొకాలిటీ, డా॥ విజయ్ కుమార్ హాస్పిటల్ ఏరియా యొక్క ప్రహారీ గోడ 80 చ.అ.ల తో 875 చ.అ.ల అర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియాతో 147.47 చ.మీ.లకు సమానమైన లేదా 176.38 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం.1-4-220/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 21' వెడల్పు రోడ్డు దక్షిణం: 24' వెడల్పు రోడ్డు పశ్చిమం: ఇల్లు టి.వెంకటేశం ఉత్తరం: ఇల్లు బాలరాజుకు చెందినది.

**2** AP-KRM-JGTL-A000000172. 1. శ్రీ మొహమ్మద్ నాసర్ 2. శ్రీమతి అలీమా బేగం. ఇం.నెం. 1-1-424/3/2/2 భీముని దుబ్బ కోరుట్ల జగిత్యాల టిఎస్ 505452, కోరుట్ల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505326, మరియు ఇం.నెం. 3-6-39, కామునిపేట గాంధీ రోడ్ కోరుట్ల జగిత్యాల, 505000 తెలంగాణ, భారతదేశం - 505326. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24.12.2024 & రూ. 10,85,608/-.
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేన్ సబ్ జిల్లా కోరుట్ల, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లాపరిషత్ కరీంనగర్ అధికార పరిధి క్రింద జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ & మండలం వద్ద ఉన్న 60.25 చదరపు గజాలకు సమానం (50.36 చదరపు మీటర్లు) గల ఇంటి నెం. 3-6-39 యావదాస్తి. సరిహద్దులు:-తూర్పు: గంగాధర్ ఇల్లు, పశ్చిమం: 7'-6" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు దక్షిణం: ఎక్కల్దేవి శ్రీనివాస్ ఇల్లు. ప్రాంతం: కమునిపెంట సబ్ రోడ్డు లోపల. ఈ భూమి 1977 హెచ్‌లోని (పి.ఓ.టి) చట్టం 9 ప్రకారం కేటాయించబడలేదు.

**3** AP-KRM-JGTL-A000000194. 1. శ్రీ తులసి నరేష్ 2. శ్రీ తులసి రాజేశ్వరి 3. శ్రీ తులసి రాజ్ కుమార్. ఇం.నం 5-1-129 ఇందిరా రోడ్ కోరుట్ల జగిత్యాల, టిఎస్, కోరుట్ల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం-505326. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24.12.2024 & రూ.29,03,950/-.
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేన్ సబ్ జిల్లా కోరుట్ల, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లాపరిషత్ కరీంనగర్ అధికార పరిధి క్రింద జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ & మండలం, మున్సిపల్ యొక్క ఇందిరానగర్ లొకాలిటీ వద్ద ఉన్న 220 చ.గ.లు విస్తీర్ణమునకు సమానమైన (183.94 చదరపు మీటర్లు) గల డోర్ నెం. 5-1-129 గల గృహం యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం:30 అడుగుల వెడల్పు రోడ్డు దక్షిణం: పొన్నం సర్సయ్య ఇంటి నం.5-1-64, తూర్పు: బెజ్జారపు సర్సయ్య ఇంటి నం.5-1-128, పశ్చిమం:20 అడుగుల వెడల్పు గల రోడ్డు

**4** AP-KRM-JGTL-A000000239. 1. శ్రీ దేశవేణి గణేష్ 2. శ్రీ దేశవేణి సంజన. ఇం.నం 4-1-558 బిలాల్‌పురా కోరుట్ల, కోరుట్ల, గ్రామీణ, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం 505326. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24.12.2024 & రూ.15,06,818/-.
సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: రిజిస్ట్రేన్ సబ్ జిల్లా కోరుట్ల, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లాపరిషత్ కరీంనగర్ అధికార పరిధి క్రింద జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ & మండలం, మున్సిపల్ వద్ద ఉన్న సర్వే నెం. 1168లోని మొత్తం 200 చదరపు గజాలకు సమానం (167.22 చదరపు మీటర్లు) విస్తీర్ణము గల (ఇం.నెం. ఇంకా కేటాయించబడలేదు) గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎక్కల్దేవి శ్రీనివాస్ ఓపెన్ ప్లేస్, దక్షిణాన : గోన్ సాగర్ రావు ఓపెన్ ప్లేస్, తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: మీసాల నర్సయ్య మరియు ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్.

**5** AP-KRM-PDPL-A000000147. 1. శ్రీ చిల్లా గంగాధర్. 2. శ్రీమతి చిల్లా వజ్రమ్మ. ఇం.నెం. 5-75, అలుగునూర్, తిమ్మాపూర్, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505527. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24.12.2024 & రూ.6,68,442/-.
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కరీంనగర్ రూరల్ (తిమ్మాపూర్), రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, అల్గునూర్ వద్ద ఉన్న సర్వే నెం. 380లోని 129.50 చదరపు గజాలు లేదా 108.26 చదరపు అడుగుల విస్తీర్ణము గల భూమిలో 621.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇం.నెం. 5-75 గల బెంగుళూరు టైల్డ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు తూర్పు: చిల్లా నారమ్మ ఇల్లు పశ్చిమం:-12.00" అడుగుల వెడల్పు ఉత్తరం 12.00" అడుగుల వెడల్పు దక్షిణం: ఉత్తెం సంపత్ ఇల్లు.

**6** AP-KRM-VMLD-A000000017 & AP/KRM/JGTL/A000000225. శ్రీ గందె సంతోష్ కుమార్ 2. శ్రీ గంగాధర జ్యోతి. ఇం.నెం. 7-5-19 విద్యా నగర్ జగిత్యాల్, టిఎస్ రూరల్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం-505327. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ.11,24,013/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అర్‌సిసి రూఫ్ ఆస్తి ఇంటి నెం.7-5-19 దాని వైశాల్యం క్రింది విధంగా ఉంది: ఏరియా ప్లింత్ ఏరియా (ఆర్‌సిసి) 1299.00 చదరపు అడుగులు. 144.33 చదరపు గజాలు, 120.67 చదరపు మీటర్లు. ప్లింత్ ఏరియా టైల్స్ వేయబడింది 67.50 చదరపు అడుగులు. 7.50 చదరపు గజాలు, 6.27 చదరపు మీటర్లు. ఓపెన్ ఏరియా 90.17 చదరపు గజాలు, 75.39 చదరపు మీటర్లు, మొత్తం వైశాల్యం 242 చదరపు గజాలు, 202.33 చదరపు మీటర్లు సరిహద్దు: తూర్పు: బి. రాజేశ్వరి ఇల్లు, (ఇం.నం. 7-5-18/ఎ, పశ్చిమం: ప్రతాప్ రెడ్డి ఇల్లు, (ఇం.నం. 7-5-20/1/8), ఉత్తరం: రోడ్డు, దక్షిణం: డాక్టర్ గోపాల్ స్థలం.

**7** AP-KRM-VMLD-A000000055 & AP/KRM/JGTL/A000000108. 1. శ్రీ మదారి చంద్ర శేఖర్ 2. పొక్కిలి నిరీక్షన. ఇం.నెం. 8-84, వివేకానంద కాలనీ, సిఎస్ఐ చర్చ్ దగ్గర, కొడిమియల్ టిఎస్ కొడిమియల్, రూరల్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం-505501. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 10,40,256/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధి క్రింద జగిత్యాల జిల్లా, కొడిమియాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొడిమియాల్ గ్రామం & మండలం వద్ద ఉన్న ప్లాట్ నెం. 23 (ఎన్.ఇం.నెం. 4-49), 242.00 చ.గ.లు లేదా 242.00 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 831లోని భూమి యొక్క ఖాళీ ప్రదేశము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొడిదేల వెంకటేష్ & రవి ప్లాట్, పడమర: 12 అడుగుల వెడల్పు గల రోడ్డు ఉత్తరం: ఇతరుల ఓపెన్ ప్లేస్, దక్షిణం: గుమ్మడి వరలక్ష్మి ఓపెన్‌ప్లేస్.

**8** AP-WGL-HZBD-A000000022. 1. శ్రీ దంతరబోయిన కుమారస్వామి 2. శ్రీమతి దొంతరబోయిన కవిత. ఇం.నెం. 3-80, బొడ్డువానిపల్లి గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా, రూరల్, వెంకటాపూర్, తెలంగాణ, భారత దేశం- 506345 స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.7,82,628/-.
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. ములుగు పరిధిలోని ఆధార్ నెం. XXXX XXXX 0115, తెలంగాణ- 506345, ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, అదవిరంగాపూర్ గ్రామం, డోర్ నెం. 3-80 గల నివాస భూమి 363 చ.గ.లు లేదా 303.46 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి భవనం మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు తూర్పు: ర & భ రోడ్ పశ్చిమం: దొంతర బోయిన కుమార స్వామి భూమి ఉత్తరం: దొంతరబోయిన సుధాకర్ ఇల్లు దక్షిణం: దొంతరబోయిన కుమారస్వామి భూమి గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నంబర్: 228/2024 తేదీ: 31-01-2024

**9** AP-WGL-KMAM-A000000025. 1. శ్రీ సైరాభాను షేక్ 2. శ్రీ మస్తాన్ షేక్. ఇం.నెం. 4-161, రోశమ్మగారి వీధి, కోదాడ గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట్ జిల్లా, కోదాడ మెయిన్ రోడ్, రూరల్, కోదాడ, తెలంగాణ, భారతదేశం 508206. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.10,45,626/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సూర్యాపేట్ జిల్లా, కోదాడ మున్సిపాలిటీ & రెవెన్యూ పరిధిలోని రోషమ్మ గారి వీధి, బ్లాక్ నెం. 4, ఎస్.నెం. 895, ఇం.నెం. 4-161 గల 60 చ.గ.లు మరియు 750 చ.అ.ల ఆర్‌సి గల స్థలములో నూతనముగా నిర్మించబడిన గృహం గల నివాస ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల స్థలం దక్షిణం: మొహమ్మద్ హుస్సేన్ ఇల్లు తూర్పు: మునిసిపాలిటీ రోడ్డు పశ్చిమం: షేక్ మస్తాన్ మరియు ఇతరుల స్థలం

**10** AP-WGL-KMAM-A000000030. 1. శ్రీ వంశీ కొంగల 2. శ్రీమతి లింగమ్మ కొంగల. 3-54, పాలడుగు గ్రామం, వైరా మండలం, జిల్లా పాలడుగు, వాటర్ ట్యాంక్ దగ్గర, రూరల్, ఖమ్మం, తెలంగాణ, భారతదేశం-507304 & 4-57, పాలడుగు, గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా, పాలడుగు, వాటర్ ట్యాంక్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, భారతదేశం-507304. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.6,13,656/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఖమ్మం జిల్లా, వైరా మండలం, పాలడగు గ్రామం మరియు రెవెన్యూ పరిధిలోని 128.44 చ. విస్తీర్ణములో ఉన్న 128.44 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన నెం. 4-57 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మోదుగు యేసు రత్నం స్థలం, దక్షిణం: దురునాగమణి ఇల్లు, తూర్పు: మక్కల రామారావు స్థలం. పశ్చిమం: జి.పి. రోడ్డు.

**11** AP-WGL-KMAM-A000000052. 1. శ్రీ ఉపేందర్ దేవరంగుల 2. శ్రీమతి దేవరంగుల లక్ష్మయ్య 3. శ్రీమతి సుభద్ర దేవరంగుల 4. శ్రీమతి లక్ష్మయ్య దేవరంగుల 5. శ్రీమతి సుభద్ర దేవరంగుల. ఇం.నెం. 3-148, నడిగూడెం గ్రామం, నడిగూడెం, మెయిన్ రోడ్, రూరల్, కోదాడ, తెలంగాణ, భారతదేశం- 508234 & శ్రీ ఉపేందర్ దేవరంగుల శ్రీ లక్ష్మయ్య దేవరంగుల, ఇం.నెం. 3-273, సర్వే నెం 87, నడిగూడెం గ్రామం, నడిగూడెం మండలం, సూర్యాపేట్ జిల్లా, నడిగూడెం మెయిన్ రోడ్, రూరల్, కోదాడ, తెలంగాణ, భారతదేశం 508234. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.7,00,032/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం- 508234, సూర్యాపేట్ జిల్లా, నడిగూడెం మండలం, నడిగూడెం గ్రామం ఆర్‌సిసి చ.అ.లు 294, ఇం.నెం. 3-273 వద్ద ఉన్న బ్లాక్ నెం.3, సర్వే నెం.87లోని 162 చ.గ.లు లేదా 135.43 చ.మీ..ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-273 లో నూతనముగా నిర్మిస్తున్న ఇంటి యావదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: ర & భ మెయిన్ రోడ్డు, దక్షిణం: గుంజ రమణ ఇల్లు, తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పశ్చిమం: దేవరంగుల నాగభూషణం ఇల్లు,

**13** AP-WGL-KMAM-A000000152. 1. శ్రీ స్వామి రెడపంగి 2. శ్రీమతి రత్న రెడపంగి. 4-161, ఎస్‌సి కాలనీ, మధిర, మెయిన్ రోడ్, రూరల్, మధిర, తెలంగాణ, భారతదేశం - 507203 మరియు 4-237, మధిర, మెయిన్ రోడ్, రూరల్, మధిర, తెలంగాణ, భారతదేశం - 507203. స్వాధీనత తేదీ: 10/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.12,38,980/-.
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: మధిర మునిసిపాలిటీ మరియు ఖమ్మం జిల్లాలోని ఎస్‌సి కాలనీ వద్ద 946.80 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన 128.00 చదరపు గజాల విస్తీర్ణము గల నం.4-237 కలిగి ఉన్న ఇంటి యావదాస్తి. సరిహద్దులు:- 946.80 ఎస్ఎస్ ఫతే, ఉత్తరం జి.ప్రభుదాస్ ఇల్లు (ఇం.నెం. 4-237) దక్షిణం: జి. వెంకటేశ్వర్లు ఇల్లు (ఇం.నెం. 4-236) తూర్పు:- మునిసిపాలిటీ రోడ్డు, పశ్చిమం: జి.బజార్ ఇల్లు (ఇం.నెం. 4-223)

**14** AP-WGL-KRDY-A000000020. 1. శ్రీమతి సంగెపు దివ్య శ్రీ 2. శ్రీ సంగెపు విజయ్ కుమార్. ఇం.నెం. 6-79, రాజంపేట్, కామారెడ్డి, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, భారత దేశం- 503110. స్వాధీనత తేదీ: 10/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ. 27,93,629/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఓపెన్ ప్లాట్ నంబర్ 5 యొక్క దక్షిణ భాగంలోని ఓపెన్ ప్లాట్ నంబర్ 5 భాగంలో నిర్మించబడిన ఆర్‌సిసి సెమీ-ఫినిష్ ఇంటి మొత్తం, టి.ఎల్.పి.నెం. 19/2015/DTCPO/NZB, ప్రకారం, సర్వే నెం.లు 134/1ఎ, 134/4/1 & 134/4లో ఉండి, ఉత్తరం నుండి దక్షిణం వరకు: 31.0 అడుగులు, మరియు తూర్పు నుండి పడమర వరకు: 33.0 అడుగులు, మరియు దీని మొత్తం వైశాల్యం 1023.0 చదరపు అడుగులు, (113.66 చదరపు గజాలు), 95.04 చదరపు మీటర్లకు సమానం, దీనిలో ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 745.94 చదరపు అడుగులు, సరిహద్దులు: ఉత్తరం: ఉత్తరం: ఎన్. మానస యొక్క ఓపెన్ ప్లాట్ నెం. 5 యొక్క ఉత్తర భాగం, దక్షిణం: పారుగువారి సెమీ-ఫినిష్డ్ ఇల్లు, తూర్పు: బద్దం రాజు & మౌనిక ఓపెన్ ప్లాట్ నెం. 5 యొక్క మిగిలిన భాగం, పశ్చిమం: 33.0 అడుగుల వెడల్పు గల రోడ్డు. దేవన్‌పల్లి, కామారెడ్డి పట్టణం & జిల్లా, ఎం.సి. కామారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, కామారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిమితుల్లో ఉంది.

**15** AP-WGL-KRNR-A000000628. 1. శ్రీ కోరుకొప్పుల రాజు 2. శ్రీ కోరుకొప్పుల అనిత, ఇం.నెం. 3-78, కల్లెపల్లె, కరీంనగర్, గ్రామీణ, తెలంగాణ, భారతదేశం 505528. స్వాధీనత తేదీ: 10/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ.12,66,503/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సిద్దిపేట్ జిల్లా, బెజ్జంకి మండలం, కల్లేపల్లె గ్రామం & జి.పి. వద్ద ఉన్న సర్వే నెం. 560లోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మిత ఏరియా 686-25 చ.అ.లు, విస్తీర్ణము 242.00 చదరపు గజాలు లేదా 202.33 చదరపు మీటర్లలో ఇం.నెం. 3-20/5సి. సరిహద్దులు:- తూర్పు: తడిసిన వెంకట్ రెడ్డి వ్యవసాయ భూమి పశ్చిమం: బెజ్జంకి నుండి ఇల్లంత కుంటకు దారితీసే రహదారి, ఉత్తరం: కోరుకొప్పుల శ్రీనివాస్ ఇల్లు, దక్షిణం: కోరుకొప్పుల వెంకటేష్ ప్లాట్

**16** AP-WGL-KRNR-A000000670. 1. శ్రీ సాందిరి శ్రీనివాస్ 2 శ్రీమతి సాందిరి సువర్ణలరాణి. ఇం.నెం. 7-3-335/ఎ కశ్మీర్ గడ్డ, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం-505001 మరియు ఇం.నెం. 7-3-335/సి, కశ్మీర్‌గడ్డ, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం 505001. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ.14,87,624/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ సిటీ, కాశ్మీర్‌గడ్డ లొకాలిటీ వద్ద ఉన్న మొత్తం ఏరియా 66.99 చ.గ.లు లేదా 55.99 చ.మీ.ల విస్తీర్ణము కలిగిన 270 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన డోర్ నెం. 7-3-335/సి గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఐ. నాగరాజు యొక్క ఇం.నెం. 7-4-286. పశ్చిమం: 2వ & 3వ పార్టీ యొక్క ఇం.నెం. 7-3-335/ఎ భాగం యొక్క ఆస్తి. ఉత్తరం: నవాబు ఇంటి నెం.7-3-334 & 7-3-335. దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

**17** AP-WGL-MHIL-A000000047. 1. మోత్కూరి రమేష్ 2. శ్రీమతి బుసారపు మమత. 4-64/1, రూరల్, రామగుండం, తెలంగాణ, భారతదేశం 505187 స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 8,24,507/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్-సబ్ జిల్లా రామగుండం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం, పాలకుర్తి రెవెన్యూ గ్రామం, బసంత్‌నగర్ జి.పి. లొకాలిటీ వద్ద అబాది గ్రామకంఠంలోని టాయిలెట్స్ 48.125 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు 748.125 చ.అ.లు ప్లింత్ ఏరియాతో 359.61 చ.మీ.లకు సమానమైన 430.105 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో మున్సిపల్ ఇం.నెం. 4-64, (పిటిఐ నెం. 428) కలిగిన ఎసిసి షీట్స్ రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు తూర్పు: కట్కూరి శంకర్ ఇల్లు, పశ్చిమం: భూమయ్య యొక్క ఓపెన్ ప్లేస్, ఉత్తరం: నర్సయ్య ఓపెన్ ప్లేస్, దక్షిణం: జిపి సిసి రోడ్డు.

**18** AP-WGL-NZBD-A000000036. 1. శ్రీ స్వప్న గైని 2. శ్రీ విద్యా సాగర్ గైని. ఇం.నెం. 12-1-105, అర్సపల్లి డివిజన్-39 నిజామాబాద్, జ్యోతి కమ్యూనిటీ హాల్, ఆటో స్టాండ్ దగ్గర, అర్బన్, నిజామాబాద్, తెలంగాణ, భారతదేశం 503186. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.9,54,193/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ యొక్క మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజామాబాద్, అర్సపల్లి వద్ద వార్డు నంబర్ (12) బ్లాక్ నెం. (1)లో ఉన్న మున్సిపల్ నెం. డీడ్ (12-1-105) కలిగిన ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఆర్.సి.సి. రూఫ్ గృహం యావదాస్తి. మొత్తం విస్తీర్ణం: (328.91) చదరపు గజాలు, లేదా (275.00) చదరపు మీటర్లు, ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా (1190.62) చదరపు అడుగులు. సరిహద్దులు: ఉత్తరం: 25-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: సత్ల లక్ష్మి ఇల్లు, తూర్పు : ఆసాది సుజాత ఓపెన్ ప్లేస్, పశ్చిమం: బట్టి లక్ష్మి ఇల్లు.

**19** AP-WGL-SDPH-A000000125. 1. శ్రీ ముల్కల శివ శంకర్ 2. శ్రీ ముల్కల రానుక. ఇం.నెం. 20-32, ప్రశాంత్ నగర్, రూరల్, సిద్దిపేట్, తెలంగాణా, భారతదేశం 502103. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 29,21,063/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (అర్బన్) మండలం, సిద్దిపేట్ మున్సిపాలిటీలో కలిసిపోయిన హనుమాన్‌నగర్ (పాత జి.పి), నర్సాపురం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 461లోని మొత్తం 181.27 చ.గ.లు లేదా 151.55 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ప్లాట్ నెం. 79 & 80/2లో (ఇం.నెం. ఇంకాకేటాయించబడలేదు)కి సంబంధించి కొత్తగా నిర్మిస్తున్న ఆర్.సి.సి. గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు 30 అడుగులు, పడమర: కాపరవేణి వెంకటయ్య ఓపెన్ ప్లేస్, ఉత్తరం: పంపరి కమలమ్మ ప్లాట్ నెం. 78 దక్షిణం: సిహెచ్. నరేందర్ యొక్క ప్లాట్ నెం. 80/1.

**20** AP-WGL-WRNG-A000000245. 1. శ్రీ నేరెళ్ల రవీందర్ 2. శ్రీ నేరెళ్ల ప్రేమలీల. ఇంటి నెం. 1-101 గ్రామం: నాగయ్యపల్లి, మండలం: ఆత్మకూర్, జిల్లా: వరంగల్, నాగయ్యపల్లి, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506342. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ.7,51,687/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ పరకాల పరిధిలోని తెలంగాణ, హన్మకొండ జిల్లా, ఆత్మాకూర్ మండలం, నాగయ్యపల్లి, డోర్ నెం. 1-101 గల భూమి 451.46 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు జి.పి. రోడ్డు, పశ్చిమం: చింతకుల భద్రయ్య యొక్క ఓపెన్ ప్లేస్, ఉత్తరం: పోగుల రాఘవేంద్ర ఇల్లు, దక్షిణం: చింతకుల భద్రయ్య ఇల్లు

**21** AP-WGL-WRNG-A000000296 & CO/CPC/CPOF/A000000791. 1. శ్రీ రాఘవేంద్ర రాజు అంబటి 2. శ్రీమతి సౌజన్య అంబటి. 3. శ్రీ వెంకట రాజు అంబటి. ఇంటి నెం. 10-91, ఘన్‌పూర్ (స్టేషన్), ఘన్‌పూర్, మెయిన్ రోడ్ ఘన్‌పూర్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ ఇండియా-506143. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 31/12/2024 & రూ.21,18,232/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. ఘన్‌పూర్‌స్టేషన్ పరిధిలోని తెలంగాణ, జనగాం జిల్లా, ఘన్‌పూర్ స్టేషన్ మండలం, ఘన్‌పూర్ స్టేషన్ గ్రామం, డోర్ నెం. 10-91 గల భూమిలో 206.3/4 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్.సి.సి. భవనం మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి జి.ఎఫ్. ఏరియా 622-30 చ.అ.లు, బెడ్ రూం విస్తీర్ణము: 618-9 చ.అ.లు సరిహద్దులు తూర్పు: గట్టు నారాయణ ఇల్లు పశ్చిమం: పిడబ్ల్యుడి రోడ్ ఉత్తరం: కనుగంటి సూర్యనారాయణ యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: జిపి రోడ్

**22** AP-WGL-WRNG-A000000367. 1. శ్రీ రజనీకాంత్ కప్పల 2. శ్రీ సోమయ్య కప్పల ఇంటి నెం. 16-10/1/ఎ, తెలంగాణ నగర్, తొర్రూర్, వరంగల్, బస్టాండ్ దగ్గర, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం -506163. స్వాధీనత తేదీ: 12/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 4,23,620/-
సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఎస్.ఆర్.ఓ. పరిధిలోని మహబూబాబాద్‌పరిధిలో తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, సోమరం గ్రామం, డోర్ నెం. 1-53/4/ఎ గల భూమిలో 140 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తుతో ఆర్.సి.సి. భవనం మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కక్కిరాల రామారావు యొక్క స్థలం, పశ్చిమం: విక్రయదారు యొక్క ఇం.నెం. 1-53/4 (భాగం), ఉత్తరం: 15' అడుగుల ప్రతిపాదిత రోడ్డు, దక్షిణం: జంగా సుధాకర్ ఇంటి ఇల్లు.

**23** AP-WGL-WRNG-A000000493. 1. శ్రీ గంగరబోయిన సుధాకర్ 2. శ్రీమతి గంగరబోయిన వినోద. ఇం.నెం. 1-167ఎ చెర్లపాలెం తొర్రూర్ వరంగల్, చెర్లపాలెం, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506163. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 7,78,689/-
సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఎస్.ఆర్.ఓ. మహబూబాబాద్ జిల్లా పరిధిలోని తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, చెర్లపాలెం& రగామం వద్ద ఉన్న డోర్ నెం. 1-167ఎ గల నివాస భూమి విస్తీర్ణము 158.90 చ.గ.లలో నిర్మించబడిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు తూర్పు: గంగరబోయిన సోమయ్య ఇల్లు, పశ్చిమం: పులుగుజ్జు రంగయ్య ప్లాట్, ఉత్తరం: 15 అడుగుల ప్రతిపాదిత రోడ్డు దక్షిణం: అనుమండ్ల రంగారెడ్డి ప్లాట్.

**24** AP-WGL-WRNG-A000000728. 1. శ్రీ జాటోతు శ్రీను 2. శ్రీమతి జాటోతు విజయ. సి-34, కుద్య తండా, మరిపెడ, అనేపురం, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506315 మరియు జి.పి. డోర్ నెం.4-30 కుద్య తండా (గ్రామం) స్టేజ్ తండా (జి.పి.) మరిపెడ (మండలం) మహబూబాబాద్ (జిల్లా). మరిపెడ, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం 50631. స్వాధీనత తేదీ: 13/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 8,08,737/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్.ఆర్.ఓ. మహబూబాబాద్ పరిధిలోని ఆధార్ నెం. 9641 5240 6376, తెలంగాణ- 506315, మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, స్టేజ్ తాండ (జి.పి.), కుద్య తాండ గ్రామం వద్ద ఉన్న 106.99 చ.అ.ల జి.ఐ. షీట్, ఆర్‌సిసి ప్లింత్ ఏరియా: 328.54 చ.అ.లు, 200.00 చ.గ.లు (లేదా) 167.22 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న జి.పి. నెం. 4-30 గల ఖాళీ ప్రదేశముతో పాటు ఆర్.సి.సి. మరియు జి.ఐ. షీట్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పి/ఓ. జాటోతు శ్రీను (దాత) పి/ఓ. పశ్చిమం: పి/ఓ జాటోతు శ్రీను (దాత), ఉత్తరం: జి.పి. రోడ్డు దక్షిణం: జాతోతు మంగీలాల్ ఇల్లు.

AP-WGL-WRNG-A000000805. 1. శ్రీ పుంద్ర రాజు 2. శ్రీమతి పుంద్ర అనూష. ఇం.నెం. 4-73, రాజేశ్వర్ రావు పెల్లి గ్రామం వెంకటాపూర్ మండలం ములుగు జిల్లా, రూరల్, వెంకటాపూర్, తెలంగాణ, భారతదేశం -506345. స్వాధీనత తేదీ: 10/05/2025. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 24/12/2024 & రూ. 10,47,337/-
సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ములుగు జిల్లా వెంకటపూర్ మండలం, లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉన్న 437.14 చదరపు గజాలు లేదా 365.25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, ఓపెన్ ప్లేస్ కలిగిన ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్డు, పశ్చిమం: పి. కొమ్మారెడ్డి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: ఎ. శ్రీకాంత్ & బి. కోమల సొంత మార్గంలో ఇల్లు, దక్షిణం: పి. కొమ్మారెడ్డి ఇల్లు.

తేది: 15.05.2025, ప్రదేశం: తెలంగాణ,
సం/- అధీకృత అధికారి
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉందును.

---

# ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం

- కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్



**చెన్నూర్ మే 14 (నినాదం న్యూస్) :** చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రధాన రహదారిపై వడ్లు పోసి ధర్నా చేసిన రైతులు ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ రైతుల దగ్గర బస్తాలకు ఇలాంటి ఖర్చులు అడగకుండా ఆకాల వర్షానికి తడిచిన వడ్లను సైతం వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ రైతులకు మద్దతు తెలిపిన బి ఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసిన రైతులు అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు ముస్తాబైన దక్షిణ కాశీ

- నేటి నుంచి కాళేశ్వర క్షేత్రంలో పుష్కరాలు
- రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్ మే 14, ( నినాదం న్యూస్):** కాశీనామ్ మరణాన్ ముక్తి....కాళేశ్వరా నామ్ దర్శనాన్ ముక్తి.... కాశీలో మరణిస్తే ముక్తి కలుగుతుందని కాళేశ్వరం దర్శిస్తేనే ముక్తి కలుగుతుందని కాళేశ్వరం ఖండంలో లిఖించదగ్గ విషయం. కాళేశ్వరం త్రివేణి సంగమ క్షేత్రంగా పేరుగాంచిన దక్షిణ కాశిగా ఒకే పానపట్టంపై యముడు శివుడు కొలువు దీరిన ప్రత్యేకత ఉంది....ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఒకే పానవట్టంపై యముడు



శివుడు పూజల అందుకుంటున్న ఏకైక క్షేత్రంగా విరాసిల్లుతుంది ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన ఈ క్షేత్రం నేటి నుండి సరస్వతి పుష్కరాలకు ముస్తాబైంది. ఈ క్షేత్రంలో మహా సరస్వతి అమ్మవారు కొలువై ఉండటం అంతర్వాహిని గా చెప్పుకుంటున్న సరస్వతి నదికి రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి 12 రోజులపాటు అత్యంత వైభవంగా పుష్కరాలను నిర్వహిస్తుంది. 25 కోట్ల రూపాయల నిధులతో త్రివేణి సంగమ క్షేత్రం, కాలేశ్వర ముక్తేశ్వర ఆలయాల సముదాయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దింది. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తారని రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా పలు సౌకర్యాలను ఏర్పాటు చేసింది. మొదటిసారిగా తెలంగాణలో సరస్వతి పుష్కరాలను కాళేశ్వర క్షేత్రంలో



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించటం విశేషం.

**శ్రావణ.. కార్తీక మాసంల ప్రత్యేకత గల క్షేత్రం..**

దక్షిణ కాశీగా పిలవబడే కాళేశ్వర క్షేత్రంలో శ్రావణమాసం, కార్తీక మాసాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ఈ మాసాలలో ప్రతిరోజు లక్ష పత్రి పూజలు జరగటం విశేషం. అంతేకాకుండా కాలేశ్వరంలోని ఆదిముక్తిశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో ఈ మాసాలలో కొన్ని బండరాలల్లో విభూది కలిగిన బండరాళ్లు దొరకటం విశేషంగా చెప్పుకోవచ్చు.

**సరస్వతీ పుష్కరాలకు సీఎం రేవంత్ రెడ్డి**

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రంలో నేటి నుండి ప్రారంభం కానున్న సరస్వతి పుష్కరాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఆయా శాఖల మంత్రులు త్రివేణి సంఘంలో పుష్కర స్నానం ఆచరించనున్నారు. వీఐపీ ఘాట్ వద్ద సరస్వతి మాత విగ్రహావిష్కరణ, జ్ఞాన జ్యోతి, గోదావరి హారతి కార్యక్రమములను ప్రారంభించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంపాదకీయం

## కాల్పుల విరమణతో
# మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ను సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది విశృంఖల చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిరదనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్ లోని ఆదంపూర్ ఎయిర్ బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్`పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడిరది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.



## వింజమూరిశివరామారావు
# హాస్య సాహిత్యానికి హృదయ స్వరం

తెలుగు సాహిత్యంలో హాస్య రచనకు మానవీయతను మేళవించి, జీవన వాస్తవాలపై వినోదభరితంగా స్పందించిన సాహితీవేత్తల్లో వింజమూరి శివరామారావు అగ్రగణ్యులు. ఆయన కవి, కథకులు, నాటక రచయిత, పాత్రికేయుడు, ఆకాశవాణి ప్రసార కర్తగానూ విశిష్ట సేవలందించారు. 1908 మే 15న పిఠాపురం తాలూకా చంద్రపాళెంలో జన్మించిన శివ రామారావు, గౌతమి అనే కలం పేరుతో రచనలు చేశారు. అభ్యుదయ కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి ఆయన మేనమామ కావడం విశేషం. పత్రికా రంగంలో ఆయన 'జ్వాల', 'నవోదయ' వంటి పత్రికలలో సహాయ సంపాదకులుగా పని చేశారు. పత్రికా జీవితంలో సంపాదక దృష్టితో జోలి పడకుండా హాస్యాన్ని సత్యాల మెడల మీద అలంకారంగా వేసారు. 1949 నుంచి 1968 వరకు విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేస్తూ నాటకాలు, స్కిట్లు, శ్రావ్య ప్రసంగాల రూపంలో ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన గొంతులో వినిపించిన మాటలు ప్రజల హృదయాలను తాకేవి. వింజమూరి రచనా జీవితం హాస్యాన్ని ఆధునికీకరించడంలో కీలకమైన పాత్ర పోషించింది. కథలు, వ్యాసాలు, నాటకాలు అన్నింటిలోనూ సామాజిక పరిశీలనకు ఓ చీకటి వెలుతురులా హాస్యాన్ని వాడారు. ఆయన రచించిన 'విజయ పతాక', 'కళా రాధన', 'రజక లక్ష్మి', 'కళోపాసన', 'కృష్ణ. దేవరాయలు', 'విశ్వామిత్ర' వంటి నాటకాలు సామాజిక స్పృహను ప్రతిబింబించే విధంగా ఉండగా, 'బుర్ర కథలు', 'బాబూ భాస్కర్', 'కార్యాలయ కబుర్లు', 'వింజమూరి వినోదాలు' వంటి హాస్య కథా సంకలనాలు సామాన్య ప్రజల జీవితానుభూతులకు అద్దం పట్టేవిగా నిలిచాయి. వింజమూరి రచనలు మామూలుగా నవ్వించేవి కావు. అవి మనల్ని మనమే చూసుకునే అద్దాలుగా మారతాయి. మధ్య తరగతి జీవిత విశేషాలు, ఉద్యోగుల అనుభవాలు, భర్త–భార్యల మధ్య సంభాషణల హాస్య రస తత్త్వం, అలాగే ఆఫీసు రాజకీయాలపై వ్యంగ్యం ఆయన రచనల ప్రత్యేకత. భాషపై ఆయనకు ఉన్న పట్టు, హైదరాబాదీ ఉర్దూ మేళవింపుతో కూడిన సంభాషణలు, ప్రజల మధ్య చలామణీగా ఉన్న మాటల ప్రయోగం అన్నీ ఆయన రచనలను అందరికీ చేరువ చేస్తాయి. తెలుగు భాషా సంపదకు ఆయన చేసిన సేవలను గుర్తించి ఆంధ్ర విశ్వకళా పరిషత్ వారు శివరామారావు ను 'కళాప్రపూర్ణ' బిరుదుతో సత్కరించడం గర్వకారణం. 1982లో విజయవాడలో ఆయన మకుటం లేని మహారాజులా జీవించి కన్నుమూశారు. కానీ, ఆయన రచనలు నవతర పాఠకులను ఇప్పటికీ అలరిస్తూనే ఉన్నాయి. ఆయన హాస్యం ముళ్ల మధ్య పువ్వులా – మనకు నవ్వు తీసుకొస్తూనే, లోతైన సందేశాన్ని అందిస్తుంది. తెలుగు సాహిత్యంలో హాస్య రచనను ఒక ప్రత్యేక ప్రక్రియగా మలిచిన వింజమూరి శివరామారావు, సాహితీ పఠనంలో మనల్ని ఆలోచింపజేసే హాస్యానికి ప్రతీక. ఆయన కలం నిలిపిన పదాలు కాలంతో మారిపోకుండా తెలుగు ప్రజల హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

# సంక్షేమం.. అభివృద్ధే ప్రభుత్వ ఆకాంక్ష



పేదలకు 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, పేదల పిల్లల చదువు కునేందుకు వీలుగా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్వహిస్తున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నూతనంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు 11 వేల 600 కోట్లతో ప్రారంభించామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న 90 లక్షలకు పైగా కుటుంబాలకు ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ వంటి పెద్ద పెద్ద కోర్సులు చదివేందుకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకం అమలు చేస్తున్నామని, రేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అర్హులకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీలను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా పరీక్షలు నిర్వహించి భర్తీ చేస్తున్నామని, ప్రైవేట్ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించి ఉద్యోగ అవకాశాలను సృష్టించామని, స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన క్రింద యువతను ప్రోత్సహించేందుకు 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం జూన్ రెండున రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ప్రారంభిస్తున్నామని అన్నారు. పేదలు చాలా రోజులుగా ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రజా ప్రభుత్వం రాగానే ప్రారంభించిందని, 22 వేల 500 కోట్ల రూపాయలతో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున మంజూరు చేసి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, రాబోయే ఐదు సంవత్సరాలలో ఇండ్లు లేని అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు.ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలు ఉన్న గిరిజన, ఆదివాసి రైతులకు ఇందిర సౌర గిరి జల వికాస పథకం క్రింద 12 వేల 500 కోట్ల రూపాయలతో సోలార్ పంపు, మోటార్ డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతుల కోసం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన లబ్ధి వివరాలను తయారుచేసి వివరాలు వెల్లడిస్తామని అన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కష్టపడి బయట పడేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేస్తున్నామని అన్నారు. మహిళలకు గతంలో పావలా వడ్డీ రుణాలు ఇచ్చామని, గత పాలకులు వీటిని విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. మహిళా సంఘాలకు మొత్తం లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించేలా ప్రణాళిక తయారు చేశామని అన్నారు.మహిళా సంఘాల ద్వారా వెయ్యి మెగా వాట్ల సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సులు, పెట్రోల్ పంపు, రైస్ మిల్ ఏర్పాటు వంటి వాణిజ్య యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఖమ్మం జిల్లాకు 3 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటి నిర్మాణ పనులకు టెండర్లు పూర్తి చేశామని, మరో 6 నుంచి 8 నెలల కాలంలో వాటి నిర్మాణం పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులకు విద్యాబోధన అందిస్తామని అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల కంటే అధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 200 కోట్లకు పైగా, బోనస్ ద్వారా 30 కోట్లకు పైగా రూపాయలను రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ద్వారా రైతులకు అధిక లాభాలు అందించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించడం ద్వారా ఇక్కడి ప్రజలకు అనారోగ్యం సమయాలలో ప్రైవేటు వైద్యశాలలకు పోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. జిల్లా పెద్ద ఆసుపత్రి అభివృద్ధికి 30 కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం కేటాయించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రజల ఆదాయం కాపాడటంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా 34 మంది కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు రూ. 34,03,944 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం ఎర్రుపాలెం మండలం కంద్రిక గ్రామంలో 2 కోట్ల 62 లక్షలతో కంద్రిక నుండి పెద్ద గోపవరం వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బనిగండ్లపాడు గ్రామంలో బనిగండ్లపాడు నుండి బంజర రోడ్డు వరకు 5 కోట్ల 74 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బోనకల్ మండలం కలకోట గ్రామంలో కలకోట నుండి మోటమర్రి వరకు 20 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు, 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న మత్స్య సంఘ భవన నిర్మాణ పనులకు, రావినూతల గ్రామంలో 280 లక్షల రూపాయలతో రావినూతల నుండి ఆళ్లపాడు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, 800 లక్షల రూపాయలతో రావినూతల నుండి గోవిందాపురం వరకు బిటి రోడ్ రెనివల్ పనులకు డిప్యూటీ సి.ఎం. శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్లు ఉషా శారద, పున్నంచందర్, ఎంపిడివో లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు దివ్వెలు ఆవిష్కరణల కాంతిలో విశ్వమానవ ప్రగతి

తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవ శకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి యొక్క రమణీయమైన దృశ్యం మాత్రమే కాదు; మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభ సూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పనిచేస్తున్నాయి.

**ఆవిష్కరణల అనంత కాంతి -**
**శాస్త్ర సాంకేతిక వికాసానికి చైతన్య స్ఫూర్తి:**

ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన "కాంతి, ఆవిష్కరణ, సమాజం" అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల యొక్క విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను – శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను – కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది. కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ల ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటం టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి యొక్క అంతర్జాతీయ క్వాంటం సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది.

**సమాజ సౌభాగ్యం - కాంతి ప్రసాదించే సమగ్ర పరిష్కారాలు:**

నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్ర పరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి.

**విద్య, వైద్యం, వ్యవసాయం - కాంతి పథంలో ప్రగతి యాత్ర:**

విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల యొక్క అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో, 'అగ్రి–ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో, కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో, కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి.

**భవిష్యత్తు కాంతులు - సమిష్టి కృషి యొక్క ఫలితం:**

ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి యొక్క అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల యొక్క విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతాపూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

**కింజరాపు అమరావతి, 82472 86357**

# విప్లవ అమర వీరుడు సుఖ్‌దేవ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్‌ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురు తో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహోర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహోరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. 'Warrant of Execution On Sentence Of Death' అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్దేవ్ 3. రాజగురులకు; అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకు; అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు )లకు; అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునేలోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని... సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహోర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు. సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నయా ప్లాన్..!

- రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం

**అమరావతి, (నినాదం న్యూస్):** సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పనిచేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రానికి ఉన్న 973.70 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పే ప్రణాళికలను ప్రారంభించింది. రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సీఎం సచివాలయంలో చేసిన సమీక్ష లో పలు కీలక అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టీకే.రామచంద్రన్ తో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో జరిగిన సమావేశం లో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతుల పై చర్చించారు.

**ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్**

తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్



ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు.

**స్పెషల్ పర్పస్ వెహికల్**

ఇందుకోసం స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. అవసరమైన కార్యాచరణ వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ పోర్టులో మరింత చౌకగా సరుకు రవాణాకు అవకాశం కల్పించాలని సిఎం కేంద్ర అధికారులను కోరారు.

అదే విధంగా రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం ప్రాజెక్టులకు ఉన్న అవకాశాలను కూడా ఈ సమావేశంలో అధికారులు వివరించారు. పోలవరం, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో రివర్ క్రూయిజ్ సర్క్యూట్స్ ను అభివృద్ధి చేసే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు.

## కడప జిల్లాలో తీవ్ర విషాదం

- చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు

**కడప, మే14 (నినాదం న్యూస్):** వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది ఈ విషాదం. ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి. దీంతో వెంటనే అధికారులకు సమాచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

## 20 వరకు గోవిందప్ప బాలాజీకి రిమాండ్

- విజయవాడ ఏసీబీ కోర్టు ఆదేశాలు
- సిట్ విచారణకు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి

**విజయవాడ, మే14 (నినాదం న్యూస్):** ఏపీ మద్యం కేసులో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 20వరకు రిమాండ్ విధించింది. దీంతో గోవిందప్పను అధికారులు విజయవాడ జైలుకు తరలించారు. ఈ కేసులో అతడిని మైసూరులో గుర్తించి అరెస్ట్ చేసి బుధశారం కోర్టులో ప్రవేశ పెట్టారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన రూ.వేల కోట్ల ముడుపుల సొత్తును డొల్ల కంపెనీలకు మళ్లించి 'అంతిమ లబ్ధిదారు'కు చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీని సిట్ అరెస్టు చేసింది. ఈ కేసులో 33వ నిందితుడి (ఏ33)గా ఉన్న ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు. జగన్ సతీమణి భారతి తరఫున ఆర్థిక వ్యవహారాలన్నీ చూస్తుంటారు. నెల రోజులుగా పరారీలో ఉన్న గోవిందప్ప బాలాజీ కోసం మూడు రాష్ట్రాల్లో గాలించిన సిట్ బృందాలు.. కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లోని చామరాజనగర జిల్లా బీఆర్‌హిల్స్ అటవీ ప్రాంతంలో ఉన్నారని గుర్తించి అక్కడే మాటు- వేశాయి. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఎరకనగడ్డ కాలనీలోని ఓ వెల్‌నెస్ సెంటర్ బయట ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. ఇదిలావుంటే మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. వీరిద్దరూ ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు విచారించారు. వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది.

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

- కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కష్టం
- లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వం కృషి
- భారతీయ కిసాన్ మోర్చా సదస్సులో పురంధేశ్వరి



**విజయవాడ, మే14 (నినాదం న్యూస్):** వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు. కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కష్టం అని అన్నారు. ఒకే పంటను వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పరిస్థితుల మధ్య పండించడమే దీనికి కారణం అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని పురందేశ్వరి అన్నారు. భవిష్యత్తులో జపాన్‌ను అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అభిప్రాయపడ్డారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పదాధికారులు, నీటిసంఘాల అధ్యక్షుల సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో ఇప్పటికీ నూటికి 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. 70 శాతం మంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారని పేర్కొన్నారు. పర్యావరణ మార్పులు రైతులపై ప్రభావం చూపుతున్నాయని.. వర్షపాతం చూసుకుని అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమని వివరించారు. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం జీన్ బ్యాంకును ప్రారంభించింది. 100 వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాం. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదని పురందేశ్వరి ప్రశ్నించారు.

## అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యూవబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

## వైకాపాకు రాజీనామా.. బిజెపిలోకి జకియా ఖానమ్

- పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిక
- బిజెపికి కులమతాల పట్టింపు లేదన్న పురందేశ్వరి



**విజయవాడ, మే14 (నినాదం న్యూస్):** వైసీపీకి,శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన జకియా ఖానమ్ అనూహ్యంగా బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పురంధేశ్వరి.. కీలక కామెంట్స్ చేశారు. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అని.. పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అని పేర్కొన్నారు. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు. మైనార్టీలకు బీజేపీలో మంచి స్థానం ఉంటుందని.. జకియా ఖానమ్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటుందన్నారు. జకియా ఖానమ్‌ను మనస్ఫూర్తిగా బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం అన్న పురంధేశ్వరి.. ఆ దిశగానే దేశానికి బీజేపీ సుపరిపాలన అందిస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీ మతతత్వ పార్టీ కాదని జకియా ఖానం చేరిక ద్వారా చెపొచ్చని పురంధేశ్వరి పేర్కొన్నారు. కులమతాలకు తావులేకుండా భారతీయులుగా ముందుకెళ్లాలన్నది బీజేపీ నినాదం.. మూల సిద్ధాంతం అని చెప్పారు. 'జకియా ఖానం భర్త టీడీపీ తరఫున పని చేశారు. బీజేపీలోకి జకియా ఖానంను ఆహ్వానిస్తున్నాం. అన్నారు.పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే భారత్ గట్టిగానే బుద్ధి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 2014 ముందు కళ్ళు మూసుకునే పరిస్థితి ఉండేదని.. 2014 తరువాత పరిస్థితులు మారాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలతో ప్రత్యర్థులు హడలిపోయారని చెప్పారు. ఉగ్రస్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేసిన భారత్ సైన్యం సామర్థ్యం అద్భుతం అని పురంధేశ్వరి కొనియాడారు. మన యుద్ధం ఉగ్రవాదులపై అనే సందేశం ప్రధాని ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు తర్ఫీదు ఇస్తుందని.. అందుకే మన యుద్ధం పాకిస్తాన్ పౌరులమీద కాకుండా.. ఉగ్రవాదులపై యుద్ధం చేశామన్నారు. బలమైన నాయకత్వం, సత్తా ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ప్రశంసించారామె. అటువంటి నాయకత్వాన్ని ప్రధాని మోదీ రూపంలో బీజేపీ ఈరోజు దేశానికి అందించిందని పురంధేశ్వరి చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సింధూర్‌తో దృఢమైన నిర్ణయం ప్రధాని మోడీ తీసుకున్నారు.

బలమైన నాయకత్వం ఉంటే ఎలాంటి పరిణామాలుంటాయో ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తుంది. ఉరి ఘటనలో దేశ సామర్థ్యాన్ని ప్రతిపక్షం కూడా అవహేళన చేసింది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇచ్చే స్థావరాలను మాత్రమే టార్గెట్ చేసాం. ఎల్ఓసీ దాటి చేస్తున్న దాడులను ఉపేక్షించేది లేదంటూ ప్రధాని ప్రకటించారు. న్యూక్లియర్ బాంబు లాంటి బెదిరింపులకు భారతదేశం లొంగదు' అని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

## ముగిసిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం..

- మహిళలకు ఫ్రీ బస్‌పై కీలక నిర్ణయం



**అమరావతి, (నినాదం న్యూస్):** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగి టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం ముగిసింది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించదలచిన మినీ మహానాడుకు సంబంధించిన విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. మహానాడులోపు పార్టీలోని అన్ని విభాగాల కమిటీలను భర్తీ చేయాలని పొలిట్ బ్యూరో నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే పద్మభూషణ్ గ్రహీత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను అభినందిస్తూ తీర్మానం చేసిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడుల్లో మరణించిన వారికి సంతాపంగా ప్రతి నియోజకవర్గంలో ఈనెల 16,17,18 తేదీల్లో తిరంగా యాత్రలు చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని వివరించారు. జనసేన, బీజేపీలతో కలిసి ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పార్టీలో ఒకే పదవిలో 3 సార్లు కంటే ఎక్కువ ఉండకూడదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకొచ్చిన ప్రతిపాదనపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అచ్చెన్న చెప్పారు. మూడు పర్యాయాలు, ఆరేళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించామన్నారు. వారికి ఆ పై స్థాయి పదవి లేదా సమాంతర పదవి ఇవ్వాలని తీర్మానించామన్నారు.

లబ్ధిదారులకు ప్రతినెలా సంక్షేమ పథకాలు అందేలా ఏడాది క్యాలెండర్ ను రూపొందించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని అచ్చెన్న తెలిపారు. ఇక దీపం పథకం నగదు చెల్లింపులు ముందుగానే జరుగుతాయన్నారు. సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయించామని, ఒక ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లిస్తామని తెలిపారు. సిలిండర్ బుక్ చేసుకున్నా, తీసుకోకపోయినా 3 సిలిండర్ల నగదును ఒకేసారి లబ్ధిదారుల ఖాతాలో వేసేలా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఇక జూన్ 12 నాటికి కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికానున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం ఆపేసిన పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు కూడా ఆరోజునే ప్రారంభిస్తామని, ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని రెండు నెలల్లో ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ..

- తీర్పు రిజర్వ్

**అమరావతి, (నినాదం న్యూస్):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి నిన్న (మే 13) ముదునూరి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే. ఏసీబీ కోర్టు ఆయనతో పాటు మరో ఐదుగురికి బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ వచ్చినా వంశీ జైల్లోనే కొనసాగుతున్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో కూడా బెయిల్ ఇవ్వాలని వంశీ తరపు లాయర్ విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. దానిపై న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. వంశీ తరపున, ప్రభుత్వం తరపున వాదనలు విన్న కోర్టు.. బెయిల్ పై తీర్పును రిజర్వ్ చేసింది. మే 16న తుది ఉత్తర్వులు వెల్లడిస్తామని తెలిపింది. కాగా.. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మొత్తం ఆరుగురు నిందితులు ఉండగా.. ఐదుగురు బెయిల్ పొందారు. విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీతోపాటు ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగా, నిమ్మ లక్ష్మీపతి, గంటా వీర్రాజు, వేలూరి వంశీబాబులకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరు మూడురోజుల్లోగా రూ.50 వేలతో రెండు షూరిటీలను సమర్పించాలని, ప్రతి శనివారం పోలీస్ స్టేషన్లో సంతకం చేయాలని ఆదేశించింది.



## మూడు రోజులపాటు మహానాడు..

- ఆరు కమిటీలకు బాధ్యతలు
- 27, 28, 29 తేదీల్లో నిర్వహణకు నిర్ణయం
- ఆరు కమిటీలకు బాధ్యతలు
- మహానాడు ఏర్పాట్లపై లోకేష్ దీర్ఘ చర్చ
- కడపలో మహానాడుపై నేతలకు దిశానిర్దేశం



**కడప, మే14 (నినాదం న్యూస్):** కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.

**మూడు రోజుల పాటు మహానాడు..**

మొత్తం మూడు రోజులపాటు మహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నారు. 27 వ తేదీన పార్టీ నిర్మాణం, సంస్థాగత అంశాలపై చర్చిస్తారు. 28 న ప్రభుత్వం సాధించిన విజయాలు, గత ప్రభుత్వ వైఫల్యాలు పై చర్చ నిర్వహిస్తారు. 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభ, 29 న భారీ బహిరంగ సభ జరుపుతారు. మహానాడు నిర్వహణకు మొత్తం 6 కమిటీ లను లోకేష్ నియమించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి మరో భారీ షాక్..

- కడప మేయర్‌పై అనర్హత వేటు



**కడప, మే14 (నినాదం న్యూస్):** కడప మేయర్ కొత్తమద్ది సురేష్ బాబుకు ఏపీ సర్కార్ భారీ షాక్ ఇచ్చింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనపై అనర్హత వేటు వేస్తూ.. పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అవినీతి ఆరోపణలు, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు కట్టబెట్టడం, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, భార్య జయశ్రీ అక్రమ నిర్మాణాలపై విమర్శల నేపథ్యంలో గతమార్చి 24న సురేష్ బాబుకు షోకాజ్ నోటీసు జారీ అయింది. అలాగే సురేష్ బాబు 35 లక్షల రూపాయల అవినీతి ఆరోపణలు కూడా వచ్చాయి. 2024 డిసెంబర్ 23న ఏడుగురు కౌన్సిలర్లు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా.. వారిని సురేష్ బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఈ క్రమంలో కూటమి సర్కార్ ఆయనను బాధ్యతల నుంచి తప్పించినట్టు తెలుస్తోంది.

## వ్యవసాయ రంగంలో ఏపీ నంబర్‌వన్

- పరిశ్రమలు వస్తే ఉపాధి పెరుగుతుంది
- నిత్య విద్యార్థిలా ఎల్లప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటా
- సాంకేతిక యుగంలో సమర్థత అవసరం
- ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త రావాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, (నినాదం న్యూస్):** వ్యవసాయ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఏపీ ఉందని, పరిశ్రమలు కూడా వస్తే రాష్ట్రానికి ఆదాయం సమకూరి ఉపాధి పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలోని పశు సంవర్ధకక శాఖ టెక్ ఏఐ2.0 కాంక్లేవ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 'పాత్ వేస్ టు ప్రాస్పెరిటీ', నెక్ట్- జెన్ యానిమల్ హస్బెండ్రీ', 'విజనరీ' అనే మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పశుసంవర్ధక విభాగంలో సమ్మిళిత, స్థిరమైన వృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు, పేదరిక నిర్మూలన వంటి వాటిపై రాసిన ఈ పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. సాంకేతికత ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారని, వారిలో తెలుగు వాళ్లే అధికమన్నారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్ లోనే నని చెప్పారు. గతంలో ఏ పని చేయాలన్న ప్రభుత్వం అనుమతి అవసరమన్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు రాగానే మార్పులు వచ్చాయని తెలిపారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం తీసుకున్నామని తెలిపారు. అప్పుడే వచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనులైన సులువుగా చేసుకుని పరిస్థితి వచ్చిందని తెలిపారు. గతంలో రోడ్లు గుంతలుగా ఉండేవని, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వాటిని చక్కగా నిర్మించారని వివరించారు. తాను నిత్య విద్యార్థిని అని, ఎల్లప్పుడూ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

**పేదరికం లేని సమాజమే లక్ష్యం**

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి అనేది తన ధ్యేయమన్నారు. ఇష్టపడి పని చేస్తే కష్టం ఉండదని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ లో ఇప్పటికే 330 సర్వీసులు ఇస్తున్నామని, మరి కొద్ది రోజుల్లో 400కు పెంచుతామని వెల్లడించారు రెండు మూడు నెలల్లో వాట్సప్ గవర్నన్స్?పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలని పిలుపునిచ్చారు. అందుకే రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. దేశంలో మైక్రో ఇరిగేషన్ కు ఆంధ్రప్రదేశ్ చిరునామా కావాలని ఆకాంక్షించారు. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు

# అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలి

**చింతగుర్తిలో రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**



**ఖమ్మం, మే 14(నినాదం న్యూస్):** అభివృద్ధి పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం ఎస్.సి. కాలనీలో సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 40 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో అభివృద్ధి పనులను క్రమపద్ధతిలో చేపట్టామని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులను వర్షాకాలం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని, ప్రస్తుతం చేసే పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం పాటిస్తేనే మన ఆరోగ్యం బాగా ఉంటుందని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానం అమలు చేయాలని, ఆయిల్ పామ్ వంటి లాభ సాటి పంటలు సాగు చేయాలని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టిందని మంత్రి తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని, ఆదర్శ మండలంగా దీనిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వళ్ల దుర్గాప్రసాద్, ఎంపిసి వైస్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలకొండ రాధా కిషోర్, ఏపిసి డైరెక్టర్ తమ్మినేని నాగేశ్వరరావు,, దీప్లా నాయక్, మహ్మద్ అలీ, కొత్త కొమరయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలున్న ఇల్లు
# సంతోషాల హరివిల్లు

**అమ్మాయి జన్మిస్తే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలి**

**మగవారితో సమానంగా ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు**

**పెద్దగోపవరంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్‌తో శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్**



**ఖమ్మం, మే14(నినాదం న్యూస్):** సమాజంలో ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని, ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లిమా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో కోటేశ్వర కుటుంబ సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు కలిసి రంగుల ముగ్గులతో వాకిలిని, మామిడి తోరణాలతో ఇంటిని అందంగా అలంకరించి కలెక్టర్ కు ప్రత్యేక ఆహ్వానంగా ఘనంగా స్వాగతించారు. గూడూరు కోటేశ్వర- లక్ష్మినారాయణ రెడ్డి దంపతులకు 16 ఏప్రిల్, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాప తల్లిదండ్రులతోపాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్, పాపకు నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని, పూలతో ముస్తాబు చేసిన ఊయలలో పాపను ఉంచి, ఊయలను ఊపుతూ చిన్నారి చిరునవ్వులు కలెక్టర్ మురిసిపోయారు. ప్రపంచానికి ఆడపిల్లల అవసరం ఏలాంటిదో వివరించారు. మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు అమలు చేసే విధానంకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఆడబిడ్డ సంరక్షణ అవగాహన కల్పించే విధముగా పాట రూపంలో పాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, కుటుంబం భరోసా ఉండాలని తెలిపారు. ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి మొదటి మూడు స్థానాల్లో వారే ముందు ఉంటున్నారని, మహిళలు అంతరిక్షానికి వెళ్లి వస్తున్న తరుణంలో తల్లిదండ్రులు తమ ఇంట్లో జన్మించిన ఆడపిల్లలకు అండగా ఉండి ఎదగనివ్వాలని, మంచిగా చదివించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఆనందాలతో నిండి ఉంటుందని, మగ పిల్లల కంటే ఎక్కువగా ప్రేమ, ఆప్యాయతతో ఉంటారని, వారిని ఎదగనివ్వాలని, సమాజంలో ఒక స్థాయిలో ఉండేందుకు అండగా నిలవాలని అన్నారు. అమ్మాయిలకు మంచి జీవితం అందించేందుకు ఆడబిడ్డలను గొప్పగా ఎదగనివ్వాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయి పుడితే ఇంటికి దేవత వచ్చిందని భావించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టిందనుకుని శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**దమ్మపేట, మే 14(నినాదం న్యూస్):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో పాఠశాల ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద బుధవారం కరెంట్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. స్థానికుల వివరాలు ప్రకారం అంకంపాలెం గ్రామానికి కోర్సా పుల్లయ్య అనే రైతు ఎద్దు మేత మేసుకుంటూ వెళ్లి స్కూల్ ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కిందకు ఉండటంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు మృతిని తెలుసుకున్న రైతు కోర్సా పుల్లయ్య ఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించాడు. మృతి చెందిన ఎద్దు సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపాడు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి బాధిత రైతుకు వెంటనే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మరలా ఇటువంటి చర్యలు పునారావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## ఆరుగురు పేకాటరాయుళ్లని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**దమ్మపేట, మే 14(నినాదం న్యూస్):** మండల పరిధిలోని బాలరాజుగూడెం గ్రామ శివారు ఓ వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి అరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17500 రూపాయల నగదు, ఐదు ద్విచక్ర వాహనాలు, 6 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు, పేకాట జూదం వంటి మరే ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సరస్వతి పుష్కరాలకు
# విస్తృత ఏర్పాట్లు

**భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి**

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**



**మహాదేవపూర్ మే 14,( నినాదం న్యూస్ ):** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో నేటి నుండి 12 రోజులపాటు జరిగే సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాటు చేసినట్లు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలోని సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతీ మాత విగ్రహం,ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని వారిని దర్శించుకుంటారని అనంతరం త్రివేణి సంఘంలో మొట్టమొదటిసారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నది హారతిలో పాల్గొంటారని వివరించారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె చొరవతో చెరువులకు మహర్దశ

**కృతజ్ఞతలు తెలిపిన మొద్దులాగూడెం గ్రామ ప్రజలు**

**దమ్మపేట, మే 14(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని పెద్ద చెరువు, చింతలచెరువు మరమత్తులను ఇందిర చెరువు బాట కార్యక్రమంలో భాగంగా గత నెలలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ చూపి చెరువుల అలుగులు, పూడికతీత పనులకు శంకుస్థాపన చేసి త్వరితగతిన మరమ్మత్తులను పూర్తి చేసిన సందర్భంగా మొద్దులగూడెం గ్రామ ప్రజలు, ఆయా చెరువుల కింద సాగు చేసే రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామకమిటీ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చెరువుల కింద సాగు చేసే రైతులకు మరమ్మత్తుల చాలా ముఖ్యమని, దీని వలన నీటి వనరులను కాపాడటం, భూమి యొక్క సారవంతం పెంచడం నీటి ప్రవాహాన్ని నియంత్రించడం అలాగే పర్యావరణ సమతుల్యతను కాపాడటం వంటి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సరైన నిర్వహణ లేకపోతే అవి క్షీణించి పోతాయన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ చెరువు బాట కార్యక్రమం ద్వారా అలుగుల



పూడికతీత, గట్ల మరమ్మత్తులు, కోతకు గురైన వాటిని సరి చేయించడం సంతోషకరమని, నీటిని విడుదల చేయడానికి తూములు కాలువలు మరమ్మత్తులు చేయడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మరియు ఏకులు పోతమ్మ తల్లి గుడి చైర్మన్ దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్, గణప రాము, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ ముఖ ద్వార తోరణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, మే 14(నినాదం):** నర్సంపేట డివిజన్ ఖానాపూరం మండలం బుధరావుపేట గ్రామంలో భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారా తోరణం (ఆర్చ్) ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు.అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు,టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మాజీ



జెడ్పిటీసీ ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఎర్ర యాకుబ్ రెడ్డి, పాలాయి రవి,బైరి మురళి, వేముల పల్లి వెంకట్ నర్సయ్య, చెడిపాక ఉపేందర్, మహాలక్ష్మి వెంకట్ నర్సయ్య, తిలక్ గౌడ్,శీలం సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే
## కొనుగోలు చేయాలి...

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా డిమాండ్ చేశారు. ములుగు మండలం రాయినిగూడెం అంకన్న గూడెం సర్వాపూర్ గ్రామాల్లోని ఐకెపి సెంటర్లను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు.ధాన్యం సెంటర్లలో సుమారు గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని ఆరబోసి ప్రభుత్వ షరతులకు అనుగుణంగా తూర్పాల బోసి 20 రోజులుగా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం మూలంగా అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా సకాలంలో లారీలు రాక అకాల వర్షం వల్ల ధాన్యం తడిసి రైతులకు తీరని నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు రైతులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం ములుగు మండలం రాయనిగూడెం గ్రామంలో రహదారి పైన రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. సకాలంలో లారీలను పంపించి ధాన్యంను కొనుగోలు చేయాలని లేనిచో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు తవిటి నారాయణ. మంకిడి కృష్ణయ్య. గొంది సాంబయ్య. వాసం తిరుపతి. ఆగమైన పోతయ్య. సాంబయ్య. ఇక ఎల్లారి. రామారావు. లక్ష్మి సమ్మక్క. కొట్టం సమ్మయ్య. సంపత్. రవి. తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాల్లో హద్దులు మీరిన గుత్తేదారులు

**గోదావరి, సీతారామ ప్రాజెక్టుపై అక్రమ తవ్వకాలు**

**మణుగూరు మే 14 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో గోదావరి నది, సీతారామ ప్రాజెక్టు నిర్మాణాల పరిసర ప్రాంతాల్లో సైతం అక్రమంగా ఇసుక గుత్తేదారులు తరలిస్తున్నారు.ఎటువంటి అనుమతులు లేకపోయినా సాగునీటి ప్రాజెక్టు అవసరాల కోసం నిర్మించిన సీతారామ ప్రాజెక్టుపై అక్రమ మార్గాన్ని నిర్మించి అక్రమంగా ఇసుకను తోలుతున్నారు. అధికారులకు చీమకుట్టినంత కూడా స్పర్శ లేకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. గోదావరి నదిపై ఎక్కడో ఒక దగ్గర ప్రభుత్వ అనుమతులు తీసుకుని వచ్చి ఇష్టం వచ్చిన దగ్గర వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసుకొని బహిరంగంగానే ఇసుకను అక్రమంగా మార్గం నా తరలిస్తున్నారు. గోదావరి నదిలో యంత్రాలు వినియోగించకూడదని వాళ్ళకి ఇచ్చిన పర్మిషన్ లోని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, ఆదేశాలను కూడా విస్మరించి గోదావరి నది మధ్యలో జెసిబిలు సహాయంతో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. వారికి ఇచ్చిన ప్రభుత్వ అనుమతులలో గోదావరి నది నుండి ఒడ్డు పైభాగానికి ట్రాక్టర్లు ద్వారా మనుషులు చేత లోడ్ చేయించుకుని ఒడ్డు పైభాగానికి చేర్చుకొని అక్కడి నుంచి లారీలకు లోడ్ చేసుకోవాలని నిబంధనలను స్పష్టంగా ఉన్నాయి. కానీ ఆ నిబంధనలు ఇసుక గుత్తేదారులు ఎవరూ పాటించడం లేదు. ఎక్కడ దొరికితే అక్కడ ఇసుకను తొవ్వేయటం రహదారులు నిర్మించడం అడ్డొచ్చిన వారిపై దౌర్జన్యాలు చేయడం. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా గోదావరి నదిపై అక్రమ కోరీలు దందా కోట్ల రూపాయలు కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నట్లు పరిశీలికులు భావిస్తున్నారు. ప్రభుత్వానికి కట్టే చలానాలో






వేలు లక్షల్లో ఉంటే, ఇసుక దోపిడీలో వందల కోట్లు ప్రజల కళ్ళు ఎదురుగా దోచుకుని పోవడం చాలా గర్హించదగ్గ విషయమని ప్రజలు ముక్తకంఠంతో వాదిస్తున్నారు. ఇంత అన్యాయంగా దోచుకుని పోతున్న ఈ అధికారులు అంత ఏం చేస్తున్నట్లు అని ప్రజలు ముక్కుమీద వేలేసుకుంటున్నారు. స్థానికంగానే రెవెన్యూ, భూగర్భ శాఖ అధికారులు ఫారెస్ట్ అధికా రులు ఎవరూ వారిని అడ్డగించేవారు లేకపోవటంతో ఇష్టానుసారంగా ఇసుకదోపిడీ కొనసాగిస్తున్నారు. స్థానికంగా ఉండే ప్రజలు గిరిజన మహిళలు సైతం అడ్డుకొని పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గోదావరి నదిపై ఉండే ఇసుకను గిరిజన సొసైటీల ద్వారా మైదాన ప్రాంతాలకు తరలించి ఆ ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని ప్రభుత్వ లక్ష్యాలను తుంగలోకి తొక్కి ఇసుక బకాసురులు అక్రమార్గంలో లక్షల కోట్లు ఆర్జించుకుం టున్నారు. ఏ శాఖ అధికారులు కూడా వీళ్ళని నిరోధించకపోవడం వెనక రాజకీయ బలమైన నాయకుల హస్తం ఉన్నట్లు ప్రజలు అనుమానిస్తున్నారు. పలు రాజకీయ పార్టీలు గిరిజన సంఘాలు మీడియా సంస్థల సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ ఇసుకగుత్తేదారులు ఇష్టానుసారంగా అక్రమార్గంలో తరలించకపోతు న్నారు. మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అశ్వాపురం మండలంలో అమ్మగారి పెల్లి వద్ద గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ప్రాజెక్టును సైతం గుత్తేదారులు అక్రమార్గంలో ఇసుకనుతరలిస్తున్నారు. ప్రాజెక్టు పక్క భాగంలో అక్రమంగా రహదారులు నిర్మించి ఇసుకను సీతారామ ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రదేశాలు గుర్తించి గుత్తేదారులు తరలించకపోతున్నారు. ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకపోయినా వారిని నిలువరించే వారు లేకపో వడంతో ఇష్టానుసారంగా ఇసుకనుఅక్రమార్గంలో తరలిస్తున్నారు. ఇసుకను తరలించే వాహనాల్లో పరిమితికి మించి 30 నుంచి 40 టన్నులు లోడు వేసుకుని తరలిస్తూ ఉన్న సందర్భాల్లోరోడ్లు కూడా ధ్వంసం అయిపోతున్నాయి. అయినా ఎవరు ఆ లారీలను ఆపే ధైర్యం చేయటం లేదు. ట్రాన్స్పోర్ట్ అధికారులు కానీ ఫారెస్ట్ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ లాస్ట్ కి పోలీసులు సైతం ప్రేక్షక పాత్ర వహించడం వెనక ఎంత బలమైన నాయకులు ఉన్నారు ఇట్టే అర్థం అయిపోతుంది.

### పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో
## పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరెడ్డి


**నర్సంపేట, మే 14(నినాదం:)** నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బుధవారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చిట్యాల తిరుపతి రెడ్డి, వేముల సాంబయ్య గౌడ్, వైనాల అశోక్, కోడూరి రాయసాబ్, జిల్లా మునిందర్, పాలాయి రవి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

**గోవులు తరలింపులో వివాదాలు విడనాడండి**

**రాజకీయ పార్టీలతో శాంతి సమావేశం నిర్వహించిన డి.ఎస్.పి**






**మణుగూరు మే 14 (నినాదం న్యూస్):** రాబోవు బక్రీద్ పండుగను హిందూ ముస్లింలు ఐక్యతతో ప్రశాంతంగా జరుపుకోవాలని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో జరిగిన పలు రాజకీయ పార్టీల నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకునే హిందూ ముస్లింలు భాయ్ భాయ్ గా ఉండాల్సిన అవసరం ఉందని అదే మన భారత సంస్కృతికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా పల్లె ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు గోవులను తరలించే క్రమంలో అన్ని పార్టీలు ఐక్యంగా ఉంటూ వివాదాలు సృష్టించుకో కుండా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. గోవుల తరలింపు లో వివాదాస్పదమైన విషయంలో రాజకీయ పార్టీలు గాని యువ కులు గాని అడ్డుకొని వివాదాలు సృష్టించొద్దని ఆయన పిలుపునిచ్చారు. ఒకవేళ గోవులను అక్రమార్గంలో తరలిస్తూ ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించా లని డిఎస్పి స్పష్టం చేశారు. గోవులను తరలింపు విషయంలో యువతను రెచ్చగొట్టి వివాదాలకువెళ్లవద్దని ఇది చట్ట వ్యతిరేక మౌతుందని ఆయన అన్నారు. ముస్లింల పం డగ అయినా హిందు వులు పండుగ అయిన హిందూ ముస్లింలు సమన్వయంతో శాంతి యుతంగా పండుగలను సాంప్రదాయ భద్రంగా నిర్వహించు కోవాలని ఆయన సూచించారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. ముఖ్యంగా యువత సమన్వయంతో వ్యవహరించాలని యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలు పలు రాజకీయ పార్టీలు మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టబద్ధతలేని గోవులు తరలింపును మాత్రమే నిరోధిస్తామని, చట్టబద్ధంగా గోవులను తరలించే విధానాన్ని ఎవరు కూడా అడ్డుకోవద్దని ఆయన సూచించారు.

# ఉపాధి అవకాశాలతో మహిళలు అర్థికంగా ఎదగాలి

**ఎర్రుపాలెంలోని మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్‌ను సందర్శించి చాయ్ సేవించిన కలెక్టర్.**

**ఖమ్మం , మే14(నినాదం న్యూస్):** లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఆలోచన చేసి, యూనిట్లను లాభదాయకం చేయడానికి చర్చించుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం ఎర్రుపాలెం మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. స్త్రీ టీ నిర్వాహకురాలు డి. సునీతను కలెక్టర్ పలుకరిస్తూ, చాయ్ సెంటర్ మంచిగా నడుస్తుందా, వ్యాపారం అనుకూలంగా ఉందా అని అప్యాయంగా అడిగారు. ఎంపిడివో, మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదురుగా టీ స్టాల్ ఉంది గదా గిరాకి వస్తుందా అని ఆరాతీసారు.అమ్మ టీ పెట్టమ్మ అంటూ కలెక్టర్ చాయ్‌ని సేవించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించే అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటుతో ప్రారంభించిన వ్యాపార యూనిట్లను మహిళలు చాకచక్యంగా నడిపిస్తూ లాభాలు అర్జించాలని తెలిపారు. మహిళా శక్తి పథకం కుటుంబానికి ఆర్థిక ప్రగతిని ఇస్తుందని, మహిళలు స్వయంశక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వ్యాపారాలకు అవసరమైన సామాగ్రిని నాణ్యతతో ఉన్న



దగ్గర నుంచి కొనుగోలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ అనుగుణంగా వ్యాపారం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా అతివలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళా సమైక్య సభ్యులతో ఇందిరా మహిళా డెయిరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్దిదారుల ఎంపిక, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ తదితర స్వయం ఉపాధి అవకాశాలపై చర్చించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌తోపాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవస రమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికా రులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యా పారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని తెలిపారు. పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ జూలైలో ప్రారంభించాలని, ప్రతినెలా ఎన్ని పాడిపశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకొని సుమారు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పుడు రెండు పాడి పశువులు ఉన్న లబ్దిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌక ర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని, ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఎంపిడివో బి. సురేందర్ నాయక్, గ్రామ, మండల సమాఖ్య సభ్యులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదకరం

• ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**కోదాడ, మే 14 (నినాదం న్యూస్):** రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదకరమని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పవన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నిక ఏకగ్రీవం కాలే...

## అభిప్రాయ సేకరణ మాత్రమే తీసుకున్నాం

• టిడిపి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి

**కోదాడ, మే 14(నినాదం న్యూస్):** కోదాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక ఏకగ్రీవం కాలేదని కోదాడ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నాతాల రామిరెడ్డి బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. మంగళవారం టౌన్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికపై గ్రామ శాఖల యొక్క అభిప్రాయ సేకరణ తీసుకొని రాష్ట్ర పార్టీకి రిపోర్ట్ పంపించినట్లుగా తెలిపారు. కానీ బుధవారం కొన్ని పత్రికలలో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లుగా వార్తలు వచ్చాయని, ఎన్నికపై ఎటువంటి ప్రకటన చేయలేదని, పరిశీలకుడుగా నా అనుమతి లేకుండా విలేకరులు ఎన్నిక విషయాన్నీ ప్రచురించవద్దని విజ్ఞప్తి చేశారు.

## శివపార్వతుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

• మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ( అనంతగిరి), మే14 (నినాదం న్యూస్):** శివపార్వతుల దీవెనలతో కోదాడ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు . ప్రతిష్ట మహోత్సవం లో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఈ కార్యక్రమంలో మొగలాయికోట మాజీ సర్పంచ్ పోరల్ల ఉమా సత్యనారాయణ ,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోండ్రు వెంకటరత్నం, శింగారెడ్డి నారాయణరెడ్డి ,ఎస్ అప్పిరెడ్డి, అల్లెబోయిన శివ, నూకల శీను , మొగలాయికోట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**కోదాడ( మునగాల), మే 14 (నినాదం న్యూస్):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తనయుడు బీసీ యువ నేత బిసి విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ డాక్టర్ భవిష్య పెళ్లిరోజు సందర్భంగా బిసి విద్యార్థి సంఘ ఆధ్వర్యంలో మునగాల మండలం ముకుందాపురంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో బీసీ ఉద్యమ నేత పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అనాథలు వృద్ధులకు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం 40 సంవత్సరాలుగా పోరాటం చేసి పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ గురుకులాలు ఉద్యోగాల భర్తీ కోసమే ఎన్నో వేల పోరాటాలు చేశారని అలాంటి మహానుభావుడు ఉద్యమ వారసుడుగా డాక్టర్ ర్యాగ అరుణ్ తండ్రి ఉద్యమానికి బాసటగా ఎంతోమంది పేద విద్యార్థులు సంక్షేమం కోసం వారి విద్య కోసం కృషి చేశారని అన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోదాడ,మే 14(నినాదం న్యూస్):** కోదాడ టౌన్ అవుట్డోర్ సబ్ స్టేషన్ లోని 11 కె.వి టౌన్ 4 ఫీడర్ పరిధిలో ఉన్న విద్యుత్ సరఫరాలో గురువారం అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ భానోత్ నాయక్ తెలిపారు. పాత విద్యుత్ తీగలను తీసి కొత్త విద్యుత్ తీగలను మార్చిన్నట్లుగా, ఫీడర్ల కింద ఉన్న చెట్లను తొలగించినట్లుగా తెలిపారు. ఉదయం 07 గంటల నుండి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని, ఫీడర్ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ప్రజల సహకరించాలని కోరారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

• మండల ప్రజాసంఘాల బాధ్యుడు కుమ్మరి రాజు



**మహాదేవపూర్ మే 14, ( నినాదం న్యూస్):** ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మహాదేవపూర్ మండల ప్రజాసంఘాల బాధ్యుడు కుమ్మరి రాజు తెలిపారు. బుధవారం మండలంలోని ఎడపల్లిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతు ప్రకటించిందని సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చారని వివరించారు. సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

## నత్తనడకన సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు





**కీసర ప్రతినిధి, మే 14, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీలో నాగారం నుండి రాంపల్లి వెళ్లే దారిలో నత్తనడకన సాగుతున్న రోడ్డుపనులు ఆరు నెలల నుంచి జరుగుతున్నాయి కానీ రోడ్డు కాంట్రాక్టర్ వాళ్ళు నిర్లక్ష్యంతో వివరిస్తున్నారు చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన ఇద్దరు ముగ్గురు చనిపోవడం జరిగింది. ఆ రోడ్డులో కనీసం ఆర్ఎంపీ వాళ్లు కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ప్రమాదకరమైన రోడ్లకు బోడులు, స్టిక్కర్స్ సేఫ్టీ పెట్టాలి కానీ పెట్టడం లేదు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, పట్టించుకునే వారే కరువైనారు.

# అకాల వర్షం.. అపారనష్టం

• జిల్లావ్యాప్తంగా కురిసిన వడగళ్ల వాన
• కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

**ములుగు ప్రతినిధి ( నినాదం):** జిల్లా వ్యాప్తంగా బుధవారం కురిసిన అకాల భారీ వర్షాలకు అపార నష్ట జరిగింది. అకాల వర్షానికి కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసి ముద్దయిపోయింది. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో భారీ వర్షం కురిసింది. ఎటురునాగారం మండలం గోగువెల్లి సమీపంలోని జీడి వాగు వద్ద సుమారు 200 ఎకరాలలో పండిన వరి ధాన్యాన్ని ఆ గ్రామ రైతులు జీడివాగులో ఆరబోయేగా ఒకసారిగా వరద ముంచుకు రావడంతో వరి ధాన్యం వాగు వరదలో కొట్టుకపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అంతే కాకుండా జిల్లాలోని ములుగు మండలం పాలసాపల్లె వద్ద గల కొనుగోలు కేంద్రంలో వరద ముంచేత్తడంతో ఆరబోసిన వరి ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయింది. గోవిందరావుపేట మండలం సల్వాయి వద్ద భారీ వర్షం కురవడంతో రైతులు కల్లాల వద్ద అరబెట్టుకున్న వరి ధాన్యం తడిచిపోవడంతో పాటు వరి కుప్పల కింద నుండి వరద నీరు ప్రవహించి రైతులు తీవ్రంగా నష్టపోయారు.



జిల్లావ్యాప్తంగా అకాల వర్షం కురవడంతో వరి ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయితే తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.

బుధవారం ఎటురునాగారం మండలం గోగువెల్లి వద్ద గల జీడివాగులో కొట్టుకుపోయిన వరి ధాన్యం కుప్పలను ఆమె సందర్శించి రైతులను



పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అశోక్ సైతం గోగువెల్లి గ్రామ రైతులను పరామర్శించి వారిని ఓదార్చి ప్రభుత్వ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి అహ్మద్ భాషా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రైతులు అధైర్య పడద్దని మంత్రి సీతక్క రైతులకు భరోసా ఇచ్చారు.

## కలెక్టర్ గారూ..మాకు న్యాయం చేయండి

• గొల్లగూడెం పెసా గ్రామ సభను రాజుపేటలోనే నిర్వహించండి



**మంగపేట, మే 14 ( నినాదం న్యూస్ ) :** మంగపేట మండలంలోని గొల్లగూడెం ఇసుక ర్యాంపు కోసం నిర్వహించే పెసా గ్రామ సభను రాజపేట గ్రామ పంచాయతీలో నిర్వహించాలని రాజపేట గ్రామానికి చెందిన గిరిజన సొసైటీ సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు మండలంలోని రాజుపేటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన సొసైటీకి సంబందించిన పలువురు సభ్యులు మాట్లాడుతూ గొల్లగూడెం గ్రామం పూర్వం నుండి రాజపేట గ్రామపంచాయతీలోనే కొనసాగిందన్నారు. గతంలో గొల్లగూడెం గ్రామంలో నివసించే వారు ప్రస్తుతం రాజపేట గ్రామంలోని నివసిస్తున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు, రైతుబంధు చెక్కులు పంపిణీ కార్యక్రమం సందర్భంగా కూడా గొల్లగూడెం భూములకు సంబంధించిన రైతులకు రాజుపేటలోనే నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు, రైతుబంధు చెక్కులు పంపిణీ చేశారన్నారు. రెవెన్యూ అధికారులు నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కూడా గొల్లగూడానికి చెందిన రైతులు రాజపేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకే హాజరయ్యారని అన్నారు. గొల్లగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలో ఇసుక ర్యాంపు నిర్వహణ కోసం గతంలో సైటును పరిశీలించిన అప్పటి సర్వేయర్, తహశీల్దార్ సైతం లొకేషన్ మ్యాపులో గొల్లగూడెం ఇసుక ర్యాంపు రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నట్లు స్కెచ్ కూడా ఇచ్చారన్నారు. అయితే గొల్లగూడెం ఇసుక రీచ్ మీద కన్నేసిన రమణక్కపేటకు చెందిన కొంతమంది కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం గొల్లగూడెం రెవెన్యూ గ్రామాన్ని రమణక్కపేట గ్రామపంచాయతీలో ఉన్నట్లు చూపించాలని స్థానిక అధికారుల మీద ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. ఇసుక ర్యాంపు గుర్తించడం కోసం నిర్వహించే పెసా గ్రామసభ కాబట్టి గ్రామ పంచాయతీ పరిధి కాకుండా పెసా గ్రామ పంచాయతీలు, వాటి ఆమ్లెట్ గ్రామాలు, వాటి పరిధిని పరిశీలించి గొల్లగూడెం పెసా గ్రామసభ రాజుపేటలో నిర్వహించాలని వారు కోరారు. రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు చేస్తున్న ఈ కుట్రల వలన రాజుపేట పెసా గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం ఇసుక ర్యాంప్ కోసం నిర్వహించే పెసా గ్రామ సభ రమణక్కపేటలో నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తూ మా పొట్టలు కొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గొల్లగూడెం ఇసుక ర్యాంపుకు సంబంధించిణ పెసా గ్రామ సభను రాజుపేట గ్రామ పంచాయతీలోనే నిర్వహించాలని మంగపేట మండల పరిషత్ కార్యాలయం, మంగపేట తహశీల్ కార్యాలయం, ఏటునాగారం ఐటీడీఏ కార్యాలయం , జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైతం ఇప్పటికే వినతి పత్రాలు కూడా అందజేశామని వారు తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గొల్లగూడెం గ్రామ పంచాయతీకి సంబంధించిన పూర్వాపరాలు పరిశీలించి సహృదయంతో మాకు న్యాయం చేయగలరని రాజపేట గ్రామానికి చెందిన గిరిజన సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

## రైతులంతా అగచాట్లు పడుతుంటే... అందాల పోటీలపై సర్కార్ శ్రద్ధ చూపడం సిగ్గుచేటు

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 14(నినాదం న్యూస్):** రాష్ట్రంలో రైతులంతా ఆగచాట్లకు గురైతుంటే రాష్ట్ర సర్కార్ అందాల పోటీలపై శ్రద్ధ పట్టడం చాలా బాధపడే విషయమని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోలు విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై బుధవారం ఆయన ఘాటుగా స్పందించారు. రైతులకు సర్కార్ ఇచ్చిన అనేక హామీల మాట నిలబెట్టుకోవడంలో విఫలం అయినా కష్టపడి రైతులు పంట సాగు చేశారని చెప్పారు. చివరకు కొనే దగ్గర రైతంగాం అనేక రకాల అవస్థలకు గురవుతున్నారని చెప్పారు. కొనుగోలు విషయంలో ప్రతిరోజు రైతులు ధర్నా చేస్తున్నారు..రోడ్లపైకి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు చేస్తున్న ధర్నాలు కావని, స్వచ్ఛందంగా రైతులు రోడ్ల మీదకు వచ్చి చేస్తున్నారని ఆయన చెప్పారు. పండించిన పంటకొంటాం అన్న సర్కార్ ఎందుకు కొనట్లేదని రైతులు ప్రశ్నిస్తున్నారని, కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు ఎందుకు కాయల్సి వస్తుందని ప్రశ్నించారు. ధాన్యం కాంట వేయడానికి..వేసిన దానిని మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి సమయం ఎందుకు పడుతుందని, పది హేను నుండి ఇరవై రోజులు ప్రాసెస్ కంప్లీట్ కావడానికి సమయం పడుతుందని చెప్పారు. తీవ్రమైన ఎండలు ఉన్నాయి..ఎందుకు సర్కార్ ఇంత వైఫల్యం చెందుతుంది.. ఏం జరుగుతుంది అసలు?? కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించడంలో ట్రాన్స్పోర్ట్ చాలా కీలకమన్నారు. బీఆర్ఎస్ హాయంలో ట్రాన్స్ పోర్ట్ టెండర్ లు పారదర్శకంగా నిర్వహించామని, వాళ్ళు వాహనాలు సకాలంలో పంపించకపోతే టెండర్ రద్దు చేసేవాళ్ళం..ట్రాన్స్పోర్ట్ టెండర్ లు వారికి అర్హత లేకున్నా.. వాహనాలు లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అందుకే ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ కుప్పకూలిందని, గన్ని బ్యాగ్ ల సరఫరా సరిగా లేదు..కొత్తవి ఇవ్వట్లేదని, కింద మీద పడి మిల్లులకు ధాన్యం వెళితే తరుగు తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు చెప్పి మరీ తరుగు తీస్తున్నారని, వారి మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదని, ప్రత్యక్షంగా దోపిడీ జరుగుతుందని చెప్పారు. వడగళ్ళ వాన పడి పంట నష్టపోతే పరిహారం లేదు..అకాల వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోతుంది..దీనికి బాధ్యత ఎవరు వహించాలి..సర్కార్ కి చీమ కుట్టినట్లు అయినా ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. రైతులు ఇన్ని రకాల ఇబ్బందులు పడుతుంటే మీరు అందాల పోటీల్లో నిమగ్నం అయి వుంటారా? మంత్రులు రైతుల ఇబ్బందుల పైన ఒక్కనాడు సమీక్షించి సాంత్వాన కల్పించిన దాఖలాలు లేవని, హెలికాప్టర్ లో తిరుగుతున్న మంత్రులు..రైతుల దగ్గరికి కార్ల ల్లో కూడ వెళ్లట్లేదని అన్నారు. రైతులు ఇబ్బందులు కన్పించడం లేదా? ఇదేక్కడి దుర్మార్గం.. ఇదెక్కడి అన్యాయం..రైతులు గగ్గోలు పెడుతున్నారని, కాంగ్రెస్ కి ఓటు వేసి పాపం చేశామని, రైతులు చెంపలు వేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. కొందరు ప్రభుత్వాన్ని మాట్లాడకూడని దుర్భాషలాడుతున్నారు, తక్షణమే తడిసిన, కొట్టుకుపోయిన ధాన్యంకు రైతంగానికి పరిహారం కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నత్తనడకన పశు వైద్యశాల భవన నిర్మాణం

• మూడున్నర ఏండ్లైన పూర్తికాని పనులు
• వసతులు లేకున్నా పాత భవనంలోనే నిర్వహణ



**వనపర్తి ప్రతినిధి, మే 14(నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో ప్రాంతీయ పశు వైద్యశాల భవనం నిర్మాణం పనులు నతనడకన కొనసాగుతున్నాయి. ఈ పశు వైద్యశాల భవనం నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రూ.30.50 లక్షలు మంజూరు చేయించారు. ప్రాంతీయ పశు వైద్యశాల భవనానికి 21-9-2021 న రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చే శంకుస్థాపన చేయించారు. ప్రస్తుతం ఉన్న పశు వైద్యశాల భవనం పాతది కావడం, సరిపడా వసతులు లేకపోవడంతో ప్రాంతీయ పశు వైద్యశాల నూతన భవనానికి శ్రీకారం చుట్టారు. మూడున్నర సంవత్సరాలు అవుతున్న పనులు మాత్రం వేగంగా జరగడం లేదని విమర్శలు ఉన్నాయి. నిత్యం పశు వైద్యాధికారులు పాత భవనంలో నిర్వహణ కొనసాగిస్తూ పశువులకు, గొర్రెలకు వైద్య సేవలు అందిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. కొత్త భవనం పూర్తయితే అందులో అన్ని వసతులు ఉంటాయని, ఇబ్బందులు తప్పుతాయని పశు వైద్యాధికారులు భావిస్తున్నారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరై పనులు ప్రారంభమైన కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన భవనం నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు, పశు వైద్యాధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న వనపర్తిలో పశువైద్యశాల చిన్నగా ఉన్న సర్దుకుపోయారు. కానీ వనపర్తి జిల్లా కేంద్రం కావడంతో పశు వైద్యశాల పరిధి పెరగడం, పశు సంపద పెరగడం, వైద్యాధికారులు సంఖ్య పెరగడంతో అందుకు తగ్గ వసతులు పెరగాలి. అందుకోసమే ప్రాంతీయ పశు వైద్యశాల నూతన భవనం నిర్మాణం పనులు చేపట్టారు.



**బిల్లులు రాకపోవడమే కారణం...**

పశు వైద్యశాల పనులు వేగంగా జరగకపోవడానికి కారణం కాంట్రాక్టర్ కు బిల్లులు రాకపోవడమేనని తెలిసింది. అందుకోసమే పనులు వేగంగా చేయలేదని సమాచారం. ఏది ఏమైనా భవనం నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి పశు వైద్యశాలను వినియోగంలోకి తీసుకురావాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర



**నూతనకల్ మే 14 నినాదం న్యూస్:** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి వరమని మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 51 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఆడపిల్లల్నికన్న తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

**కార్యకర్తల కష్టాన్ని గుర్తిస్తాం..**

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని టిపిసిసి పరిశీలకుడు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. బుధవారం నూతనకల్ లో ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. మండల శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు పదువుల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో 2017 సంవత్సరం కన్నా ముందున్న వారు ఎన్నికల్లో గెలుపు కోసం పోరాడినవారు హర్హులు అవుతారని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జయసుధ అనురాధ, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,మధు, అశోక్, జయకర్, సజ్జన్, వీరన్న, అంజన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**మంగపేట, మే 14 ( నినాదం న్యూస్ ) :** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు నాలుగు వేల మందికి మహా అన్న ప్రసాద వితరణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ములుగు జిల్లా అర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి పాలడుగుల చంద్రశేఖర్, మండల అధ్యక్షులు సిద్దంశెట్టి కనకరావు, మండల కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్, నేరేళ్ల శ్రీనివాస్, బచ్చు రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్‌గా నర్సింగరావు



**మల్హార్, మే 14 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర పెద్దతుండ్ల గ్రామ పంచాయతీలోని గాదంపల్లి బండారి నర్సింగరావు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ కమిటీ డైరెక్టర్ గా నియమించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అలాగే శీను బాబు. మరియు కాంగ్రెస్ పార్టీ పాక్ చైర్మన్ ఇప్ప మొండయ్య . మరియు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అలాగే పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకి గుర్తింపు వస్తది అని నిలువెత్తు సాక్ష్యం నా పదవవే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దుద్దిళ్ళ కుటుంబం అంటెనే బడుగు బలహీన వర్గాల వారికి గుర్తించి ముందుకు తీసుకువెళ్లే కుటుంబము గా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అలాగే కాంగ్రెస్ నేతలు నాకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

# అక్రమ క్రషర్ల అనుమతులు రద్దు చేయాలి

- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

**జిన్నారం/పటాన్‌చెరు, మే 14 (నినాదం న్యూస్):** మాదారం, మంత్రి కుంట గ్రామాల శివారుల్లో వెలసిన క్రషర్ల వల్లా తమ ఇరు గ్రామాలు కనుమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయని జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం క్రషర్ల ప్రాంతంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాదారం గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న క్రషర్ల వల్లా తమ గ్రామ చెరువు, కుంటలు పూర్తిగా కలుషితమయ్యాయని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఇక్కడ నిర్వహిస్తున్న క్రషర్ల యాజమాన్యాలు సమయపాలన లేకుండా భారీ పేలుళ్లకు పాల్పడడం వల్లా గ్రామంలోని ఇండ్లకు బీటలు వారి ఎప్పుడు కూలిపోతాయో అన్న ఆందోళనతో గ్రామస్తులు క్షణం ఒక యుగంగా బతుకుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా గ్రామానికి అతి సమీపంలో ఏర్పాటు చేస్తున్నా ఏఏఏ క్రషర్ వల్లా తమ గ్రామానికి పెనుముప్పు పొంచి ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో గత నాలుగు వారాలుగా





ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ క్రషర్ పై మైనింగ్, కాలుష్య నియంత్రణ అధికారులకు ఫిర్యాదులు చేస్తే ఈ ఈ క్రషర్లకు గతంలో అంటే 2023 సంవత్సరంలోనే అన్ని అనుమతులు ఇచ్చామని సమాధానం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంతకు గ్రామాలు ముఖ్యమా మైనింగ్ సంస్థలు ముఖ్యమా అని ఆయన ప్రశ్నించారు. కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు కాలుష్యాన్ని నియంత్రిస్తున్నారా, లేక కాలుష్యాన్ని వెదజల్లేవారిని ప్రోత్సహిస్తున్నారా అంటూ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ వ్యవహారంపై జిల్లా మంత్రితో పాటు ముఖ్యమంత్రి ని సైతం కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ చలామణి అవుతున్న క్రషర్లు నూతనంగా ఏర్పాటు అవుతున్న ఏఏఏ క్రషర్ పై సంబంధిత శాఖ అధికారులు పూర్తి విచారణ జరిపి వాటి అనుమతులు రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ వార్డు సభ్యుడు రాజేందర్ సింగ్, కుమార్ , లింగం, దుర్గా సింగ్, ఎల్లయ్య, దేవేందర్, గణేష్, వెంకటేష్ గౌడ్, రవి, రాజు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన కొలను హనుమంతరెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ కృషి కాలనీ వాసులు అంజి రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని ఆశీస్సులు అందజేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి కుమారుడు గీతాంష్ పుట్టిన రోజు సందర్బంగా చిన్నారుని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్స గౌడ్, సత్యనారాయణ రెడ్డి, రాజు చారి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ లోని చెరుకుపల్లి కాలనీ వాసులు శ్రీనివాస్ గుప్తా కుమార్తె వివాహంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జాకీర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, మాధవ్ రెడ్డి, లక్ష్మణ్ చారి మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ మాజీ కౌన్సిలర్ అనంతస్వామి సోదరుని కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి కుమురుని వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, హన్మంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు సంఘటితంగా పోరాడుదాం

- ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ, అనురాధ



**జవహర్‌నగర్, మే 14 (నినాదం న్యూస్):** పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు లేవని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు సంఘటితంగా పోరాడదామని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ అనురాధ పిలుపునిచ్చారు. కార్మిక వర్గంపై దాడికి పూనుకుంటున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కాలని చూస్తుందని కార్మికుల పనిగంటలు పెంచి కట్టు బానిసలుగా చేయాలని చూస్తున్న ప్రభుత్వంపై కార్మిక లోకం ఏకమై పోరాడాలని అన్నారు. అనంతరం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ బాబు, ఉపాధ్యక్షుడు యాదయ్య, మున్సిపల్ నాయకులు రాములు, జయసుధ, ఉపేందర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## పేద ప్రజల ఆరోగ్యభద్రతకు సీఎం సహాయనిధి తోడ్పాటు



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి డి. వశిష్ట (15) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చిన్నారి అనారోగ్య సమస్యపై చలించి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.10 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. బుధవారం ఎల్ఓసి చెక్కును చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ఆత్మబంధువు మా నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, అనిల్ కుమార్, విజయ్ కుమార్, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మందిరాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల విరాళం
- మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మహేందర్ రెడ్డి



**జవహర్ నగర్ మే 14 ( నినాదం న్యూస్):** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని దేవాలయ నిర్మాణానికి తోడ్పడడం ఆనందంగా ఉందని మేడ్చల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చామకూర మహేందర్ రెడ్డి తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరి ప్రసాద్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న ఆలయానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చామకూర మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో రూ. 5 లక్షల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాలకు పునర్జీవం పోసిందని దీప ధూప నైవేద్యం తీసుకువచ్చిందని అన్నారు. ఆలయాలే సమాజానికి పట్టుకొమ్మలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర, మనోహర్ సాగర్, లింగోజి, శంషుద్దీన్, మంగమ్మ, హంసమ్మ, రాజు ,శ్రీదేవి పాల్గొన్నారు.

## ఉప్పల్ దీర్ఘకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ముఖ్యమంత్రి చొరవతో కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు
- నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, మే14,(నినాదం న్యూస్):** ఉప్పల్ కు గతంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. స్థానిక ప్రజల కష్టాలు తీరలేదు. నియోజకవర్గానికి నిధులు తేలేదు.. అభివృద్ధి పనులను చేపట్టలేదు. నాడు మల్కాజిగిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ లో అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు సైతం చకచకా అనుమతులు రావడంతో పాటు వేగంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఉప్పల్ అభివృద్ధి కోసం 10కోట్ల ప్రత్యేక ఫండ్ ఇవ్వడంతో పాటు జంక్షన్ల అభివృద్ధికి సీఎం నిధులు కేటాయించారు. ఉప్పల్ లో రూ. 27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు 4కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. డివిజన్ లో చాలా కాలంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందిపడుతున్న ఆనంద్ నగర్ కాలనీ, పద్మావతి కాలనీ, సెవన్ హిల్స్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ వాసుల ఇబ్బందులకు రూ. 4 కోట్ల నిధులతో చేపట్టే పనులతో శాశ్వత పరిష్కారం లభించనుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. మంగళవారం ఈ పనులను నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తమ కాలనీలో ఎంతో కాలంగా ఎవరికీ పట్టని సమస్యగా ఉన్న డ్రైనేజీ ఇబ్బందిని తీరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కాలనీల వాసులు ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సత్యనారాయణ గారు,ఏఎం హెచ్ ఓ రంజిత్ , మోదుగు మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి (పద్మావతి కాలనీ అధ్యక్షులు ) బకారం లక్ష్మణ్, సెవెన్ హిల్స్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహ చారి,అంజి రెడ్డి, బాను ప్రకాష్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , శ్రీనివాస్ , ఎల్లయ్య సత్తయ్య ,తుమ్మల దేవేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ , సాంబశివుడు, బోడిగా మల్లేష్ గౌడ్,మురళి అంజయ్య , విజయేందర్ రెడ్డి , కొండల్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, నర్సింహ రెడ్డి, రాములు, నారాయణ పాల్గొన్నారు.

## సిబిఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత







**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ లోని టి వి ఆర్, సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ సి బి ఎస్ ఈ పదో తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 15 నుండి మార్చ్ 3 వరకు జరిగిన సి బి ఎస్ ఈ పదవ తరగతి పరీక్షల ఫలితాలలో టివిఆర్ అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి పటిష్ట ప్రణాళికలతో టీవీఆర్ సత్యవాణి హై స్కూల్ 100% ఫలితాలను సాధించారని మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి తెలియజేశారు. 64 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. 5 సబ్జెక్టులకు (500) మొత్తం 500 గాను శౌర్య తివారి అనే విద్యార్థి 468/500 సాధించి విజేతగా నిలిచాడు. పి త్రిశాంక్ రెడ్డి 466/500, ఎమ్ గౌతమ్ కుమార్ రెడ్డి 462/500, శ్యామ్ నక్రాణి 451/500 , కే మేఘన 440/500, పి నిదీషా 431/500, బి నందిత 424/500,ఎస్ సామ్యూల్ 415/500, సైదు భాను శ్రీ 411/500, ఎల్ అఖిల్ 410/500, టి తనుషా శ్రీ 408/500, పి విటల్ గౌడ్ 407/500, మయాంక్ కుమార్ 407/500 మొత్తం 13 మంది 400 పైగా విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మరొకసారి టి వి ఆర్ సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ కీర్తిని చాటారు. ఈ సందర్భంగా టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ టి కోటి రెడ్డి మాట్లాడుతూ "పట్టుదల తో , దృడ సంకల్పంతో, ప్రణాళికా బద్ధంగా చదివితే అద్భుతాలు సృష్టించ వచ్చని తెలిపారు. సమయం చాలా విలువైనది కనుక కాలయాపన కు ఎక్కడ చోటు లేకుండా క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు చేరి మీ జీవితానికి బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని ఆయన సూచించారు. నేటి నుండి 5 సంవత్సరాలు ఇంటర్ డిగ్రీ/ఇంజనీరింగ్ వరకు కష్టపడి ప్రణాళికాబద్ధంగా చదివితే మీకు ఇష్టమైన, మీరు కోరుకున్న బంగారు భవిష్యత్తు మీ కళ్ళ ముందు ఉంటుందని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందిస్తూ సహకరించిన తల్లిదండ్రులకు టీ కోటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సుబ్రహ్మణ్యస్వామికి పురాణాలపరంగా ఎంతో ప్రాముఖ్యత

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శివుని కుమారునిగా పూజలందుకునే సుబ్రహ్మణ్యస్వామికి పురాణాల పరంగా ఎంతో ప్రాముఖ్యత ఉందని, తండ్రికే జ్ఞానబోధ చేసిన కుమారునిగా సుబ్రమణ్యస్వామి అన్ని దైవాలతో తనకున్న ప్రత్యేకతను చాటుకున్నాడని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడలో గల అలుమేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి వార్ల దేవస్థాన సముదాయములో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి చతుర్ధ (4వ) వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రమణ్యేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్ల కృష్ణ, నర్సింహ యాదవ్, ఉట్ల దశరథ్, రాధ కృష్ణ యాదవ్, మాధవి, రమేష్, మణిరత్నం, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతికి ఔషధకృత ద్రవ్యాలతో విశేషపూజలు



**అల్వాల్, మే14 (నినాదం న్యూస్):** కానాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలిసిన శ్రీలక్ష్మి గణపతి దేవస్థానం కనజిగూడలో బుధవారం స్వామివారికి సుప్రభాత సేవ 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకము మోదకములు మల్లె తామర పుష్పాలతో లక్ష్మీ గణపతి మూలమంత్రము శ్రీ మహాలక్ష్మి హెూమము నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అరుదైన అత్యంత విశిష్టమైన పచ్చ ఎమరాల్డ్ తో మరిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆయన ప్రత్యేక పూజలు అందుకున్నట్లు ఏం తెలియపరిచారు ఈ దేవాలయము ను దర్శనం చేసుకున్న వారికి సకల పాప వినాశనము మహా మంగళప్రదం జరుగుతుందని తెలియపరిచారు. ఆలయ అభివృద్ధికి భూసేకరణ జరుగుతుందని భూదానం ఎవరైతే చేస్తారో ఆ వ్యక్తి వంశము పుణ్యప్రదం అవుతుందని భూదానం చేసే దాతలకు ధన ధాన్యాదులు లక్ష్మీ కటాక్షం ప్రాప్తిస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆరంజ్యోతి సిద్దు భక్తులు పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యలను పరిష్కరించండి

- కమిషనర్‌కు వినపత్రం అందజేత



**జవహర్ నగర్ మే 14 ( నినాదం న్యూస్ ):** కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలోని డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ ప్రగతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మున్సిపల్ కమిషనర్ వసంతకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిహెచ్.బాల నరసింహ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్ అవుట్ లెట్ సమస్య, రోడ్లు పూర్తిస్థాయిలో డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిసి రోడ్లు కూడా పూర్తిస్థాయిలో లేవని కరెంటు స్తంభాలు సరిగా లేక కరెంటు స్తంభాలకు వీధి లైట్స్ లేక గతంలో అనేక ఇబ్బందుల ఎదుర్కొన్నామని మమ్ములను పట్టించుకునే నాథుడు లేడని ఇప్పటికైనా కాలనీలోని అన్ని సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సిహెచ్ .బాల నరసింహ,ఏ. ప్రకాష్, కే .శ్రీనివాస్, ఎన్ .కుమార్ స్వామి, బి .లక్ష్మిబాయి,సిహెచ్ యాదయ్య, కె. గణేష్ ,వి శివప్రసాద్, ఎమ్.జోజి కుమార్, కే వెంకటేష్, టి. శ్రీనివాస్, వీరభద్ర రావు,యు. పుణ్యవతి పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాలకు జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సు సౌకర్యం

- డిపో మేనేజర్ ఆంజనేయులు



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి కాలేశ్వరం లోని సరస్వతి పుష్కరాలకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే ఈ పుష్కరాలలో భాగంగా మే 15వ తేదీ గురువారం నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సరస్వతీ పుష్కరాలకు జీడిమెట్ల ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో డీలక్స్ బస్సులను నడుపుటకు ఏర్పాటు చేసినట్లు మేనేజర్ పేర్కొన్నారు. ఈ బస్సులు గండి మైసమ్మ, అపురూపకాలని, జగద్గిరిగుట్ట ప్రాంతాల నుండి ప్రారంభమవుతాయన్నారు. సరస్వతీ పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులలో పెద్దవారికి రూపాయలు 800, చిన్న పిల్లలకు రూ 420 చొప్పున టికెట్ ధర నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.ఆయా ప్రాంతంలోని ఒక్కో కాలనీ నుండి 35 నుండి 40 మంది ప్రయాణికులు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లయితే లేదా 10 నుండి 20 గ్రూపులు బస్ సౌకర్యం కోసం చూసినచో వారి వద్దకే జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు పంపిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వారి ప్రాంతానికి పైన సూచించిన విధంగా ప్రయాణికులు ఉన్నట్లయితే సెల్ నెంబర్ 995922 6150 డిపో మేనేజర్కు గాని లేదా 738281 7481 సూపర్వైజర్ సెల్ నెంబర్కు గాని ఫోన్ చేసినట్లయితే ప్రత్యేక బస్సులను వారు ఉన్నచోటికి పంపిస్తామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ వివరించారు. సరస్వతీ పుష్కరాల కోసం ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ బస్సు సదుపాయంను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రయాణికులకు సూచించారు.

## సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రాక్షల్కర్ స్వప్న రూ. 15000/-,తమ్మాలి నర్సింహా రూ. 60,000/-, మహేష్ గౌడ్ రూ. 60,000/-ల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేద వారికి వరంగా మారిందాన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమనికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధికి కృషి చేస్తా..

- కార్పొరేటర్ స్వర్ణరాజ్



**కాప్రా మే 14 (నినాదం న్యూస్):** కాప్రా డివిజన్ లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పలు అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతామని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు సైనిక్ పురి హైటెన్షన్ లెన్ డిమార్ట్ నుండి కాప్రా చెరువు వరకు రూ. 68 లక్షలతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ – సైనిక్ పురి హైటెన్షన్ రోడ్ లో వర్షపు నీరు నిలుచే సమస్య తో దశాబ్దాలుగా అవస్థలు పడుతున్న పరిసర కాలనీల ప్రజలు, వాహన దారులకు స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణ పనులతో అవస్థలు తీరనున్నాయని తెలిపారు. రూ. 68లక్షల వ్యయంతో ఈ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కాప్రా డివిజన్ అభివృద్ధికై ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా లభిస్తుండడం తో అభివృద్ధి పనులు వేగవంతగా చేపడుతున్నామని తెలిపారు. అనంతరం గెలీలియో నగర్ లో గల ఫుట్ బాల్ గ్రౌండ్ లో క్రీడాకారులకు అదనపు గదులు నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. క్రీడలు యువత మానసిక స్థైర్యాన్ని, శారీరక దృఢత్వానికి దోహద పడతాయని, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, యువత చెడుదారి పట్టకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశప్రతిష్ఠను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ , అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్ సిబ్బంది, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక బలోపేతం

- ప్రభుత్వ శిక్షణలు, పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 14(నినాదం న్యూస్) :** ప్రభుత్వం అందజేస్తున్న శిక్షణలు, పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో గత నెల 12 నుండి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళా సాధికారథ లక్ష్యంగా, వారు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో విభిన్నంగా ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చని, తద్వారా రోజు వారి ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. జీవన ప్రమాణానికి, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం అవసరమైన ఈ రోజుల్లో స్వయం ఉపాధి మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ఇదివరకే కరీంనగర్లో ఎన్నో సంవత్సరాలుగా ఆటో డ్రైవింగ్ వృత్తిలో రాణిస్తున్న పలువురు మహిళా ఆటో డ్రైవర్లు ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటు న్నారని తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత మహిళలు ఆటోలు కొనుగోలు చేసేందుకు రుణ సదుపాయం కల్పించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బృందాలకు ఎలక్ట్రికల్ ఆటో రంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ గా మహిళలు రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని, డ్రైవింగ్ రంగంలోకి మరింత మంది మహిళలను ఆకర్షించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవింగ్ రంగంలో రాణిస్తున్న మహిళలు వారి అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లు ఆటో నడుపుతుండగా జిల్లా కలెక్టర్ ప్రయాణించారు. మహిళా ఆటో డ్రైవర్ల శిక్షణకు సహకరించిన బజాజ్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, రాజ కిషన్ రెడ్డి, బజాజ్ కంపెనీ మేనేజర్లు అనిల్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

## జిల్లా జైలును సందర్శించిన మహిళా కమిషన్ మెంబర్



**కరీంనగర్, మే 14(నినాదం న్యూస్) :** శక్తి సదన్, సఖి, కారాగారాలను సందర్శించాలన్న జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ లోని జిల్లా కారాగారాన్ని, సఖి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు బుధవారం సందర్శించారు. జిల్లా జైలులో మహిళా ఖైదీలతో మాట్లాడి వారికి ఏర్పాటు చేసిన సదుపాయాలు, అందిస్తున్న ఆహారం, వైద్య సేవలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీల ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన అగర్బత్తుల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, కోఆర్డినేటర్ శ్రీలత ఉన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యాధికారిని కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మే 14(నినాదం న్యూస్) :** ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన వి.గంగాధర్ ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగంలో విశిష్ట అనుభవం కలిగిన విద్యావేత్త, విద్యా రంగానికి ప్రశంసనీయమైన సేవలను అందించిన ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బోర్డ్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే పలు కార్యక్రమాలకు చేయూతనిస్తామని, బోర్డు నియమ నిబంధనలను చక్కగా అమలుపరచి కరీంనగర్ జిల్లా ఖ్యాతిని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట పలు శాఖల ప్రిన్సిపాల్స్, సిబ్బంది ఉన్నారు.

## అందాల పోటీలు కాదు.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మే 14( నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలను ప్రారంభించడం మానుకొని రైతుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో అకాల వర్షం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. రైతులు పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వడం పక్కన పెడితే కనీసం కొనుగోలు చేసే దుస్థితి కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చిన పరవాలేదని కెసిఆర్ ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసి రైతన్నలు ఏడుస్తున్నారని అన్నారు..కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలతో తెలిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు...

## మద్యం సేవించి వాహనం నడపకండి కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయకండి



**కోరుట్ల మే 14 ( నినాదం న్యూస్) :** మద్యం సేవించి వాహనం నడిపి మీ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయకూడదని కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ నేతృత్వంలో పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రజలకు మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే అనర్థాలను అవగాహన కల్పించామని వారు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కోరుట్ల పోలీస్ సిబ్బంది. హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ రాజేశ్వర్, సంజీవ్ నాయక్ విజయ్, రాజు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



**జమ్మికుంట, మే 14 (నినాదం న్యూస్) :** వీణవంక మండల కేంద్రా నికి చెందిన రేపాల ప్రశాంత్ (27) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వీణవంక ప్రొహిబిషన్ ఎస్సై సాయి కృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రేపాల ప్రశాంత్ ఒక ప్రైవేటు కారు డ్రైవర్ గా పని చేస్తూ జీవిస్తున్నాడని హార్ధిక ఇబ్బందులతో మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం

- ఈటెల రాజేందర్ ను విమర్శిస్తే సహించేది లేదు



**జమ్మికుంట, మే 14 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ఉద్యమకారుడు ఈటెల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ల దిష్టిబొమ్మ బుధవారం హుజురాబాద్ బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వారి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ బిడ్డ ఈటెల రాజేందర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల కొరకు కొట్లాడే ఈటల రాజేందర్ లాంటి నాయకుని పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు మాటలు జాగ్రత్తగా మాట్లాడకపోతే తాట తీస్తాం అని హెచ్చరించారు. బహిరంగంగా ఈటల రాజేందర్ కి జగ్గారెడ్డి మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలు ,రాస్తారోకోలు చేస్తామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు నల్ల సుమన్, రావుల వేణు, పోతుల సంజీవ్ ముచ్చ సమిరెడ్డి ,కాశిరెడ్డి మహేందర్ రెడ్డి ,మండల సాయిబాబా , కొలిపాక శ్రీనివాస్, గుద్దేలుగుల సమ్మన్న, గంట సంపత్, వోడ్నాల విజయ్ , యాల్ల సంజీవరెడ్డి ,మునిగంటి నాగరాజు , బొరగల సారయ్య అంకతి వాసు ,వేముల హృతిక్ గౌడ్ , బొరగాల అజయ్ ,గూడూరు కొండాల్ రెడ్డి , యాళ్ళ రాజిరెడ్డి, రేపాక రాజు ,భాస్కర్ యాదవ్ ,రాజేష్ కన్నా కొడిమ్యాల పవన్ ,మొలుగూరి రాజు, అఖిల్ ,తోకల లాలు ప్రసాద్, ఎండి బాబర్ ,తాడిపత్రి శ్రావణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, మే 14(నినాదం న్యూస్) :** జిల్లాలో ఇదివరకే మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికా రులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం గృహ నిర్మాణ సంస్థ అధికారులతో, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొదటి దఫా మంజూరైన 2027 ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. ఈ వారాంతంలోగా అన్ని ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజుల్లోగా మంజూరైన అన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాలని అన్నారు. హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ, మునిసిపల్ అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. లబ్ధిదారులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను ఈనెల 25 లోగా పూర్తి చేయా లన్నారు. మొదటి విడత చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఆర్డిఓ వేణు మాధవ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## రైలు కిందపడి కూలి మృతి



**జమ్మికుంట, మే 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం లోని బిజిగిరి షరీఫ్ సైదాబాద్ గ్రామాల మధ్య సంఘమిత్ర ఎక్స్ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సొన్భద్ర జిల్లా పిపరి గ్రామానికి చెందిన రామశంకర్ వయస్సు( 45 ) అనే కూలి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాలప్రకారం పనిచే యడానికి చెన్నై కి వెళ్లేందుకు మీర్జాపూర్ రైల్వే స్టేషన్ లో సంఘ మిత్ర ఎక్స్ప్రెస్ ట్రైన్ ఎక్కి గ్రామస్తులు అయిన మోహన్, విజయ కుమార్ ల తో కలిసి ప్రయాణం చేస్తున్నాడు . మార్గమ ధ్యలో బిజిగిరి షరీఫ్ - జమ్మికుంట రైల్వేస్టేషన్ ల మధ్య సైదాబా ద్ గ్రామానికి సమీపంలో ట్రైన్ ప్రమాదావశత్తు క్రింద పడి మృతి చెందాడు. మృతునికి భార్య ముగ్గురు కొడుకులు ఉన్నారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తిరుపతి తెలిపారు.

## సంతోషిమాత ఆలయంలో మొదలైన మహా చండీయాగం

- భారీగా తరలివచ్చిన మహిళ భక్తులు



**జమ్మికుంట, మే 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో మహా కుంభాభిషేక సహిత చండీ యాగం ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారి కి ప్రత్యేక పూజలను నిర్వహించారు. జమ్మికుంట పట్టణం అనేక దేవాలయాలతో విరాజిల్లుతున్నది ప్రతినిత్యం ఇక్కడ పలు ఆలయాల్లో ఏదో ఒక కార్యక్రమాన్ని భక్తులు నిర్వహిస్తూ తన్మయంతో పూజలు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ లో గల సంతోషిమాత ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా పూజారులు మండలేముల కపర్తి శర్మ, ఎలబాక ప్రసాద శర్మ, దుర్గాప్రసాద్ శర్మ, రేవూరి వసంత శర్మ, రతన్ శర్మ ఆధ్వర్యంలో వేద స్వస్తి వాచకములు, గోపూజ, గణపతి పూజ , పుణ్య వాహ అచనం, రక్షాబంధనం పంచగవ్య ప్రాశవ్యం, అఖండ దీప స్థాపన, యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట, హెూమము చండీ పారాయణములను వేదమంత్రోత్సరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వహణ కమిటీ ఒక ప్రకటన తెలిపారు.

## మాచనపల్లిలో అనుమానితునికి దేహశుద్ధి

- పోలీసుల రంగ ప్రవేశం
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు



**జమ్మికుంట, మే14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో అర్ధరాత్రి ఇంట్లోకి చొరపడడానికి వచ్చిన ఓ వ్యక్తికి ప్రజలు దేహశుద్ధి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచనపల్లి గ్రామానికి చెందిన బండారి సమ్మయ్య అనే వ్యక్తి మంగళవారం రాత్రి వర్షం పడుతున్న సమయంలో బర్రెలకు గడ్డి వేసి పరదా కప్పుతుండగా గుర్తుతెలియని ఆరుగురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై వచ్చి ఇంటిలోకి చొరబడడానికి వస్తుండగా గమనించి ఎవరు అని ప్రశ్నించగా అందరూ పారిపోతుండగా గ్రామస్తులు ఓ వ్యక్తిని పట్టుకొని తాళ్లతో కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారని తెలిపారు. పట్టుబడిన వ్యక్తి గతంలో మా ఇంటికి ఎలక్ట్రికల్ పనిచేయడానికి వచ్చిన రాజుగా గుర్తించామని తెలిపారు. ఈ విషయాన్ని జమ్మికుంట పోలీసులకు తెలుపగా వారు వచ్చి అతనిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు జమ్మికుంట సీఐ రవి తెలిపారు.

# జోరుగా అక్రమ మట్టి రవాణా

- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నయా బిజినెస్కు శ్రీకారం
- అధికారులకు సమాచారం ఇచ్చిన చర్యలు శూన్యం
- జేసీబీ, రెండు ట్రాక్టర్లు పట్టుకొని వదిలేసిన అధికారులు
- ఉన్నతాధికారులు స్పందించాలని పలువురి డిమాండ్






**జమ్మికుంట, మే 14 (నినాదం న్యూస్) :** మండలం లోని తనుగుల, గంద్రపల్లి గ్రామాల్లో మట్టి మాఫియా పగలు రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా గత వారం క్రితం తనుగుల చాకలి కుంట లో జేసీబీ తో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తుండగా ఇరిగేషన్ అధికారులు జెసిబి రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు లష్కర్లు తరలిస్తుండగా పట్టుకున్న వాహనాలను వదిలివేయడంపై అధికారులపై గ్రామస్తులు మండి పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తీయాలంటే ప్రభుత్వానికి రుసుం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వానికి రుసుం చెల్లించినా కేవలం పని దినాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు పట్టించుకోకుండా మట్టి మాఫియా అర్ధరాత్రి, సెలవు దినాల్లో అక్రమంగా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైనా పట్టుకొని ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇండ్ల కోసం మట్టిని తరలిస్తున్నామని చెప్పడం కొసమెరుపు..

**పట్టించుకోని అధికారులు...**

గతం లో మట్టి అక్రమ రవాణా పై సంబంధిత అధికారులకు పిర్యాదు చేస్తే అక్రమార్కులకు సమాచారం చేరవేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు పోలీస్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించ కపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

**కోదాడ (రూరల్),మే 14(నినాదం న్యూస్):** పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని కూచిపూడి తండా గ్రామ శివారులో కొంతమంది చట్ట విరుద్ధంగా డబ్బులను పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు అక్కడికి వెళ్ళగా కూచిపూడి తండా గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గుగులోతు శ్రీను, బడావత్ నాగరాజు, బడావత్ సైదా లు పేకాట ఆడుతుండగా పట్టుబడి చేసి వారి వద్ద నుండి 2900 వందల రూపాయలు నగదు రెండు మొబైల్ ఫోన్లో స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

- మండల విద్యాధికారి హేమలత




**జమ్మికుంట, మే14 (నినాదం న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి హేమలత ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు విద్యార్థులకు కరాటే, డ్యాన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వాటిపై 15 రోజులపాటు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పిల్లలకు సృజనాత్మకత, సామాజిక నైపుణ్యం టీం వర్క్ నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వేసవిలో విద్యార్థులు విద్య నైపుణ్యాన్ని మర్చిపోకుండా మెరుగుపరచుకుంటారని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కొరకు వినూత్నంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నామని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీతా కార్మికునికి గాయాలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 14 (నినాదం న్యూస్):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన టంగుటూరి శంభులింగం వృత్తిరీత్యా ఈనెల 10వ తారీఖున తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు పై నుండి పడి గాయాల య్యాయి. క్షతగాత్రున్ని జిల్లా కేంద్రంలో విజయకృష్ణ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుని భార్య నాగమ్మ ప్రభుత్వాన్ని కోరింది.

# వేసవిలో మీరూ గుడ్డు తింటున్నారా?



**గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి అవసరమైన పోషకాలు దండిగా లభిస్తాయి.కానీ వీటిని తినడానికి సరైన సమయం అంటూ ఒకటి ఉంది. ఇవి ఆరోగ్యానికి మంచివే, కానీ వేసవిలో వీటిని ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే వేసవిలో గుడ్లు ఎక్కువగా తినడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఎందుకంటే ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత సహజంగానే ఎక్కువగా ఉంటుంది. కాబట్టి గుడ్ల వినియోగం పెరిగినప్పుడు, అది కడుపులో వేడిని పెంచుతుంది. దీనివల్ల కొంతమందిలో అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు పెరుగుతాయి. అందువల్ల, వేసవిలో గుడ్లను మితంగా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు అంటున్నారు. వేసవిలో గుడ్లు ఎక్కువగా తినడం వల్ల ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో ఇక్కడ తెలుసుకుందాం..**

గుడ్లు శరీరానికి అవసరమైన ప్రొటీన్‌ను పుష్కలంగా అందిస్తాయి. అయితే, వేసవిలో వాటిని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. దీనివల్ల మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, మీరు గుడ్లు తీసుకుంటే మాత్రం అధికంగా నీళ్లు తాగడం మర్చిపోకూడదు. మన శరీరానికి నీరు చాలా ముఖ్యం. అవసరమైతే మజ్జిగ కూడా తీసుకోవచ్చు. ఇది మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే వేసవిలో గుడ్లు తినడం వల్ల వాటిలో ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల శరీరంపై భారం పడుతుంది. ఇది మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మూత్రపిండాలు ఈ ప్రోటీన్‌ను ఫిల్టర్ చేయడానికి కష్టపడి పనిచేస్తాయి. కాబట్టి మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వైద్య సలహా తీసుకోవడం మంచిది.

గుండె జబ్బులు ఉన్నవారు గుడ్లు తినకూడదా?

గుడ్లలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుంది. వేసవిలో, శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. కాబట్టి, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించకపోతే, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి, గుండె జబ్బులు ఉన్నవారు గుడ్ల వినియోగాన్ని పరిమితం చేయాలి. గుడ్లు ఎక్కువగా తినడం వల్ల అలెర్జీలు వస్తాయి. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, కళ్ళు నీరు కారడం, వాంతులు, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సందర్భాలలో, గుడ్లు తినడం పూర్తిగా మానేయాలి.

రోజుకు ఎన్ని గుడ్లు తినాలి?

వేసవిలో ఒక వ్యక్తి రోజుకు రెండు గుడ్ల కంటే ఎక్కువ తినకూడదు. శరీర పరిస్థితిని బట్టి, కొంతమందికి ఒక్క గుడ్డు మాత్రమే తినవలసి రావచ్చు. పిల్లలు, వృద్ధులు, జీర్ణ సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. గుడ్లు మన ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, వేసవిలో వాటిని తీసుకోవడంలో మనం మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్య స్థితిని బట్టి గుడ్డు వినియోగం ఉండాలి. దీనిపై ఏదైనా సందేహం ఉంటే నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

### సాయంత్రం టీతో పాటు

# హెల్తీ స్నాక్స్ ఇవే..!



బాదం, వాల్ నట్, జీడిపప్పు వంటి డ్రై ఫ్రూట్స్ లలో మంచి కొవ్వులు, ఫైబర్, విటమిన్ లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీర బరువుని సమతుల్యంగా ఉంచడంలో సహాయ కరంగా ఉంటాయి.రోజూ కొద్దిగా డ్రై ఫ్రూట్స్ టీతో తీసుకుంటే శక్తి లభిస్తుంది. ఇవి హృదయ ఆరోగ్యానికి తోడ్పడతాయి.పోహా.. అతి తక్కువ సమయంలో తయారయ్యే ఈ వంటకం టీతో తీసుకోవడం చాలా మంచి ఆప్షన్. పోహాలో ఐరన్, ఫైబర్, కొలెస్ట్రాల్ నియంత్రణకు అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియ మెరుగుపరచ డంలో, గుండె సంబంధిత సమస్యలను తగ్గించడంలో ఉపయోగ కరంగా ఉంటుంది.బేసన్ చీలా.. బంగాళదుంపలు లేకుండా నెయ్యితో వేయించిన బేసన్ చీలా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రుచికరంగా ఉంటుంది. తక్కువ కేలరీలు కలిగిన ఈ వంటకం కడుపునిండిన ఫీల్ ఇస్తుంది. దీనిలో ఉండే ప్రోటీన్ శరీరానికి శక్తిని ఇస్తుంది. రోజూ టీ సమయంలో దీన్ని ఒకసారి ట్రై చేస్తే బాగుంటుంది.

బ్రెడ్ బటర్ లో ఉండే కాల్షియం ఎముకలకు బలం ఇస్తుంది. అయితే దీనిని అధికంగా తీసుకుంటే శరీర బరువులో మార్పులు రావచ్చు కాబట్టి తగినంతగా తీసుకోవాలి.

**రస్క్..** గోధుమ పిండి ఉపయోగించి తయారైన రస్క్ ఆరోగ్యపరంగా మేలు చేసే ఆప్షన్. ఇది చక్కెర శోషణను నెమ్మదిగా చేస్తూ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నిలబెట్టడంలో సహాయపడుతుంది. సెలీనియం, మాంగనీస్ వంటి ఖనిజాలు ఇందులో లభిస్తాయి. టీతో తినేందుకు ఇది మంచి ఎంపిక.

**బ్రెడ్ పకోడా..** చిన్నగా ఆకలేసినప్పుడు టీకి చక్కటి జోడిగా బ్రెడ్ పకోడా పని చేస్తుంది. తక్కువ నూనెతో తయారు చేస్తే దీని వలన అధికంగా ఫ్యాట్ చేరదు. అందులో ఉండే కార్బోహైడ్రేట్లు తక్షణ శక్తిని ఇస్తాయి. పిల్లలు ఈ స్నాక్ ను ఇష్టపడతారు.

**టమాటో సాండ్విచ్..** టమాటాలతో తయారైన ఈ సాండ్విచ్ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. టమాటాల్లో ఉండే లైకోపీన్ క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్తపోటు, షుగర్‌ను సమతుల్యంలో ఉంచడంలో సహాయపడుతుంది. సులభంగా చేసుకుని వెంటనే తినదగ్గ స్నాక్ ఇది.సజ్జ పిండితో తయారైన బజ్రా మాత్రిలో అధిక పోషకాలు ఉంటాయి. ఇది జీర్ణశక్తిని మెరుగుపరచడంలో సహాయపడు తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉండటంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో దోహదపడుతుంది.

### పోపుల పెట్టెలో ఉన్న జీలకర్రతో

# ఇన్ని లాభాలున్నాయా..?

**మన వంట గదిలో వుండే మసాలా దినుసులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగివున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జీలకర్ర వల్ల కలిగే ప్రయోజనాలు చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది.**

కానీ, బరువు తగ్గాలనుకుంటే జీలకర్ర బెస్ట్ రెమిడీగా పనిచేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుంచి సులువుగా బయటపడొచ్చు. షుగర్ ఉన్నవారు జీలకర్రని తీసుకుంటే మంచిది. టైప్-2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు. జీలకర్రలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయటపడడానికి జీలకర్ర బాగా పని చేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల పేగు కండరాలు బలంగా మారతాయి. కొలెస్ట్రాల్ తగ్గించడానికి జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుంది.

జీలకర్రని తీసుకోవడం వల్ల ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ కరిగి అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడడానికి అవుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది.

జీలకర్ర నీరు మధుమేహ రోగులకు ఔషధం లాంటిదని అంటారు. జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులే కాకుండా ఊబకాయం ఉన్నవారు కూడా బరువు



తగ్గడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ సమస్యని అడ్డుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. లివర్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి వాటి నుంచి దూరంగా ఉంచుతుంది. మంచి నిద్రని పొందాలంటే జీలకర్రను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టేటట్టు చూస్తుంది. దీంతో నిద్రలేమి సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. జీలకర్రలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి.

# వావ్.. కివితో బోలెడన్నీ బెనిఫిట్స్..

### రోజుకు ఒక్కటి తింటే చాలు లక్ష లాభాలు..!

**కివీ పండులో విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం కంటెంట్ సమృద్ధిగా ఉంటాయి. దీని వలన ఎముకలు బలంగా ఉంటాయి. కవీ పండ్లలో విటమిన్ సి కంటెంట్ అధికంగా ఉంటుంది.దీని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, ఇన్‌ఫెక్షన్ల నుండి పోరాడే శక్తి పెరుగుతుంది.**



పొటాషియం కంటెంట్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కివీ పండులో సమృద్ధిగా ఉంటాయి. దీన వలన రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. రోజుకు కనీసం 7 నుండి 8 గంటల నిద్ర ఎంతో అవసరం. కివీ పండలో సెరటోనిన్ హార్మోన్ ఉంటుంది. దీని వలన మంచి నిద్ర కలుగుతుంది.

విటమిన్ సి కంటెంట్, యాంటీ ఆక్సిడెంట్లు కివీ పండులో సమృద్ధిగా ఉంటాయి. దీని వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటానికి సహాయపడుతుంది.

కివీ పండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. కివీ పండ్లలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. కివీ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

కివిలో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివీ పండులో సెరోటోనిన్ అనే న్యూరోట్రాన్స్మిటర్ నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివీ పండు తినడం వల్ల నిద్ర నాణ్యత, నిద్ర వ్యవధి మెరుగుపడుతుంది.

## మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్.. త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే..!

నినాదం మార్కెట్

**ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు.కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రిలీజవ్వబోయే ఈవీ వార్ల గురించి తెలుసుకుందాం.**




కియా క్లావిస్ ఈవీ

కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు.

ఎంజీ ఎం9

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.


మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ

మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షన్‌లో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

టాటా హారియర్ ఈవీ

2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ ఈవీ మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధర



బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. మే 14 తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోని ప్రధాన నగరాల్లో సహా దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు

ఈ రోజు అంటే మే 14 వ తేదీ బుధవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల గురించి తెలుసుకుందాం..

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 88,560 ఉంది. మంగళవారంతో పోల్చితే రూ.10 పెరిగింది. మరోవైపు ప్యూర్ గోల్డ్‌అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా పది రూపాయలు పెరిగి రూ.96,610 లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, పొద్దుటూరు, వరంగల్ నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.

దేశంలో ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు

ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 88710 ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96760ఉంది. చెన్నై లో ఈ రోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ 88,560ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.96,610లుగా కొనసాగుతోంది.

### ఈ మారుతీ సుజుకీ వాహనాలపై

# 1.15 లక్షల వరకు డిస్కౌంట్

మారుతీ సుజుకీ, ఫోక్స్‌వ్యాగన్ సంస్థలు కార్లపై రాయితీ ప్రకటించాయి. మారుతీ నెక్సా వాహనాలపై రూ.1.15 లక్షల వరకు డిస్కౌంట్ అందిస్తుండగా.. ఫోక్స్‌వ్యాగన్ ఏకంగా రూ.2 లక్షల వరకు తగ్గింపు ప్రకటించింది.



ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ నెక్సా మోడళ్లపై పెద్దఎత్తున డిస్కౌంట్ అందిస్తోంది. బాలెనో, జిమ్నీ, ఫ్రాంక్స్‌తో పాటు పలు వాహనాలపై రాయితీ ఇస్తోంది. కొన్ని వాహనాలపై ఏకంగా రూ.1.15 లక్షల వరకు తగ్గింపు అందిస్తోంది. వివిధ మోడళ్లపై నగదు తగ్గింపుతో పాటు ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ ప్రయోజనాలు కూడా అందిస్తోంది.

బాలెనోజి

మారుతీ తీసుకొచ్చిన ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌పై రూ.45 వేల వరకు డిస్కౌంట్ ఇస్తోంది. మేన్యువల్ ట్రాన్స్‌మిషన్ వెర్షన్‌పై రూ.25 వేలు, ఏజీఎస్ వెర్షన్‌పై రూ.30 వేలు వరకు తగ్గింపు ఇస్తోంది. ఎక్స్ఛేంజ్ బోనస్ రూ.15వేలు అందిస్తోంది. దీంతోపాటు ఆప్షనల్ రీగల్ ఎడిషన్ యాక్సెసరీస్ కిట్‌పై కూడా తగ్గింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.

ఫ్రాంక్స్

పెట్రోల్- డీజిల్ ఇంజిన్ వేరియంట్లపై రూ.10 వేల వరకు తగ్గింపు అందిస్తోంది. సిగ్మా వేరియంట్లపై ఈ రాయితీ లభించదు. ఫ్రాంక్స్ ఏజీఎస్ వెర్షన్‌లపై రూ.15 వేల తగ్గింపుతో పాటు రూ.15 వేల వరకు అదనపు ఎక్స్ఛేంజ్ బోనస్ పొందొచ్చు. ఇక టర్బో పెట్రోల్ వేరియంట్‌లో వచ్చిన ఫ్రాంక్స్‌పై కూడా రూ.30 వేల వరకు తగ్గింపు, రూ.43 వేల విలువైన వెలాసిటీ యాక్సెసరీస్ కిట్, రూ.15వేల ఎక్స్ఛేంజ్ బోనస్ ఇస్తోంది.

# లాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

కొనసాగించడం గమనార్హం. ఈ రంగంలో పెట్టుబడిదారుల నుంచి స్థిరమైన కొనుగోళ్ల మద్దతు లభించింది. ఆరంభంలో కొంత ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ, ఇన్వెస్టర్ల సెంటిమెంట్ సానుకూలంగా ఉండటంతో కీలక సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి. ట్రేడిరగ్ ముగిసే సమయానికి, బీఎస్‌ఈ సెన్సెక్స్ 182 పాయింట్లు (0.22 శాతం) పెరిగి 81,330.56 వద్ద స్థిరపడిరది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 88 పాయింట్లు (0.36 శాతం) వృద్ధి చెంది 24,666 వద్ద ముగిసింది.నిఫ్టీలో కీలక ఆప్షన్ స్థాయిలను పరిశీలిస్తే, 25,000 మరియు 25,500 స్థాయిలు ప్రధాన కాల్ రెసిస్టెన్స్‌లుగా, 24,000 మరియు 24,500 స్థాయిలు పుట్ సపోర్ట్‌లుగా ఉన్నాయని నిపుణులు తెలిపారు. ఆషికా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీకి చెందిన సుందర్ కేవత్ మాట్లాడుతూ, 0.72 వద్ద ఉన్న పుట్-కాల్ నిష్పత్తి (పీసీఆర్) మార్కెట్లో స్వల్ప ప్రతికూల ధోరణిని సూచిస్తోందని అన్నారు. సెన్సెక్స్ 30 షేర్లలో, టాటా స్టీల్ 3.88 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాతి స్థానాల్లో ఎటర్నల్ (2.18 శాతం), టెక్ మహీంద్రా (2.02 శాతం), మారుతీ సుజుకీ ఇండియా (1.66 శాతం) తదితర షేర్లు లాభపడ్డాయి. మరోవైపు, ఏషియన్ పెయింట్స్ షేరు 1.78 శాతం నష్టపోయి రూ. 2,283.65 వద్ద ముగిసి, అత్యధికంగా నష్టపోయిన షేరుగా నిలిచింది. టాటా మోటార్స్ (1.26 శాతం), కోటక్ మహీంద్రా బ్యాంక్ (1.11 శాతం) కూడా నష్టాలను చవిచూశాయి.ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.13 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.36 శాతం చొప్పున పెరిగాయి. ఇది మధ్య, చిన్న తరహా షేర్లపై ఇన్వెస్టర్ల ఆసక్తిని ప్రతిఫలించింది.ఏప్రిల్ నెలకు గాను దేశ రిటైల్ ద్రవ్యోల్బణం గత ఆరేళ్లలో కనిష్ఠ స్థాయికి చేరడం మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. ప్రధానంగా ఆహార పదార్థాల ధరలు తగ్గడం ఇందుకు దోహదపడిరది. ఈ పరిణామం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలను పెంచింది. అంతర్జాతీయంగా కూడా సానుకూల సంకేతాలు అందాయి. అమెరికాలో వినియోగదారుల ద్రవ్యోల్బణం అంచనాల కంటే తక్కువగా నమోదు కావడంతో, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లపై ఆందోళనలు తగ్గాయి.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమం మన అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా కల్పించాలి
- ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలి



**పెద్దపల్లి, మే14(నినాదం) :** మన గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం మనందరి బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల భద్రత రక్షణ గౌరవం అంశంపై ఎంపిడిఓ లకు , సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన గ్రామాల పరిశు భ్రతకు, ప్రజల ఆరోగ్య భద్రతకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది క్షేమం, కుటుంబ భద్రత చూడాల్సిన అవసరం మనందరిపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ లైన ప్రతి పారిశుధ్య కార్మికునికి తప్పనిసరిగా ప్రమాద బీమా గ్రామ పంచాయతీ నిధుల నుంచి ప్రీమియం చెల్లించి తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎం.జే.జే.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పోస్టల్ వినియోగించుకొని బీమా తప్పనిసరిగా చేయించాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు రెగ్యులర్ గా సమీపంలోనే ఆరోగ్య కేంద్రంలో అవసరమైన హెల్త్ చెకప్ చేయించాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. గ్రామాలలో ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చెత్తను ఇంటి వద్దనే వేరువేరు చేయుట, తడి చెత్తతో ఎరువుల తయారీ, ఆదాయ ఎలా సమీకరించుకోవాలి వంటి అంశాలను కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెస్ ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ సిద్ధం చేయాలని, డిసెంబర్ నాటికి జిల్లాలో ఎక్కడ గ్రామాలలో సింగిల్ చేసేది ప్లాస్టిక్ ఉండటానికి వీలులేదని, రోడ్లపై ఎక్కడ ప్లాస్టిక్ చేత కనపడవద్దని కలెక్టర్ తెలిపారు.అనంతరం పారిశు ద్ధ కార్మికులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో యూనిసెఫ్ శిక్షకులు కిషన్ స్వామి, ఫణీంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు, ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మంథనికి బంగారు వెండి పతకాలు




**మంథని మే 14 (నినాదం న్యూస్) :** మలేషియా లోని హైపోసిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ హాల్ లో ఈనెల 9 తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యం లో మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యా ర్థిని మెట్టు హాసిని 66 కేజీలు కథ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో వెండి పతాకం సాధించింది. పతాకాలు సాధించిన విద్యార్థిని జపాన్ సిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పి పాపయ్య, రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, ఇప్ప శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, జడగాల శివాని, కావేటి శివ గణేష్, కే శ్వేత నందన, ఎండి తైబా, టి హర్షిని, కె విష్ణు, బి విష్ణువర్ధన్, గేయ శ్రీరామ్, తేజ, శ్రీరాములు అభినందించారు.

## పారదర్శకంగా యువ వికాసం అర్హుల జాబితా ఎంపిక

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- బ్యాంకర్లు యువ వికాసం పథకం క్రింద అర్హుల జాబితాను వెంటనే అందించాలి
- కాల్వల రిన్నోవేషన్ పనులను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి
- రాజీవ్ యువ వికాసం,నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో రివ్యూ

**పెద్దపల్లి, మే14(నినాదం) :** రాజీవ్ యువ వికాసం కోసం పథకం క్రింద అర్హుల జాబితా ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అర్హులైన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు వెంటనే సంబంధిత ఎంపీడీఓ లకు అందజేయాలని కలెక్టర్ సూచించారు.బ్యాంకర్లు అందించిన జాబితాను ఎంపిడిఓ పరిశీలించి గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఇతర రుణాలు, యూనిట్ల ఏమైనా పొందు ఉన్నారా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందో పరిశీలించి తుది అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేసి ఎమ్మెల్యేలకు త్వరితగతిన రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న కాల్వల రిన్నోవేషన్, కాల్వలలో ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు, అక్కడక్కడ మరమ్మత్తు పనులను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీంలు



**మంచిర్యాల ప్రతినిధి, మే 14(నినాదం న్యూస్):** మహిళల భద్రత కోసం షి టీం లు పనిచేస్తున్నాయని ఎస్సై ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం నస్పూర్ లోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినిలకు షీ టీం, భరోసా కేంద్రం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రత, మహిళా చట్టాలు, అమ్మాయిలపై వేధింపులు,ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా నిరంతరంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లు గా పెట్టుకోవద్దని,మొబైల్ యాప్ లలో వచ్చే అనుమానాస్పద బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని,నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్ధారించుకోవాలి అని,వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు భయపడకుండా 6303923700 నంబర్ కు లేదా 100 నంబర్ కు డయల్ ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, టీ- సేఫ్ అప్లికేషన్ గురించి, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రత్యేక అధికారి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చిన్నచూపు చూస్తే ఎంపీగా గెలిచేవాడివా

- ఎంపీ గడ్డం వంశీకి కాంగ్రెస్ శ్రేణుల సూటి ప్రశ్న



**మంథని మే 14 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికల్లో చిన్నచూపు చూస్తే ఎంపీగా గడ్డం వంశి గెలిచేవాడేనా అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆర్ల నాగరాజు సూటిగా ప్రశ్నించారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు తనను చిన్నచూపు చూస్తున్నాడని ఎంపీ గడ్డ వంశీ మాట్లాడడం అవివేకమన్నారు. ఎంపీ ఎన్నికల్లో మంథని నియోజక వర్గం నుండి 50 వేలకు పైగా మెజారిటీ వచ్చేందుకు మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఎంతో ప్రయాసపడ్డారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని మరిచిపోయి ఎంపీ మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండానే పర్యటిస్తూ తనను చిన్నచూపు చూస్తున్నారంటు మీడియా ముందు చిట్ చాట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్లు పెట్టేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిచి అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష పార్టీల నాయకులతో మంథని నియోజకవర్గంలో పర్యటనలు చేస్తుండడం అవివేకమన్నారు. ఇప్పటికైనా ఎంపీ గడ్డ వంశీ మంథని నియోజకవర్గంలో పర్యటించేటప్పుడు తప్పనిసరిగా కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో యూత్ నాయకులు కోరవేణ కృష్ణ వంశీ, బూడిద రమేష్, ఆర్ల విఖిల్ లు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకానికి ఎసరు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం



**మంథని మే 14 (నినాదం న్యూస్) :** మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం) గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో అనేక నిబంధనలు పెడుతూ కూలీలను శ్రమదోపిడికి గురి చేస్తుందని అన్నారు. ఎర్రటి ఎండలో కూలీలు పనిచేస్తే కేవలం 50 రూపాయలు కూలి పడడం ఏంటని ప్రశ్నించారు. ఎండలో ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం కూలీలు పనిచేయలేకపోతున్నారని కొలతలు తగ్గించాలని ప్రతికూలికి 307 రూపాయలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో అనేక షరతులు నిబంధనలు కొర్రీలు పెట్టి ఉపాధి హామీ పథకానికి ఏసరు పెడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశంలో నీడ నీటి సౌకర్యం కల్పించి బకాయి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి రాజిరెడ్డి, బాలయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటలో పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచాలి


- జిల్లా విద్యాధికారి డీ.మాధవి



**సుల్తానాబాద్, మే 14(నినాదం న్యూస్):** బడిబాటలో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొని వి ద్యార్థుల సంఖ్యను పెంచాలిఅనిజిల్లావిద్యాధికా రి డి. మాధవి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశా లల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయుల ను కోరారు. బుధవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ లో 2వరోజు జరుగుతు న్న ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్ర మాన్ని జిల్లా విద్యాధికారి డి.మాధవి సందర్శించి, అనంతరం మాట్లాడుతూ బడి బాటలో ఉపాధ్యా యులు పాల్గొని విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి తోడ్పడాలని కోరారు.ఆంగ్లం లో వెనుకబడ్డ విద్యా ర్థులను గుర్తించిగ్రూపుల వారీగా అభ్యాసంచేయిం చాలని, తరగతి గదిలో నేర్చుకొనే వాతావరణాన్ని కల్పించడం ఉపాధ్యాయుల భాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని కరీం నగర్ జిల్లా విద్యా కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్య, సెంటర్ అబ్జర్వ ర్ సి. హెచ్. ప్రద్యుమ్న కుమార్ ఆకస్మిక%శీ%గా తని ఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యే కంగా ఈ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణలో నేర్చుకున్న ఆంగ్ల బోధన నైపుణ్యతను ప్రదర్శించి విద్యాభి వృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. యోగా మాస్టర్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులకు యోగా యొక్క ప్రాముఖ్యత తెలియజేసి , పాఠశాలల్లో అమలు పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎం. ఇ. ఒ. అరేపల్లి రాజయ్య, రి సోర్స్ పర్సన్లు గడ్డం జగదీశ్వర్, జైడ శ్రీనివాస్, డిం గరి నాగరాజు, కడవేరు శ్రీనివాస్,రామగుండం, పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, ఓదెల, ముత్తారం మండలాల నుండి 75 మంది ఉపాధ్యాయులు, సి. ఆర్.పీ లు సదానందం,రామచంద్రం ఎం. ఐ. ఎస్. ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఐబీ కాంప్లెక్స్ గదుల నిర్మాణానికి భూమిపూజ

- పెద్దపల్లి చింతకుంట ఎమ్మెల్యే విజయరమ ణారావు



**సుల్తానాబాద్, మే 14(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలం కేంద్రంలోని ఐబిచౌరస్తా నుంచి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా గదుల నిర్మాణానికి బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక నాయకు లతో కలిసి భూమి పూజ చేసి,పనులు ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐబీ చౌ రస్తా నుంచి గట్టపల్లి రోడ్డు వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం లో భాగంగా, ఐబిచౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నాం అని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కొత్త గదుల నిర్మాణం పూర్తయి న తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివే యాలని అన్నారు. పనులను వేగవంతం చేయా లని కాంట్రాక్టర్కుసూచించారు.సుల్తానాబాద్ ప ట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌ రస్తాను విస్తరించి రోడ్డునువెడల్పు చేసేందుకు జి ల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎ మ్మెల్యే తెలిపారు.

## చెత్త రోడ్లపై వేస్తే జరిమానా

- మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేష్



**పెద్దపల్లి,మే14(నినాదం) :** రోడ్ల పై చెత్త వేస్తే జరిమానా...తప్పదని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ లో ఇనుప సామాను దుకాణ యజమానికి రోడ్డు పై చెత్త వేసినందుకు రూ.20,000 రూపాయలు జరిమానా విధించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణ ప్రజలు మురికి కాలువలో గాని రోడ్లపై గాని చెత్త,ప్లాస్టిక్ కవర్లు వేసినట్లయితే జరిమానాలు తప్పవని అన్నారు. పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లి పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. మీ ఇండ్లలో వెళ్లే తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందజేయాలన్నారు.పొడి చెత్తను ప్రతి మంగళవారం మరియు శు క్రవారం తీసుకోవడం జరుగుతుందని,తడి చెత్త(కిచెన్ రూం నుండి వెళ్లే చెత్త) ప్రతిరోజు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మీవద్దకు వచ్చే మా వార్డ్ ఆఫీసర్లు మరియు శానిటేషన్ సిబ్బందికి సహకరించాలన్నారు. మీవార్డు లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా మున్సిపల్ టోల్ ఫ్రీ నంబర్ 6303127484 కాల్ చేసినట్లయితే మీసమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు అనిల్,ప్రదీప్,సాగర్,సురేష్ నాయక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల సంక్షేమ బోర్డు సాధించడమే లక్ష్యం

- హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యం రావు
- మే 20 దేశ వ్యాప్త సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎరవెల్లి



**సుల్తానాబాద్, మే 14(నినాదం న్యూస్):** హమాలి కార్మికుల సంక్షేమ బోర్డు సాధించడమే ల క్ష్యం అని హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావుపిలుపు నిచ్చారు.మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెనువిజయవంతం చేయాల ని కోరారు.బుధవారం సుల్తానాబాద్మండలం సు ద్దాల,సుగ్లాంపల్లి,గర్రెపల్లి గోడౌన్లహమాలీ కార్మికు లను కలిసి మే 20 దేశవ్యాప్తసమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయనమాట్లాడు తూ ,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పా టు చేయాలని, ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ చేయిం చాలని, 55 సంవత్స రాల నిండిన వారికి నెలకు 9వేలుపెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమా లీ కూలి రేట్లు రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించాలని, పని భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హమా లీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాల ని కోరారు. అలాగే 20న మండల కేంద్రాల్లో ప్రదర్శ నలు, తహసిల్దార్ ఆఫీస్ ల వద్ద ధర్నాలు నిర్వ హించాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికల కు ఉన్న హక్కుల్ని ఊడగొట్టి, పెట్టుబడిదారులకు యజమానులకు లాభం చేకూర్చే విధానాలను అ నుసరి స్తుందని, అందులో భాగంగానే నాలుగు లే బర్ కోడ్స్ తెచ్చిందని, ఈ లేబర్ కోడ్లు రద్దు కోసం జరిగే సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల హ మాలి కార్మిక యూనియన్ల నాయకులు పోగుల తిరుపతి, రాజమల్లు, ప్రసాద్, సమ్మయ్య, నరస య్య, శంకర్, తిరుపతి, రాజయ్య,మల్లయ్య, పు రుషోత్తంపాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీరుస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

- కాలనీలలో తాగు నీటి బోరు ఏర్పాటు



**చెన్నూర్ మే 14 (నినాదం న్యూస్) :** జైపూర్ మండలం కుందారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని ఇటీవల నూతన బోరుబావిని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేశారు.బుధవారం బోరు బావిలో నూతన మోటర్ బిగించి కాలనీవాసులకు నీటి వసతిని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక గ్రామంలోని ఎస్సీ కాలనీలో త్రాగునీటి ఇబ్బందులను తెలుసుకున్న ఎమ్మెల్యే వివేక్ సానుకూలంగా స్పందించి నూతన బోరు బావి తో పాటు మోటారును అందించారని తెలిపారు. దీంతో నీటి సమస్య తీరిపోవడంతో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్టల మల్లయ్య, కుక్కల కిష్టయ్య, ఎల్కటూరి శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోండి



**మంచిర్యాల ప్రతినిధి, మే 14, (నినాదం న్యూస్):** ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని మంచిర్యాల ఎసిపి ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల ఏసీపీ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా సహకరించాలని పేర్కొన్నారు. ముస్లింలు పండుగను మతసామరస్య భావంతో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో కొట్టుకుపోయిన ధాన్యం

- దిక్కు తోచని స్థితిలో అన్నదాతలు ప్రభుత్వమే అండగా నిలవాలని రైతుల ఆవేదన



**చెన్నూర్, మే14 (నినాదం న్యూస్) :** చెన్నూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అకాల వర్షానికి కొనుగోలు కేంద్రలలో కొట్టుకుపోయిన వడ్లు. అమ్మడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లు బస్తాలు వరదలో కొట్టుకుపోవడంతో దిక్కు తోచను స్థితిలో అన్నదాతలు. సరైన సమయానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ నష్టం జరిగేది కాదని నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**చెన్నూర్ మే 14 (నినాదం న్యూస్) :** జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున ఉదయం 05:30 గంటలకు ఇందారం గ్రామ శివారులో జైపూర్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇందారం చెరువు కట్ట దగ్గర %టూ-19-టూ%-4058 గల జాన్డీర్ ట్రాక్టర్ నందు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పల్లె సాయి తండ్రి పేరు వెంకటి, గ్రామం ఇందారం అను అతన్ని పట్టుకొని అతనితో సహా ట్రాక్టర్ ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయనైనది ఎవరైనా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకని తరలిస్తే వారి మీద చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేస్తామని జైపూర్ ఎస్ ఐ శ్రీధర్ హెచ్చరించారు...






# వర్షంతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం

- మంత్రి డి.శ్రీధర్ బాబు
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తాం
- పంట నష్టం అంచనాలను తయారు చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశం

**పెద్దపల్లి, మే14(నినాదం):** అకాల వర్షాల కారణంగా జిల్లాలో నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం పూర్తి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న పంట వివరాలను సేకరించి రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం పై నివేదిక అందించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాల కారణంగా ఏ రైతు నష్టపోకుండా ప్రభుత్వం తమ వంతు సహకారం అందిస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని మంత్రి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సన్నబియ్యాన్నీ.. వీడని స్మగ్లింగ్

- పెద్దపల్లి జిల్లాలో పెద్దఎత్తున పీడీఎస్ బియ్యం పట్టివేత
- రూ 8.24 లక్షల విలువైన 211.50 క్వింటాల్స్ సన్నబియ్యం స్వాధీనం



**ధర్మారం, మే 14 (నినాదం న్యూస్):** అక్రమార్కులపై సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ అధికారులు ఉక్కుపాదం మోపారు. అందరి కన్నుగప్పి 211.50 క్వింటాళ్ళ పిడిఎస్ (సన్న) బియ్యం తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఓఎస్‌డి ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి శశిధర్ రాజు ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి శ్రీనివాస్, కానిస్టేబుల్ బాల్‌సింగ్ తదితరులు ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి వద్ద కాపుగాచి పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యం విలువ రూ 8,24,850 ఉంటుందని అధికారులు తెలిపారు. మంచిర్యాల జిల్లా లక్సేట్‌పేట నుంచి హన్మకొండ జిల్లా పరకాలకు ఈ బియ్యం తరలిస్తూ చిక్కారు. బియ్యం లారీని డ్రైవర్‌ని మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు.

# గోడ కోసం... సీసీ రోడ్డు ధ్వంసం...

- ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



**కోదాడ (అనంతగిరి),మే 14(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా, మట్టి రోడ్లు లేని పల్లెలే లక్ష్యంగా రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతుంది. లక్షల రూపాయలతో ప్రభుత్వం నిధులను కేటాయించి మట్టి రోడ్లు లేకుండా, వాహన రాకపోకలకు ఇబ్బంది తలెత్తకుండా సిసి రోడ్డు నిర్మాణాలను చేపడుతుంది. ప్రభుత్వ లక్ష్యం సక్రమంగానే ఉన్నప్పటికీ కొంతమంది గ్రామంలోని వ్యక్తులు చేస్తున్న పనుల వల్ల ప్రభుత్వం ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. అనంతగిరి మండలం వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాలోని ఐదవ వార్డులో ఇటీవల సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గోడ నిర్మాణం జరిపేందుకు ఎటువంటి అనుమతి లేకుండా సిసి రోడ్డును పగలగొట్టాడు. ప్రభుత్వ ఆస్తి అయిన సీసీ రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా సదరు వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. ఇష్టాను సారంగా సిసి రోడ్లను ధ్వంసం చేస్తున్న సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఇంటి నిర్మాణ పనులలో, భాగంగా పైపులైన్లు వేసే సందర్భంలో రాత్రికి రాత్రే రోడ్లు పగలగొడుతున్నారు. కొన్ని రోజుల క్రితం త్రిపురవరం గ్రామంలో సైతం సోషల్ మీడియాలో వాదనలు ఏర్పడి సిస్ రోడ్డు ధ్వంసం చేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుల చేసుకునే వరకు పరిస్థితి వెళ్ళింది. సిసి రోడ్లు ఇలా ఇష్టానుసారంగా పగల గొడుతున్న వారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బోరింగ్‌కు మరమ్మతులు...

**'నినాదం' కథనానికి స్పందించిన అధికారులు**






**కోదాడ(అనంతగిరి), మే14 (నినాదం న్యూస్):** నినాదం కథనానికి అధికారులు స్పందించారు. అనంతగిరి మండలం పాలవరం తండా గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా బోరింగ్ ఉంది. ఇటీవల నూతన రహదారి నిర్మాణంలో భాగంగా రహదారి పక్కనే మార్జిన్ లో ఉన్న బోరింగ్ పూర్తిగా మట్టితో నిండిపోయింది. ప్రజలు దాహార్తిని తీర్చే బోరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో పూడిపోయిందని, అంతేకాకుండా రాకపోకల కొనసాగిస్తున్న వాహనదారులకు ప్రాణ సంకటంగా మారిందని గ్రామస్తులు నినాదంకు తెలియజేయడంతో... నినాదం సోమవారం రోడ్డు పోశారు బోరింగ్ మరిచారు అనే వార్త కథనాన్ని ప్రచురించింది. ఈ వార్త కథనానికి అధికారులు స్పందించారు. మట్టిలో కురుకోని పోయిన బోరింగ్ ను మరమ్మత్తులు చేసి తిరిగి మరల ప్రజలకు దాహార్తి తీర్చేందుకు వినియోగంలోకి తెచ్చారు. బోరింగ్ రన్నింగ్ లోనే ఉండడంతో అక్కడే ఉంచి, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ అండ్ బి ఏ ఈ సత్యనారాయణ తెలిపారు.

# ఆధార్ సెంటర్ ఉన్నట్టా? లేనట్టా?

- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



**కొడంగల్, మే 14 (నినాదం న్యూస్):** దౌల్తాబాద్ మండల కేంద్రం లోని ఆధార్ సెంటర్ నిర్వాహకులు సరిగా తెరవడం లేదని, అసలు ఆధార్ సెంటర్ ఉందా లేదా అనే సందేహమేస్తుందనీ మండల ప్రజలు వాపోతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కూడా ఆధార్ సెంటర్ తెరవకపోవడంతో వచ్చిన కస్టమర్లు పడిగిగాపులు గాస్తున్నారనీ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు రాజుకుమార్ గౌడ్ ఆరోపించారు. నిర్వాహకులు అలసత్వంగా పనిచేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి, నిర్వాహకులు సమయానికి తెరిచి ఉంచేటట్లు చూడాలని కోరారు. లేకపోతే అదనంగా మరో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

NINADAM CINEMA

# క్రికెటర్‌తో ప్రేమలో తమన్నా!!



తమన్నా గురించి సౌత్ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన అందం, అభినయంతో తనకంటూ ప్రత్యేక పేరు సంపాదించుకుంది. ఈ క్రమంలో గతంలో ఈ హీరోయిన్ గురించి వైరల్ అయిన ఒక వార్త ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సౌత్ ఇండియాలో అన్ని భాషల్లో నటించింది హీరోయిన్ తమన్నా. ఇక సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా తనకంటూ మంచి పేరు సంపాదించుకుంది. ముఖ్యంగా తమిళ, తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది ఈ హీరోయిన్. ప్రస్తుతం సినిమాలతోనే కాకుండా డిజిటల్ శ్రీను ఏరియాలో కూడా వెబ్ సిరీస్ తో తన హవా కొనసాగిస్తుంది. ఇక తమన్నా గత కొద్దిరోజులు నుంచి విజయవర్మతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ ప్రేమని అధికారికంగా వెల్లడించడమే కాకుండా ఎన్నో ఈవెంట్స్ లో కలిసి కనిపించి మీడియా ముందర హల్చల్ చేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ కొద్దిరోజుల నుంచి మాత్రం వీరిద్దరూ బ్రేకప్ అయ్యారు అనే వార్త తెగ వైరల్ అవుతుంది. అయితే తమన్నా గురించి రూమర్స్ కొత్తేమీ కాదు. గతంలో కూడా ఒక పెద్ద రూమర్ తెగ వైరల్ అయింది. అదేమిటి అంటే స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. తమన్నా అప్పట్లో ప్రేమించుకున్నారు అని తెగ వినిపించింది. అయితే వీరిద్దరూ కూడా ఈ విషయం గురించి ఎప్పుడూ అధికారికంగా వెల్లదించలేదు. ఇక ఆ తరువాత కొన్ని విభేదాలు వల్ల విరిపోయారని అప్పుడే విరాట్ కోహ్లీ అనుష్క శర్మతో ప్రేమలో పడి పెళ్లి చేసుకున్నారు అన్న వార్తలు వచ్చాయి.. టిల్లో నిజం ఎంతుందో తెలియదు కానీ ఈ మధ్య విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సమయంలో.. ఈ రూమర్ కూడా మరోసారి వినిపిస్తోంది.

## కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా
# క్యాట్‌వాక్



78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ - ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది. కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది.

# భారీ హిట్ దిశగా సింగిల్





చిన్న సినిమాగా వచ్చి సంచలన విజయం సాధించింది సింగిల్. కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష హీరోగా కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కార్తీక్ రాజు దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ పతాకాలపై విద్య కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరిలు సంయుక్తంగా సింగిల్ చిత్రాన్ని నిర్మించారు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేష్, కల్పలత తదితరులు ఇతర కీలకపాత్రలు పోషించారు. సింగిల్ సినిమా బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? ఐదు రోజుల్లో ఈ సినిమా ఎన్ని కోట్లు వసూలు చేసింది ? అనే వివరాల్లోకి వెళితే.. సింగిల్ చిత్రాన్ని సుమారుగా 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందించగా, ఈ సినిమాకు దాదాపు 7 కోట్ల రూపాయలు జరిగినట్లుగా ఫిలింనగర్ వర్గాలు తెలిపాయి. సింగిల్ చిత్రం లాభాల్లోకి రావాలంటే రూ.8 కోట్ల షేర్.. రూ.16 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు విలువ కట్టారు. మే 9న సుమారుగా తెలుగు రాష్ట్రాల్లో 400 స్క్రీన్లలో, ప్రపంచవ్యాప్తంగా 700 స్క్రీన్లలో సింగిల్ సినిమాను రిలీజ్ చేశారు. సింగిల్ మూవీకి తొలి రోజు ఇండియాలో రూ.2.5 కోట్ల ఓపెనింగ్స్ రాగా.. ప్రపంచవ్యాప్తంగా రూ.4.15 కోట్ల వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. హీరో శ్రీవిష్ణు కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమాగా సింగిల్ నిలిచింది. ఆ తర్వాత రెండో రోజు రూ.3.5 కోట్ల నెట్, మూడో రోజు రూ.3.55 కోట్ల నెట్, నాలుగో రోజు రూ.1.7 కోట్ల చొప్పున నాలుగు రోజుల్లో సింగిల్ మూవీ రూ.11 కోట్ల నికర వసూళ్లు సాధించింది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన సింగిల్ మూవీకి యువత బ్రహ్మరథం పడుతున్నారు. శ్రీవిష్ణు - వెన్నెల కిషోర్ కామెడీతో థియేటర్‌లో ప్రేక్షకులు పడిపడి నవ్వుకుంటున్నారు. ఐదో రోజైన మంగళవారం సింగిల్ మూవీకి 24.34 శాతం థియేట్రికల్ ఆక్యూపెన్సీ నమోదైనట్లు సాక్‌నిల్క్ తెలిపింది. ఐదో రోజు హైదరాబాద్‌లో 328, బెంగళూరులో 155, విజయవాడలో 99, విశాఖలో 119 షోలు పడినట్లు వెల్లడించింది. మంగళవారం సింగిల్ మూవీ ఇండియాలో నికరంగా రూ.1.33 కోట్లు రాబట్టింది. తద్వారా ఐదు రోజుల వరకు ఇండియా వైడ్ రూ.12.58 కోట్ల నెట్, రూ.13.72 కోట్ల గ్రాస్ వసూళ్లు అందుకుంది శ్రీవిష్ణు సినిమా. ఇండియాలో గ్రాస్ ం ఓవర్సీస్‌లో వచ్చిన 3.42 కోట్ల రూపాయల కలెక్షన్స్‌తో కలిపి సింగిల్ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.17 కోట్లు వసూలు చేసింది. దీంతో వారం తిరిగేసరికి శ్రీవిష్ణు సినిమా లాభాల్లోకి చేరుకున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

సింగిల్ మూవీకి దక్కుతున్న ఆదరణ దృష్ట్యా చిత్ర యూనిట్ థియేటర్ల సంఖ్యను మరింత పెంచుతోంది.

## రొమాంటిక్ సీన్స్‌తో
# ఇరగదీశారు

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తాజాగా యువ నటుడు ఇషాన్ ఖత్తర్ తో కలిసి నటించిన 'ది రాయల్స్' వెబ్ సిరీస్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ సిరీస్‌లో ఇద్దరి మధ్య ఇంటిమేట్ సీన్స్‌పై నెటిజన్ల కామెంట్లు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ వెబ్‌సిరీస్‌లో తన కన్నా ఆరేళ్ల చిన్నవాడైన ఇషాన్ ఖత్తర్‌తో రొమాన్స్ చేయడం ఎలా అనిపించింది? అనే ప్రశ్నకు భూమి పెడ్నేకర్ స్పందిస్తూ౦ "ఇంటిమేట్ సీన్స్ చేయడం అనేది చిన్న విషయం కాదు. ఆ సన్నివేశాల్లో కంఫర్ట్ ఫీలయ్యేలా ఇద్దరం ముందే బంధం పెంచుకున్నాం. ఇషాన్‌కి నేను కంఫర్ట్‌గా ఫీలయ్యాను కాబట్టి ఆ సీన్స్ నేచురల్‌గా వచ్చాయి" అంటూ చెప్పింది. భూమి పెడ్నేకర్ (34), ఇషాన్ ఖత్తర్ (28) మధ్య దాదాపు 6 ఏళ్ల వయసు తేడా ఉన్నా, స్క్రీన్‌పై ఇద్దరూ రొమాంటిక్ సీన్స్‌తో ఇరగదీశారని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సిరీస్ ట్రైలర్, సీన్స్ క్లిప్స్ నెట్టింట వైరల్ అవుతూ ట్రెండింగ్‌లో ఉన్నాయి.



# ఓటీటీలోకి హిట్ 3..




యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ప్రశాంతి త్రిపిర్నేని, నానిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. రివిలీజ్‌కి ముందే టీజర్స్, పోస్టర్లు, ట్రైలర్ ద్వారా భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమా, మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకెళ్తున్న ఈ మూవీ, బాక్సాఫీస్ వద్ద 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. కొంతమంది విమర్శకులు సినిమాలో రక్తపాతం, హింస అధికంగా ఉన్నట్లు వ్యాఖ్యానించినప్పటికీ, నాని క్రేజ్ వల్ల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కి జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741